శ్రీమత్యై గోదాదేవ్యై నమః

ఆణ్డాళ్ వైభవసంగ్రహం

కర్కటే పూర్వఫల్గున్యాం తులసీకాననోద్భవామ్ ।
పాండ్యే విశ్వంభరాం గోదాం వందే శ్రీరంగనాయకీమ్ ॥

పాండ్యదేశంలోని శ్రీవిల్లిపుత్తూర్‌లో పెరియాళ్వార్ల తులసీవనంలో ఆవిర్భవించి నది, భూదేవియొక్క అవతారస్వరూపిణి, ఆషాఢమాసం (ఆడిమాసం) పూర్వఫల్గునీ (పుబ్బా) నక్షత్రంలో అవతరించినది, శ్రీరంగనాథుని పత్ని అయిన గోదాదేవిని నమస్కరిస్తున్నాను)

దేవస్య మహిషీం దివ్యా మాదౌ గోదా ముపాస్మహే ।
యన్మౌళిమాలికాం ప్రీత్యా స్వీకరోతి స్వయం ప్రభుః ॥

(ఎవరు ముడుచుకొని తీసిన పూమాలికను సర్వేశ్వరుడు ప్రీతితో స్వీకరిస్తాడో, విష్ణువుయొక్క దివ్యమహిషి అయిన ఆ గోదాదేవిని ముందుగా ఉపాసిస్తున్నాను)

శుచిమాసి పాండ్యభువి పూర్వఫల్గునీకనభే నవీనతులసీవనాంతరాత్ ।
ఉదితా ముదారగుణరంగనాయకప్రియవల్లభాం వసుమతీ ముపాస్మహే ॥

(పాండ్యదేశంలో ఆడిమాసంలో పూర్వఫల్గునీనక్షత్రంలో, నూతనమైన తులసీవనం మధ్యలో అవతరించనది, గొప్ప గుణాలను కల శ్రీరంగనాథునకు ప్రియపత్ని, భూదేవి అంశతో ఆవిర్భవించినది అయిన గోదాదేవిని ఉపాసిస్తున్నాను)

సిద్ధానాం శరదాం కలా వపగమే వర్షే నలాఖ్యే రవౌ
యాతే కర్కటకం విధా వుపచితే షష్ఠేఽహని శ్రీమతి ।
నక్షత్రేఽర్యమదైవతే క్షితిభువో వారే చతుర్థ్యాం తిథౌ
గోదా ప్రాదురభూ దచింత్యమహిమా శ్రీవిష్ణుచిత్తాత్మజా ॥

(కలియుగంలో, **"సిద్ధా"** అనే రెండు అక్షరాలచేత (ధ-చేత 9, సచేత 7) సూచింపబడే 97 సంవత్సరాలు గడచిన తరువాత, నలనామసంవత్సరంలో సూర్యుడు కర్కటక రాశిలో ఉండగా, ఆడిమాసంలో, చంద్రుడు వృద్ధిచెందే శుక్లపక్షంలో ఆఱవ నాడు, అర్యమాదేవతాకం అయిన పూర్వఫల్గునీ నక్షత్రంలో 'మంగళవారం' నాడు చవితితిథిలో, లెక్కించడానికి సాధ్యం కాని మహిమను కల, శ్రీవిష్ణుచిత్తుల కుమార్తె అయిన గోదాదేవి అవతరించింది)

పైన ప్రస్తావించిన తనియన్‌లలోను, వైభవశ్లోకాలలోను పూర్వాచార్యులు అనుసంధించిన రీతిలో, కలియుగం ఆరంభమై 97 సంవత్సరాల తరువాత 98వ

సంవత్సరం అయిన నళవర్షంలో ఆడిమాసం శుక్లపక్షచతుర్థి మంగళవారంతో కూడిన పుబ్బానక్షత్రంలో భూదేవియొక్క అంశంతో, శ్రీవిల్లిపుత్తూర్‌లో పెరియాళ్వార్ల తులసీ వనంలో తులసిమొక్క పాదులో ఆణ్డాళ్ ఆవిర్భవించిందని ఆఱువాయిరప్పడి గురుపరంపరాప్రభావాదిసంప్రదాయచరిత్ర గ్రంథాలు తెలుపుతున్నాయి. త్రేతా యుగంలో విదేహదేశంలోని మిథిలానగరంలో శ్రీజనకమహారాజు యాగశాలనిర్మాణం కోసం నాగలితో భూమిని దున్నేటపుడు శ్రీదేవి అవతారంగా సీతాదేవి ఆవిర్భవించినట్లే, కలియుగంలో పాండ్యదేశంలోని శ్రీవిల్లిపుత్తూర్‌లో పెరియాళ్వార్ల తులసీవనం పెంచడం కోసం తవ్వుతూ, కలుపును తీస్తూ, ఉద్యానవనాన్ని పెంచుతూ ఉండగా, ఒకనాడు భూదేవియొక్క అవతారవిశేషంగా తులసిమొక్క మూలంలో ఈ గోదాదేవి అయోనిజగా ఆవిర్భవించింది. అపూర్వమైన నిధినివలె ఆ శిశువును పొందిన పెరియాళ్వార్లు చాలా ఆనందించి, ఆమెను తమ ధర్మపత్ని చేతికి ఇచ్చి, ఆమెకు **"కోదై"** (గోద) అనే పేరును పెట్టి, **"ఒరు మగళ్ తన్నైయుడైయేన్ ఉలకమ్ నిఱైన్ద పుగళాల్ తిరుమగళ్‌పోల్ వళర్‌త్తేన్"** (పెరియాళ్వార్ తిరు- 3-8-4) అని తాము అనుగ్రహించిన రీతిలోనే, ఆ బిడ్డను అల్లారు ముద్దుగా పాలు పోసి, లాలించి, పాలించి, పరిపాలించి పెంచారు. పెరియాళ్వార్లు ఆమెకు పంచసంస్కారాలను ప్రసాదించి, తత్త్వజ్ఞానాన్ని కూడా బోధించారు.

లోకం అంతా ఆశ్చర్యపడేటట్లుగా, గోదాదేవి చిన్నతనంలోనే పరమభక్తి దశను పొంది, **"పిఞ్ఞాయ్ పళుత్తాళై"** అని అభిజ్ఞులు కీర్తించేటట్లుగా, పిందె దశలోనే పరిణతి చెందిన పక్వఫలంవలె, పరిపూర్ణమైన ఆర్తిని భగవానుని విషయంలో పొందింది. ఆ స్వామినే పరిణయమాడాలని నిశ్చయించుకొని, అతని మహిమలనే సదా ధ్యానిస్తూ, కీర్తిస్తూ కాలాన్ని గడపింది. ప్రతిదినం విష్ణుచిత్తులు వటపత్రశాయిస్వామికి సమర్పించడంకోసం కూర్చి సిద్ధం చేసిన పూమాలను ఆయన ఇంటిలో లేని సమయం చూచి, తన కేశపాశంలో గోదాదేవి ముడుచుకొనేది. మంచిమంచి వస్త్రాలను, నగలను ధరించి- "ఆ స్వామికి నేను సరి తూగుతానా? లేదా!"అని తన అందాన్ని అద్దంలో చూచుకొని, పెరియాళ్వార్లు రావడానికి ముందే పూమాలికను తీసివేసి, పూర్వంవలె పూలబుట్టలో నలగకుండా పెట్టేది. తమకు తెలియకుండా జరిగే ఈ సంగతిని గుర్తించని పెరియాళ్వార్లు ఆ పూలమాలికను తీసికొనిపోయి భగవానునకు సమర్పించే వారు. స్వామికూడా ఎంతో ప్రీతితో దానిని స్వీకరించేవాడు. ఈ విధంగా పలు దినాలు గడిచాయి.

ఒకనాడు బయటకు పోయిన ఆళ్వార్లు తొందరగా ఇంటికి తిరిగి వచ్చే సమయానికి గోదాదేవి పూమాలను ముడుచుకొంటున్నది. ఈ విషయాన్ని ఆళ్వార్లు చూచి చాలా కోపించి అమ్మా! నీవు చేసిన ఈ కార్యం భగవదపచారంగా పర్యవసిస్తుంది.

ఇక ఎప్పుడూ ఈ విధంగా చేయాలని చూడకు" అని మందలిస్తూ పల్కి, ఆనాడు తాము సిద్ధం చేసిన పూమాలికను భగవానునకు సమర్పించడం మానివేశారు. పుష్పమాలికాసమర్పణ కైంకర్యానికి ఈ విధంగా అంతరాయం కల్గిందికదా అని మనస్సులో చాలా పరితాపపడ్డారు కూడా. ఆనాటి రాత్రి వటపత్రశాయిస్వామి ఆళ్వార్లకు కలలో ప్రత్యక్షమై, "భట్టనాథా! ఈనాడు మీరు మాకు పూమాలికను ఎందువల్ల సమర్పించలేదు?" అని అడిగాడు. ఆళ్వార్లు జరిగిన వృత్తాంతాన్ని భగవానునకు తెలిపి, తమ కుమార్తె చేసిన తప్పిదంవల్ల తాము పూమాలను సమర్పించ లేకపోయినట్లు పలికారు. భగవానుడపుడు- "గోదాదేవి ముడుచుకొని, ఇచ్చిన పూమాలోనే సుమా నాకు సువాసన అతిశయించి ఉంటుంది. నాకు చాలా ప్రీతికరంగా ఉంటుంది. అందువల్ల ఇకపై ప్రతిదినం ఆమె అలంకరించుకొని ఇచ్చే మాలనే నాకు తీసికొని వచ్చి అలంకరించండి" అని అన్నాడు. వెంటనే నిద్రనుండి లేచిన విష్ణుచిత్తులు తాము పెంచిన కుమార్తె **"పిన్నైకాల్! నిలమామగళ్‌కాల్!"** - అన్నట్లు భగవానుని దివ్యపత్నులలో ఎవరో ఒకరి అవతారమై ఉండాలి- అని నిశ్చయించుకొని, ఆమెకు ఆ కారణంగా **"ఆణ్డాళ్"** అనే పేరును పెట్టారు. భగవానునకు తగిన పూమాలికను తాను ముందుగా అలంకరించుకొని పరిశీలించి చూచుకొని, తరువాత స్వామికి సమర్పించి నందువల్ల **"శూడిక్కొడుత్త నాచ్చియార్"** అనే పేరును కూడా ఆమెకు పెట్టారు.

పెరియాళ్వార్లు పెంచిన కుమార్తె అయిన ఆణ్డాళ్‌యొక్క జ్ఞానభక్తులు ప్రతిదినం భగవద్విషయంలో వృద్ధి చెంది క్రమంగా అవధిని దాటాయి. ఆమె క్రమంగా ఒక ఆలంబనానికి చేర్చదగిన వయస్సును (వివాహవయస్సును) పొందింది. **"మానిడవర్ కెళ్ళు పేచ్చుప్పడిల్ వాళ్గిలేన్"** అనే రీతిలోని నిశ్చయాన్ని పొందింది. వటపత్రశాయి స్వామితో కలసి ఆనందించి, ఆ స్వామిని సాక్షాత్తుగా వీక్షించాలి అనే ఆర్తి ఆమెకు ఉత్కటమైనది. ఆ స్వామివద్దకు ఆమె పోయినా అతడు తన దర్శనాన్ని అనుగ్రహించ లేదు. "ఒకవేళ, ఐశ్వర్యార్థులకోసం లోకాలను కొలిచినప్పటి శ్రమవల్ల స్వామి పరుండి ఉండి ఉండవచ్చు." అని భావించి, ఆ భగవానుని శ్రమ తీర్చడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసింది. అయినా, అతడు మాటలాడలేదు. విసనకర్రతో వీచడం మొదలైన శిశిరోపచారాలను చేసినా అతడు లేవలేదు, ఏమీ బదులు పలుకలేదు. అపుడు గోదాదేవి "ఇది శ్రమ కాదు. నా ప్రణయాపరాధంవల్ల ఇతడు తన ముఖాన్ని చూపించడం లేదు అంతే!" అని అనుకొని చాలా బాధపడింది. ఇంతకుముందు ఇతనిని అనుభవించినవారు ఎవరైనా ఉన్నారా! అని ఆలోచించి, పరిశీలించి చూచింది. ద్వాపరంలో రేపల్లెలోని గోపికలు ఇతనిని అనుభవించారు. అయితే, అది కాలాంతరంలో అయినందువల్ల నేను ఆ భాగ్యానికి నోచుకోలేదు కదా! అని ఎంతో వాపోయింది. "ఇక, అతడు సంచరించిన పాదముద్రలు, అతడు, గోపకన్యలు స్నానం చేసిన

యమున, అతడు ఎత్తిన గోవర్ధన పర్వతంవంటివి లభిస్తే వానిని దర్శించి అయినా ప్రాణాలను ధరించవచ్చు'' అని చూచింది. కాని అక్కడకు అంతదూరం పోవడానికి తనకు బలం లేనందువల్ల కలత చెందింది. ''జనకచక్రవర్తికుమార్తె వలె **''విల్లు''** అనే ఒక స్వయంవర శుల్కాన్ని పెట్టలేకపోయాను కదా! నప్పిన్నైప్పిరాట్టివలె ''ఏడెద్దులు'' అనే ఒక అవధిని పెట్టలేక పోయాను కదా!'' అని తల్లడిల్లింది., అపుడు కొందఱు పెద్దలు ''రాసక్రీడను చేసిన తరువాత శ్రీకృష్ణుని విశ్లేషించిన గోపికలు తమ ఆర్తి శయంవల్ల శ్రీకృష్ణునిగా తాము అనుకరిస్తూ ప్రాణధారణను చేశారు; ఆ రీతిలోనే నీవుకూడా చేసి చూడు'' అని అన్నారు. ఈమెకూడా ''శ్రీకృష్ణుని అనుకరించడంకంటే, అతనిని అనుకరించిన గోపికలను అనుసరించడం మంచిది కదా!'' అని నిశ్చయించుకొని, శ్రీవిల్లిపుత్తూర్‌ను రేపల్లెగాను, అక్కడ ఉండే కన్యలను గోపికలుగాను, తనను వారిలో ఒకతెగాను, వటపత్రశాయి స్వామి కోవెలను నందగోపాలుని గృహంగాను, వటపత్రశాయిస్వామిని శ్రీకృష్ణునిగాను భావించి, గోపికలు నోచిన నోమును తాను ఆచరించింది. భావనాప్రకర్షవల్ల ఈమెకు గోపికల ప్రవర్తన, గోపికల ముడి, గోపికల భాష - అన్నీ కలిగాయి. ద్వాపరయుగంలో ''రేపల్లెలో వర్షం కురవాలి'' అని నోము నోచే రీతిలో గోపాలురచేత నియమింపబడ్డ గోపికలు దానిని నెపంగా పెట్టుకొని శ్రీకృష్ణుని పొందడంకోసం నోము నోచిన విధానాన్ని అనుసరించి, ఆచరించి, పాపాలను తీర్చేది, పరమాత్మ శ్రీచరణాలను చేర్చేది, వేదానికి అంతటికి విత్తు అయిన తిరుప్పావై ప్రబంధాన్ని ఆణ్డాళ్ పాడింది.

ఈ అనుకరణ నాచ్చియార్‌తిరుమొళి అనే ఈమె అనుగ్రహించిన ఇంకొక ప్రబంధంలోకూడా కొనసాగింది. తిరుప్పావైలో **''నారాయణనే నమక్కే పఱై తరువాన్''** అని మొదటి పాశురంలో భగవానుడే ఉపాయం అని, అతని ప్రీతికోసం కైంకర్యాన్ని చేయడమే ప్రాప్యమని తన నిశ్చయాన్ని ప్రకటించినతరువాతకూడా, తన ఆశ తీరేటట్లుగా భగవానుని పొందలేకపోవడంవల్ల, భగవానుని పొందాలనే ఆమె ఆర్తి ఇంకా ఇంకా అతిశయించింది. అందువల్ల ఆమె జ్ఞానం కలతపడింది. నాచ్చియార్ తిరుమొళిలోని పాశురాలను ఈమె గోపికాభావనతో పాడింది.

ఈ రీతిలో మానసికంగా వివిధరీతుల్లో భగవదనుభవాన్ని పొందుతూ ఆణ్డాళ్ కాలాన్ని గడిపే సమయంలో, ఈమెకు వివాహానికి తగిన వయస్సు రావడంవల్ల, ఈమెకు తగిన వరుడు ఎక్కడా కన్పించనందువల్ల పెరియాళ్వార్లు చాలా విచారాన్ని పొందారు. ఆమెను పిలిచి ''నీవు ఎవరిని వివాహం చేసికోవాలని అనుకుంటున్నావు?'' అని అడిగినపుడు, ఆణ్డాళ్ **''మానిడవర్‌క్కెన్ను పేచ్చు ప్పడిల్ వాళ్‌కిల్లైన్''** అని అన్నది. విష్ణుచిత్తులపుడు- ''ఈవిధంగా అయితే, ఇక ఏమి చేయదలచావు?'' అని ఆమెను ప్రశ్నించగా ''నేను స్వామినే భగవానునే వివాహమాడాలని అనుకుంటున్నాను'' అని

ఆణ్డాళ్ అన్నది. ఆళ్వార్లు అపుడు ''108 దివ్యతిరుపతులలోని భగవన్మూర్తులలో ఎవరిని నీవు పరిణయమాడాలని అనుకుంటున్నావు?'' అని ప్రశ్నించారు. గోదాదేవి ''ఆ యా మూర్తుల గుణాలను, మహిమలను నాకు వివరించి చెప్పండి'' అని ప్రార్థించగా, పెరియాళ్వార్లు శ్రీవిల్లిపుత్తూర్‌లోని వటపత్రశాయి స్వామి వైభవంనుండి ప్రారంభించి, పాండ్యదేశంలో గల భగవన్మూర్తుల గొప్పతనాలను, కేరళ దేశంలో గల దివ్య తిరుపతులలోని మూర్తుల మహిమలను, మధ్యదేశంలో (నడునాడు) గల మూర్తుల అతిశయాలను, శ్రీరంగనాథునినుండి ఆరంభించి చోళమండలంలో గల భగవన్మూర్తుల వైభవాలను వివరించి తెలిపారు. ఆణ్డాళ్ వానిని అన్నిటినీ విని, ఆనందాశ్రువులు చిందగా, గగుర్పాటును పొంది, శ్రీరంగంలోని అపర్యాప్తామృతం అయిన శ్రీరంగనాథుని సౌందర్యంలో, కల్యాణగుణాలలో ఆకృష్టురాలై, మోహించి- **''వన్దానో! తిరువరఙ్గన్ వారానో! ఎన్నైత్తే వళైయుమ్ శోరుమ్''** అనే రీతిలో మనస్సు ద్రవించి, కళ్ళు చెమ్మగిల్లగా, అళకియమణవాళ పెరుమాళ్‌ను కామించి, ఆ స్వామిని వివాహమాడాలని నిశ్చయించుకొన్నది.

పెరియాళ్వార్లుకూడా ''గోదాదేవికి తగిన వరుడు కోయిల్‌లోని శ్రీ రంగనాథుడే''- అని నిశ్చయించుకొన్నారు. కాని అది ఈలోకంలో ఏవిధంగా సాధ్యమవుతుందనే చింత వారి మస్సులో బాగా కల్గింది. ఆ విషయాన్నే మననం చేస్తూ వారు నిద్రించగా, కలలో శ్రీరంగనాథుడు వారికి సాక్షాత్కరించి, ''మీ కుమార్తె గోదాదేవిని తీసికొని శ్రీరంగానికి రండి. ఆమె ఆశకు తగినట్లు మేమే ఆమెను వివాహం చేసికొంటాము'' అని పలికాడు. ఆళ్వార్లు నిద్రలేచి, కలను తలచి ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని పొందారు. ఆ సమయంలోనే శ్రీరంగనాథునిచేత నియమింపబడ్డ శ్రీరంగాలయ అధికారులు స్వామియొక్క ఛత్రచామరాది సకలలాంఛనాలతో శ్రీవిల్లిపుత్తూర్‌కు వచ్చి, శ్రీరంగనాథుని ఆజ్ఞను పెరియాళ్వార్లకు విన్నపించారు. ఆళ్వార్లు చాలా ఆనందించి, ఆశ్చర్యపడి, వటపత్రశాయి స్వామి అనుజ్ఞను పొంది, మువ్వలు పొదిగిన పల్లకిలో ఆణ్డాళ్‌ను కూర్చోపెట్టి, మంగళవాద్యఘోషలతో భక్తబృందాలు వెంటరాగా, **''ఆణ్డాళ్ వన్దాళ్, శూడి క్కొడుత్తాళ్ వన్దాళ్, శురుమ్బార్ కుళలోయ్‌దై వన్దాళ్, తిరుప్పావై పాడియ శెల్వి వన్దాళ్, తెన్నరఙ్గమ్ తొళుమ్ తేశుడైయాళ్ వన్దాళ్''** అని పలు చిహ్నాలు, హెచ్చరికలు అనుసంధిస్తూ ఉండగా, ప్రయాణం చేసి శ్రీరంగనాథుని పెరియతిరుమండపాన్ని చేరారు. ఆణ్డాళ్ పల్లకినుండి కిందకు దిగి అందరు ఆశ్చర్యంతో చూస్తూ ఉండగానే శ్రీరంగనాథుని దివ్యాలయంలోకి ప్రవేశించి, ఆ స్వామిని కళ్ళార దర్శించి, ఆ కేశవనమ్బి శ్రీచరణాలను సంవాహనం చేస్తూ, ఆదిశేషపర్యంకాన్ని అధిరోహించి, అదృశ్యమైనది. ఆ దృశ్యాన్ని చూచిన పెరియాళ్వార్లు, వారి శిష్యులు, వల్లభదేవుడు మొదలైనవారు చాలా ఆశ్చర్యపడ్డారు. శ్రీరంగనాథుడు ఆళ్వార్లను బహుధా సంభావించి ''పూర్వం

సముద్రరాజువలె, జనకచక్రవర్తివలె మీరుకూడా ఇపుడు మాకు మామగారు అయ్యారు' అని ఆనందంగా అర్చకముఖంగా పల్కి, వారికి తీర్థం, నిర్మాల్యం, పరివట్టం, శఠారిని ప్రసాదించి, "శ్రీవిల్లిపుత్తూర్‌లోని వటపత్రశాయిస్వామికి పూర్వంవలెనే మాలాసమర్పణ కైంకర్యాన్ని చేస్తూ వేంచేసి ఉండండి" అని పల్కి, అనుజ్ఞ ఇచ్చాడు. పెరియాళ్వార్లు **"ఒరు మకళ్ తన్నైయుడైయేన్ ఉలకమ్ నిత్తైన్న పుకళ్వాల్ తిరుమకళ్ పోల్ వళర్త్తేన్ శెఙ్గణ్ మాల్‌తాన్ కొణ్డుపోనాన్"** అని తాము పాడినది నిజం అయింది- అని తలచి, చాలా ఆశ్చర్యాన్ని పొంది, శ్రీవిల్లిపుత్తూర్‌కు చేరి పూర్వంవలెనే అక్కడి వటపత్రశాయి స్వామికి కైంకర్యాన్ని చేస్తూ, ఈ విభూతిలో 85 సంవత్సరాలు వేంచేసి ఉండి, అంత్యదశలో తిరుమాలిరుమ్ శోలై క్షేత్రాన్ని చేరి, అక్కడి సుందరబాహుస్వామికి కొంతకాలం సేవచేసి, చివరలో తిరునాడును (పరమపదాన్ని) చేరారు.

శ్రీమత్యై విష్ణుచిత్తార్యమనోనందనహేతవే ।
నందనందనసుందర్యై గోదాయై నిత్యమంగళమ్ ॥

(విష్ణుచిత్తులనబడే పెరియాళ్వార్ల మనస్సుకు ఆనందాన్ని కల్గించేది, ఆ విష్ణు చిత్తులతో సంబంధాన్ని కల్గి ఉండడమనే గొప్ప సంపదను కల్గినది, నందకుమారునకు తగిన సౌందర్యాన్ని కల్గినది అయిన గోదాదేవికి మంగళం.)

ఆణ్డాళ్ వాళ్తిత్తిరునామం (అప్పిళ్ళై అనుగ్రహించినది)

తిరువాడిప్పూరత్తిల్ శెగత్తుదిత్తాళ్ వాళ్తియే
తిరుప్పావైయుమ్ ముప్పదుమ్ శెప్పినాళ్ వాళ్తియే
పెరియాళ్వార్ పెఱ్ఱెడుత్త పెణ్పిళ్ళై వాళ్తియే
పెరుమ్బూదూర్ మామునిక్కు ప్పిన్నానాళ్ వాళ్తియే
ఒరు నూఱ్ఱు నాఱ్పత్తుమూన్ఱైత్తాళ్ వాళ్తియే
ఉయర్ అరఙ్గత్కే కణ్ణి యుకన్దళిత్తాళ్ వాళ్తియే
మరువారుమ్ తిరువల్లి వడనాడు వాళ్తియే
వణ్‌పుదువైనకర్‌కోదై మలర్‌ప్పతఙ్గళ్ వాళ్తియే

పీఠిక

దేహాన్నే ఆత్మగా భావించే సంసారులకు, ఆత్మస్వరూపాన్ని తెలిసికొన్న మహర్షులకు మధ్యచాలా వ్యత్యాసం ఉన్నది. తమ ప్రయత్నంతో పురుషార్థాన్ని పొందాలని తలచే మహర్షులకు, భగవానునిచేత నిర్దుష్టమైన, భక్తిరూపాపన్నజ్ఞానాన్ని పొందిన ఆళ్వార్లకు మధ్య చాలా తేడా ఉన్నది. భగవదనుభవాన్ని ఆశపడ్డ ఆళ్వార్లకు, భాగవతసమృద్ధిని ఆశపడ్డ పెరియాళ్వార్లకు చాలా తేడా ఉన్నది. ఆళ్వార్లు భగవానుని వల్ల భ్రమవిప్రలంభాది దోషాలులేని, భక్తిరూపాపన్నజ్ఞానాన్ని పొందారు. ఈమె భగవానునకే నిర్దుష్టమైన జ్ఞానాన్ని కల్గించింది. సంసారంలో కొంతకాలం నిద్రించి ఉన్న ఆళ్వార్లను భగవానుడు ప్రబోధించాడు. **"పళ్ళియుణర్త్తుమ్ పిరాన్"** అనబడే తొణ్డరడిప్పొడి ఆళ్వార్లు మొదట భగవానునిచేత ప్రబోధాన్ని పొంది, తర్వాత అతని నిద్రలేపారు. **"అవరై ప్పిరాయమ్ తొడఙ్గి ఎన్నుమ్ ఆతరిత్తెళున్ద ఎన్ తడముళైకళ్, తువరైప్పిరానుక్కే శఙ్కుత్తిత్తు త్తొళుదువైత్తేన్"** అనే రీతిలో పుట్టినప్పటినుండి కేశవుని ఆశపడ్డ ఈమె అతనిని **"సుప్త ముద్బోధ్య"** అన్నట్లు నిద్రలేపింది. ఆళ్వార్లు లక్ష్మణుని వంటివారు. పెరియాళ్వార్లు శ్రీభరతాళ్వాన్ వంటివారు. ఆణ్డాళ్, మధురకవులు శ్రీశత్రుఘ్నాళ్వాన్ వంటివారు. ఆళ్వార్లు, లక్ష్మణులు భగవదనుభవాన్ని ఆశపడ్డారు. శ్రీభరతాళ్వాన్, పెరియాళ్వార్లు భగవత్సమృద్ధిని ఆశపడ్డారు. ఆణ్డాళ్, మధురకవులు భాగవతశేషత్వంలో ఊనికను కల్గి ఉన్నారు. అంతే కాక, పురుషుడు ఇంకొక పురుషుని మోహిచడంకంటే పురుషునిచూచి స్త్రీమోహించడం సహజం. కనుక ఆళ్వార్ల భక్తికంటే పదిరెట్లు అధికం అయిన భక్తిని ఈమె కల్గి ఉంటుంది. పదిమంది ఆళ్వార్ల జ్ఞానం ఈమెవద్ద స్త్రీధనంగా నెలకొన్నది.

ఈమె పదిమంది ఆళ్వార్ల కుమార్తె కదా - అని శ్రీజనన్యాచార్యులవారు తిరుప్పావై వ్యాఖ్యానావతారికలో పలికారు. ఇటువంటి గొప్పతనాన్ని కల నాచ్చియార్ (ఆణ్డాళ్) అనుగ్రహించిన ఈ దివ్యప్రబంధానికి మిగిలిన ప్రబంధవ్యాఖ్యలకంటే విలక్షణం అయిన వ్యాఖ్యను పరమకారుణికులైన పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించారు. ఈ వ్యాఖ్యానాన్ని సేవించిన విజ్ఞులు- **"గోదాగభీరవచసాం పరమార్థ భావం జానాతి కృష్ణగురు రేవ కిమత్ర చిత్రమ్, యత్కృష్ణ ఏవ సువిచార్య నిగూఢభావాం గోదాం ప్రియా మభిమతా మురరీచకార"** (గోదాదేవియొక్క గంభీరమైన సూక్తుల పరమార్థాన్ని కృష్ణసూరి మాత్రమే తెలియగలరు. ఇందులో ఆశ్చర్యం ఏమున్నది ? ఎందుకంటే, తనపట్ల అభినివేశాన్ని కల్గినది, తనకు చాలా భోగ్యం అయిన అయిన గోదను బాగా శోధించి, ఆ కృష్ణుడే కదా పరిగ్రహించాడు) అని ప్రశంసించారు.

ఆణ్డాళ్ - ఆళ్వార్ల సూక్తుల సామ్యం

(శ్రీమణవాళమహాములు ఆణ్డాళ్ మహిమను ఉపదేశరత్తినమాలైలో కీర్తించే టపుడు **"అఞ్జుకుడిక్కు ఒరు శన్ధతియాయ్, ఆళ్వార్కళ్ తమ్శెయలై విళ్ళినిఱ్కుమ్ తన్మైయళాయ్"** అని అంటూ ఆమె పదిమంది ఆళ్వార్ల ముద్దుబిడ్డ అని అన్నారు. వారి భక్తికి మించిన భక్తిని ఆమె కల్గినదని అన్నారు. తనకు ఆత్మసంబంధ రూపేణ తండ్రులైన మిగిలిన అందఱి ఆళ్వార్ల భక్తిసంపదను మొత్తం ఆమె పొందింది అంటే, వారి శ్రీసూక్తులలోని భావాలకు, ఈమె శ్రీసూక్తులోని భావాలకు మధ్య సామ్యం ఉన్నదనే కదా తాత్పర్యం. ఈ విషయం సంగ్రహంగా కొన్ని ఉదాహరణలను చూపడం ద్వారా నిరూపింపబడుతున్నది. ముందుగా పెరియాళ్వార్ల శ్రీసూక్తులకు, గోదాదేవి శ్రీసూక్తులకు మధ్యగల శబ్దప్రయోగసామ్యాలు కొన్ని-

1. ఆణ్డాళ్ - పెరియాళ్వార్లు

1. **"పుణ్ణిల్ పుళి పెయ్దాలొక్కుమ్" (పెరియా.తిరు-2-8)**
   "పుణ్ణిల్ పుళి పెయ్దాట్పోల" (నాయ్చ్చి-13-1)
2. **"ఒన్ఱు మఱివొన్ఱిల్లాత - (పెరియా.తిరు-3-8-2)**
   అఱి వొన్ఱు మిల్లాత - (తిరుప్పావై. 28)
3. **కుడఙ్గళెడుత్తేఱవిట్టు - (పెరియా.తిరు-1-6-7)**
   కుడతై ఎడుత్తేఱవిట్టు - (నాయ్చ్చి-4-6)

ఇవి శబ్దప్రయోగసామ్యాలు కాగా, వీరిద్దరి భావసామ్యాలకు ఉదాహరణగా ఈ క్రింది పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానసూక్తిని ఉదాహరించవచ్చు. నాచ్చియార్ తిరుమొళిలోని **"పలదేవఱ్కోర్ కీళ్క్కన్దాయ్"** (14-1) అనే సూక్తిని వ్యాఖ్యానిస్తూ పెరియవాచ్చాన్‌పిళ్ళై- **"పెణ్కళళవిలే తీమ్బు శెయ్దు తిరియుమవన్, ఇవనళవిలే భవ్యనాయిరుక్కుమ్. తనక్కు అభిమతమాన విషయఙ్గళిలే శేరవిడువైక్కు క్కడవ నాయైయాలే, అవన్ నినైవిన్ పడియేయాయ్త్తు త్తిరియుమ్బుడి. కృష్ణన్ తీమ్బాలే ఏవుణ్ణ పెణ్కళ్నెఞ్జిల్ మఱుత్తై త్తన్ ఇన్శొల్లాలే పరిహరిత్తు, "రామేణాశ్వాసితా గోప్యః" ఎన్గిఱపడియే, అవర్కళై ఆశ్వసిప్పిత్తు ప్పారున్దవిడువైయాలే ఇవనళవిల్ భవ్యనాయ్ త్తిరుప్పతు.... తన్నమ్బియోడ ప్పిన్ కూడ చ్చెల్వాన్" ఎన్నక్కడవదిజే. ఇవన్‌తాన్ ఓరడి పిన్బడవిజే పామ్బిన్ వాయిలే విళున్దదు"** (కన్యల విషయంలో తుంటరిపనులనుచేసి తిరిగే కృష్ణుడు ఇతని (బలరాముని) పట్ల విధేయుడై ఉంటాడు. తనకు ఇష్టం అయిన విషయాలతో (గోపికలతో) కలుపడంలో ఘటకుడు కనుక, అతని అభిప్రాయాను సారంగా సంచరిస్తాడు. కృష్ణుని తుంటరితనంవల్ల బాధపడ్డ గోపకన్యల మనస్సులోని

కోపాన్ని తన తీయని మాటలతో బలరాముడు పరిహరించి, **"రామేణాశ్వాసితా గోప్యః"** అనేటట్లు వారిని ఓదార్చి, సమాధానపరచడంవల్ల, ఇతని పట్ల కృష్ణుడు విధేయుడై ఉంటాడు. **"తన్నమ్బియోడ ప్పిన్‌కూడ చ్చెల్వాన్"** (పెరియా. తిరు. 1-7-5) అని చెప్పబడిందికదా! (బలరాముడు ఈ విధంగా కృష్ణుని కాపాడతాడా! అంటే) ఇతడు ఒక అడుగు వెనుకబడగానే (ఆలస్యం చేయగానే) పాము నోట్లో (కాళియుని నోట్లో) పడ్డాడుకదా కృష్ణుడు) వీరిద్దరి సూక్తులలో ఇటువంటి అర్థసామ్యాలు చాలా ఉన్నాయి. విస్తృతిభీతివల్ల ప్రస్తావించలేదు. ఇక మిగిలిన ఆళ్వార్ల శ్రీసూక్తులకు, గోదాదేవి శ్రీసూక్తులకు మధ్యగల సామ్యాలు సంగ్రహంగా ఒక్కొక్క ఉదాహరణను చూపడం ద్వారా నివేదింపబడుతున్నాయి.

2. ఆణ్డాళ్ - తొణ్డరడిప్పొడి ఆళ్వార్లు

గోదాదేవి తిరుప్పావై ప్రబంధంలో 5వ పాశురంలోను, 16వ పాశురంలోను **"తూమోమాయ్"** అని రెండు మార్లు పల్కడంద్వారా ఉపేయాంతర- ఉపాయాంతర రాహిత్యరూప పరిశుద్ధతను తెలిపారు. తొణ్డరడిప్పొడి ఆళ్వార్లుకూడా తిరుమాలై ప్రబంధంలోని 22వ పాశురంలో **"ఆశన్రార్", "మాశన్రార్"** అని అంటూ ఈ అంశాలను అనుసంధించారు. **"ఆశు"** అన్నా, **"మాశు"** అన్నా దోషమే. భగవానుడే ఉపాయం, ఉపేయంకూడా. **"ఉపాయోపేయత్వే తదిహ తత్త్వం న తు గుణౌ"** అని నమ్మే శ్రీవైష్ణవుని మనస్సులో ఉపాయాంతర -ఉపేయాంతర సంబంధాలు దోషాలేకదా! అవి లేకపోవడం ఈ రెండు పదాలతో సూచింపబడింది.

3. ఆణ్డాళ్- తిరుప్పాణాళ్వార్లు

తిరుప్పాణాళ్వార్లు **"విణ్ణవర్‌కోన్ విరైయార్ పొళిల్ వేఙ్గడవన్..... నీళ్ పొళిల్ అరఙ్గత్తమ్మాన్"** అని అంటూ అమలనాదిపిరాన్ ప్రబంధంలోని మొదటి పాశురంలో అన్నారు. **"కుశస్థలే నివసతి- ఎన్నుమాపోలే పరమపదత్తిల్ నిన్ఱ కోయిలిఱ వరువైక్కెన్ఱు తఙ్గుకిఱ తేశమ్ తిరుమలై"**- శ్రీరంగంలోనిత్యనివాసం ఏర్పరచుకోవడం కోసం పరమ పదంలో నుండి బయలు దేరిన భగవానుడు తిరుమలలో మజిలీచేశాడని ఈ సూక్తిని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించారు.

గోదాదేవి నాచ్చియార్‌తిరుమొళిలోని **"ఆడుమ్ కరుడక్కొడియుడైయార్. నల్ వేఙ్గడనాడర్ వన్ద"** అనే సూక్తిని పెరియవాచ్చాన్‌పిళ్ళై - **"పరమపదమ్ కలవిరువైయా యిరుక్క, అత్తై విట్టు తిరుమలైయిలే వన్ద ముకమ్ కాట్టినార్. శ్రీవిల్లిపుత్తూరిలే పోలే యిరున్దదు పయణమ్"** అని వ్యాఖ్యానించారు. ఈ రెండు వివరణలను బట్టి ఈ రెండు సూక్తులలోని అర్థసామ్యం స్పష్టపడుతున్నది.

4. ఆణ్డాళ్- మధురకవులు

"నమ్బి విట్టుశిత్తన్" అని అంటూ నాచ్చియార్ తిరుమొళిలో ఆణ్డాళ్ ఆచార్యులను 'నమ్బి' అనే నిర్దేశించారు. దీనికి మూలం మధురకవులు **"తెన్ కురుకూర్‌నమ్బి"** అని అంటూ కణ్ణినుణ్ శిఱుత్తామ్బు ప్రబంధంలో తమ ఆచార్యులైన నమ్మాళ్వార్లను నిర్దేశించడమే. భగవద్విషయంలోని పూర్తివంటిది కాదు ఆచార్యుని పూర్తి. భగవానుని ఆశ్రయిస్తే ఆళ్వార్లవరకు రావాలి. ఆచార్యుని ఆశ్రయిస్తే అంతదూరం రానక్కరలేదు. **"ఆశారియర్‌కళై నమ్బి యెన్న క్కఱ్పిత్తార్ శ్రీమధురకవికళిత్తే"** అని నంజీయర్ అనుగ్రహించారు.

5. ఆణ్డాళ్- నమ్మాళ్వార్లు

ఆణ్డాళ్ నాచ్చియార్ తిరుమొళిలో- **"ముకమ్ నోక్కి విడైత్తాన్ తరుమేల్ మికనన్ఱే"** అని (13-9) పల్కిన భావాన్నే **"పావి నీ యెన్ఱు ఒన్ఱు శొల్లాయ్ పావియేన్ కాణవన్దే"** అని నమ్మాళ్వార్లు తిరువాయ్‌మొళిలో (4-7-3) పలికారు. **"వాఱుతేవన్ వలైయుళే అకప్పట్టేన్"** (5-3-6) అని నమ్మాళ్వార్లు తిరువాయ్‌మొళిలో పల్కిన భావాన్నే **"కమలకణ్ణెన్నుమ్ నెడుఙ్కయిఱు"** (14-4) అని అంటూ ఆణ్డాళ్ అనుసంధించారు. నమ్మాళ్వార్లు శ్రీసూక్తిని వ్యాఖ్యానించే నమ్బిళ్ళై ఆణ్డాళ్ శ్రీసూక్తిని సంవాదంగా ఉట్టకించడం ఈ రెండిటి అర్థసామ్యాన్ని బలపరుస్తున్నది.

6. ఆణ్డాళ్ -కులశేఖరప్పెరుమాళ్

కులశేఖరప్పెరుమాళ్ శ్రీరామావతారవృత్తాంతాన్ని **"తయరతన్‌తన్ మకనాయ్ త్తోన్ఱినీర్ఱతుముతలా తన్నులకమ్ పుక్కతీఱా"** అని అంటూ పెరుమాళ్ తిరుమొళిలో శ్రీరామావతారంనుండి ప్రారంభించి, ఆ అవతారసమాప్తివరకు అనుభవించినట్లే ఆణ్డాళ్ **"మకనాయ్ తొడక్కమాక వణ్‌తువరాపతి తన్నళవమ్"** (12-10) అని కృష్ణావతారం నుండి ప్రారంభించి, స్వామి ద్వారకకు అధిపతిగా అయినంతవరకు అనుభవించారు. **"నెడున్తోళ్ వేన్దే"** (9-9) అని అంటూ కులశేఖరులు భగవానుని రక్ష్యవర్గంయొక్క పరిమితిని మించిన రక్షణాభినివేశాన్ని కలవాడని తెలిపారు. ఈ భావాన్నే ఆణ్డాళ్ **"పాళియమ్ తోళుడై"** (4) అని అంటూ తిరుప్పావైలో అనుగ్రహించారు.

7. ఆణ్డాళ్ - పొయ్‌కై ఆళ్వార్లు

ఆణ్డాళ్ ఏడవ దశకంలో పాంచజన్యశంఖంయొక్క గొప్పతనాన్ని పల్కి, తరువాత దశకంలో మేఘాన్ని దూతగా పంపారు. ఈ విధంగా శంఖానికి, మేఘానికి ఒక అవినాభావ సంబంధం ఉన్నది. పొయ్‌కై ఆళ్వార్లు భగవానుని తిరుమేనిని మేఘంగా వర్ణించి, అందులో శంఖం (పాంచజన్యం) ఉన్న విషయాన్ని **"కార్‌క్కోడు పఱ్ఱి యాన్ కై"** (27) అని పలికారు. ఈ పాశురాన్ని ఉదాహరించి పెరియవాచ్చాన్‌పిళ్ళై

"విణ్ణీల మేలాప్పు" అనే దశకానికి అవతారిక అనుగ్రహించడం అత్యద్భుతమని శ్రీవేళుక్కుడి వరదాచార్యస్వామివారి సూక్తి.

8. ఆణ్డాళ్- పేయాళ్వార్లు

"తెరి ఉకిరాల్ కీణ్డాన్ శినమ్"- భగవానుని దయ కాదు ఉద్దేశ్యం. ఆశ్రిత విరోధిపట్ల అతనికి ఉండే కోపం మనకు ఉద్దేశ్యం. ఆ కోపాన్ని అనుసంధించు- అని అంటూ పేయాళ్వార్లు భగవానుని కోపాన్ని కీర్తించారు. ఆణ్డాళ్‌కూడా **"శినత్తినాల్ తెన్నిలఙ్గై క్కోమానై చ్చెన్ఱ్ఱ"** అని అంటూ ఆశ్రితవిరోధి అయిన రావణునిపై శ్రీరామచంద్రునకు కల్గిన కోపాన్ని కీర్తించారు. ఇదికూడా ఒక అద్భుతమైన అర్థ సామ్యం.

9. ఆణ్డాళ్- తిరుమళిశై ఆళ్వార్లు

తిరుమళిశై ఆళ్వార్లు **"పావనీర్.... కిడన్దు.... కడన్దు"**(28) అని అంటూ తిరుచ్చన్దవిరుత్తప్రబంధంలో భగవానుని సముద్రశయన - సముద్రమధనాలను ఒకే పాశురంలో అనుభవించగా, ఆణ్డాళ్ ఈ రెండు వృత్తాంతాలను ఒకే ప్రబంధంలో (తిరుప్పావై) ఆద్యంతాలలో అనుభవించారు.

10. ఆణ్డాళ్- తిరుమఙ్గై ఆళ్వార్లు

గోదాదేవి రావణుని దౌష్ట్యాన్ని **"పొల్లా అరక్కన్"** (13) అని అనగా, దీనిని తిరుమఙ్గై మన్నన్ **"పొల్లా విరావణన్"** అని అనుసంధించడమేకాక, **"కరికుళల్ కనివాయ్"** (5-7-7) అనే పాశురం ద్వారా వివరించారు. ఆణ్డాళ్ రావణ సంహారాన్ని భగవానుడు అవలీలగా చేశాడని అంటూ **"పొల్లా అరక్కనై క్కిళ్ళి క్కళైన్దానై"** అనే సూక్తిద్వారా స్ఫురింపజేయగా, తిరుమఙ్గైమన్నన్ అత్యద్భుతమైన గోవర్ధనవృత్తాంతాన్ని **"కల్లెడుత్తు క్కల్‌మారి కాత్తాన్"** అని అంటూ అవలీలగా ఆ పనిని చేశాడని అన్నారు. **"వేఙ్గడమ్ కణ్ణపురనకర్"** (4-2) అని ఆణ్డాళ్, **"వడవరై.... కణపురమ్"** (8-2-5) అని కలియన్ - తిరుక్కణ్ణపురానికి మూలస్థానం శ్రీవేంకటాచలమే- అని అనుగ్రహించడం రసికజనైకవేద్యం. ఇటువంటి శబ్దార్థసామ్యాలను వీరి సూక్తులలో పదులకొద్దీ విజ్ఞులైన పెద్దలవల్ల గ్రహించవచ్చు.

నాచ్చియార్ తిరుమొళి దివ్యప్రబంధంలోని వైలక్షణ్యాన్ని గూర్చి న్యాయవేదాన్త విద్వాన్, ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామివారు చేసిన ఈ క్రింది వివరణం ప్రకృతంలో స్మరణార్హం.

నాలాయిర దివ్యప్రబంధ వాఙ్మయంలో మొదటి రెండు ఆయిరాలు (వేలు) - అంటే- ముదలాయిరమ్ - పెరియతిరుమొళి అనే రెండు ఆయిరాలు తిరుమంత్రార్థాన్ని ప్రతిపాదిస్తున్నవి- అనే ఒక అన్వయాన్ని పూర్వాచార్యులు తెలిపారు. ఈ క్రమంలో-

ప్రణవార్థాన్ని **"వేదత్తుక్కు ఓమెన్ను మతుపోల్"** అనే శ్రీవరవరమునుల సూక్తిప్రకారం, తిరుప్పల్లాణ్డు ప్రబంధంనుండి తిరుప్పళ్ళిఎళ్ళుచ్చి వరకు గల ప్రబంధాలు అను సంధిస్తున్నవని, నమశ్శబ్దార్థాన్ని చివరలోగల కణ్ణినుణ్ శిఱుత్తామ్బుప్రబంధం అనుసంధిస్తున్నదని చెప్పబడుతున్నది.

శ్రీ పిళ్ళైలోకాచార్యులవారు **"నవవిధసంబంధమ్"** అనే రహస్యగ్రంథంలో **"పితాచ రక్షక శ్శేషీ భర్తా జ్ఞేయో రమాపతిః, స్వామ్యాధారో మమాత్మా చ"** ఇత్యాదిగా అష్టాక్షరీ మహామంత్రం తొమ్మిది విధాలైన సంబంధాలు జీవాత్మ పరమాత్మలమధ్య ఉన్నదని తెలుపు తున్నదని వివరించారు. అందులో ప్రణవంలోని అవధారణార్థకం అయిన ఉకారంద్వారా భర్తృ - భార్యాసంబధం తెలుపబడుతున్నదని వివరింపబడింది. ఈ ఉకారార్థం నాచ్చియార్ తిరుమొళిలో ప్రధానంగా ప్రతిపాదింపబడిందని చెప్పవచ్చు. ప్రబంధప్రారంభంలోనే **"వేఙ్గడవఱ్కెన్ఱు వితిక్కిన్ఱనీయే"** అని అంటూ కామదేవుని ప్రార్థించిన ఆణ్డాళ్ **"మానిడవఱ్కెన్ఱు పేచ్చుప్పడిల్ వాళకిల్లేన్"** అని, **"కేశవనమ్బియై క్కాల్ పిడిప్పాళ్ ఎన్నుమ్ ఇప్పేదెనక్కు అరుళ్కణ్డాయ్"** అని, **"అవన్ముకత్త న్దివిళియే నెన్నుమ్"** అని - పలు సందర్భాలలో ఈ ఉకారార్థం మాటిమాటికి అనుసంధింప బడడాన్ని గమనించవచ్చు.

అంతేకాక, చరమపర్వనిష్ఠను ప్రతిపాదించే ప్రబంధంగాకూడా నాచ్చియార్ తిరుమొళి సంప్రదాయంలో ప్రసిద్ధం. **"పట్టర్ పిరాన్ కోదై శొన్న"** అని అంటూ తిరుప్పావై ప్రబంధంలో తనకు నిరూపకంగా ఆచార్య సంబంధాన్ని పురస్కరించుకొని పల్కుతూ ఈ అర్థాన్ని సంగ్రహంగా పల్కిన ఆణ్డాళ్ **"నల్ల వెన్తోళీ!"** అనే పాశురంలో ఈ పరమార్థాన్ని విశదీకరించారు. ఈ పాశురాన్ని వ్యాఖ్యానించే వ్యాఖ్యాన చక్రవర్తి పెరియవాచ్చాన్ పిళ్ళై **"నాథమునికళై మున్నిట్టాప్పోలే మున్నిడుకిఱార్"** అని అంటూ ఈ విషయాన్ని సుస్పష్టంచేశారు. అంతేకాక, ఈ సందర్భంలో **"త్రిపురా దేవియార్ వార్తై నినైప్పతు"** అని ఒక అపూర్వమైన ఐతిహ్యాన్నికూడా వారు ఉదాహరించారు. "భగవద్రామానుజులు కాడిచ్చాలై మూలై దేవతను (ఈశాన్యమూలకు అధిపతి అయిన ఈశానుని) ఆదరిస్తే, మేముకూడా ఆ దేవతను ఆశ్రయిస్తాము" అని శ్రీరామానుజుల శిష్యురాలైన త్రిపురాదేవి అన్నది - అనే ఈ ఐతిహ్యం అరుంబదంలో వివరింపబడింది. ఈ పరమార్థాన్ని **"సామ్యోపయంతృమునినా మమ దర్శితా తా శ్రీవేంకటేశచరణౌ శరణం ప్రపద్యే"** అని అంటూ పరమప్రామాణికులైన ప్రతివాది భయంకరం అణ్ణన్‌వంటి పూర్వాచార్యులు అనుసంధించారు. ఈ విధంగా ప్రబంధంలోని ప్రధానప్రమేయాలైన ఈ రెండర్థాలు "వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్" అనే ఆలంకారికమైన రీతిలో మొట్ట మొదటి పాశురంలోనే సూచింపబడడాన్ని కూడాగమనించవచ్చు. **"వేఙ్గడవఱ్కెన్ఱు వితిక్కిన్ఱనీయే"** అని ఉకారార్థం, **"ఉన్నైయు ముమ్బియైయుమ్ తొళుతేన్"** అని చరమపర్వనిష్ఠ తెలుపబడ్డాయి కదా.

దివ్యసూరుల దివ్యప్రబంధాలన్నీ సుమధురభక్తిరసోత్తమకావ్యాలు. వాటిలో నాయకుడు - భగవానుడు, నాయికలు - నాయికాభావాన్ని ఆలోపించుకొన్న దివ్య సూరులు. అయితే గోదాదేవిమాత్రం సహజంగానే స్త్రీమూర్తి కనుక ఈ నాయకా రోపణాన్ని చేసికోవలసిన అవసరం ఏర్పడలేదు. అందువల్ల ఈమె నాయికాభావన విశిష్టమైనది, నిసర్గమైనది. భగవద్విషయకమైన విప్రలంభశృంగారరసపుంజం అన దగినది- గోదాదేవి అనుగ్రహించిన నాచ్చియార్ తిరుమొళి. ఈ ప్రబంధంలోని కావ్యగుణాలు సాహిత్యవిమర్శకులకు అత్యాశ్చర్యాన్ని, అంతులేని ఆనందాన్ని కల్గిస్తాయి. ఉదాహరణకు ఒక్క అంశంమాత్రం విన్నపిస్తాను.

ఆలంకారికులు కావ్యాలంకారాలనుగూర్చి ప్రస్తావించేటపుడు అర్థాలంకారాలలో ఉపమకు పెద్దపీట వేశారు. మిగిలిన పలు అలంకారాలకు ఇది మూలం, సహజమైనది కావడమే దీనికి కారణం. సహృదయహృదయాన్ని సులభంగా రంజింపజేయగల్గినదైనా ఈ అలంకారనిర్వహణం అంత సులభంమాత్రం కాదు. వాల్మీకి, కాళిదాసువంటి మహర్షులు, మహాకవులే దీని నిర్వహణలో సమర్థులు. గోదాదేవి నాచ్చియార్ తిరు మొళిలో కన్పించే ఉపమాప్రయోగాలు ఈ మహాకవుల ప్రయోగాలను తలపించడమే కాక ఆమె వ్యక్తిత్వవైలక్షణ్యాన్ని నిరూపిస్తున్నాయి. నాచ్చియార్ తిరుమొళిలోని **"మఱైయవర్ వేళ్వియిల్ వకుత్త ఆవి నరి పుకున్ను కడప్పతుమ్ మోప్పతుమ్ శెయ్‌వదొప్ప"** (1-5) అనే ఉపమాప్రయోగం పరమవైదికశిఖామణులైన పెరియాళ్వార్ల పుత్రిక అనే విషయాన్ని నిరూపిస్తుంది. **"ఉళువతోర్ ఎరుత్తినై నుకఱ్కొడు ప్పాయ్‌న్దు ఊట్టమిన్ఱి త్తుఱన్దాలొక్కుమే"** (1-9) అనే ఉపమ గోదాదేవిపై ఆమె నివసించిన కృషిప్రధానమైన శ్రీవిల్లిపుత్తూర్ లోని పరిసరాల ప్రభావాన్ని సూచిస్తుంది. ఇవి అన్నీ శాబ్దంగా గోచరించే ఉపమాలు కాగా, **"మెన్నడై యున్నమ్ పరన్దు విళైయాడుమ్"** (5-5) అనే ప్రయోగంలో స్ఫురించే ఆర్థికమైన ఉపమలోని సొబగు సహృదయపండితైకవేద్యం. దీనిలోని రస్యరహస్యార్థాలనుగూర్చి **మహావిద్వాన్ కాంచీ ప్ర.భ. అణ్ణస్వామివారు** చేసిన వివరణం సందర్భానుగుణమని ఇక్కడ ప్రస్తావింపబడు తున్నది. ఈ పాశురంలో ఉపమావాచకం ఏమీ లేకపోయినా పూర్వపాదాలలోను - ఉత్తర పాదాలలో రెండు అంశాలు ఆలంకారికసమయానుసారం స్ఫురింపచేయబడ్డాయి.

1) మొదటి పాదంలో శ్రీవిల్లిపుత్తూర్‌కు చెందిన వర్ణన ఉన్నది. అక్కడ **"మెన్నడై యున్నమ్ పరన్దు విళైయాడుమ్"** అని చెప్పబడింది. పెరియాళ్వార్లు తమ ప్రబంధంలో **"మిన్నునైయ నుణ్ణిడైయార్ విరికుళల్‌మేల్ నుళైన్ద వణ్డు ఇన్నిశైక్కుమ్ విల్లిపుత్తూర్"**

అని అనడంద్వారా పెరియాళ్వార్ల మహిమ సూచింపజేయబడింది. ఆచార్య హృదయంలో హంసయొక్క స్వాపదేశాన్నిగూర్చి పలికేటపుడు **"వివేకముఖరాయ్ నూలురైత్తు"** అని ప్రారంభించి **"నయశలన్ మెయ్న్నావన్ నాతయామునర్ పోల్వారై అన్న మెన్నుమ్"** అని తెలుపబడింది. ఇందులో **"నయశలన్"** అనేది **"నళిర్వ్దశిలన్ నయశలన్"** అని అళ్వార్లు తామే పొగడిన శెల్వనంబిని, **"మెయ్న్నావలన్"** అనేది **"మెయ్న్నావన్ మెయ్యడియాన్ విట్టుశిత్తన్"** అనబడిన పెరియాళ్వార్లను తెలుపుతున్నది. భగవానుడు హంసావతారాన్ని ఎత్తి వేదప్రదానాన్ని చేసినట్లే, **"ప్రాహ వేదా నశేషాన్"** అని అన్నట్లు వేదాలను అధ్యయనం చేసి **"వేణ్డియ వేదజ్ఞోది విరైన్దు కిళియఱుత్తాన్"** అనే రీతిలో వేదార్థాన్ని విశదీకరించిన పెరియాళ్వార్లను హంస అని అనడంలో అడ్డు లేదుకదా! **"విళై యాడుమ్"**- **"క్రీడార్థ మపి యద్ర్బూయుః స ధర్మ్మః పరమో మతః''** అనే రీతిలో క్రీడగానే పరమహంసలు తత్త్వార్థాలను వ్యక్తం చేస్తారు- అని తెలుపబడింది. ఇటువంటి పరమ హంసలైన మహనీయులు అవతరించిన దివ్యదేశం శ్రీవిల్లిపుత్తూర్- అని భావం.

2) ఉత్తరపాదాలలో **"కుయిలే"** అని అంటూ కోయిలను ఉద్దేశించి **"ఎన్ కోలక్కిళియై ఉన్నోడు తోళమై క్కొళ్ళువన్"** అని అనడాన్ని బాగా నిశితంగా గమనించి చూడాలి. ఇక్కడ కోయిలకు, చిలుకకు స్నేహం కల్గించడాన్నిగూర్చి గోదాదేవి పల్కడం లోని ఆంతర్యాన్ని పరిశీలించాలి. కోయిల అంటే వాల్మీకిమహర్షి. చిలుక అంటే శుకమహర్షి. **"కూజంతం రామ రామేతి"** అని వాల్మీకిని స్తుతించే తనియన్‌లో **"వందే వాల్మీకికోకిలమ్"** అని ఆ మహర్షి కోకిలగా చెప్పబడ్డారు. శుకమహర్షి పేరే వారిని చిలుకగా తెలుపుతున్నది. వాల్మీకిమహర్షి శ్రీరామకథారసికుడు. శుకమహర్షి శ్రీకృష్ణకథా రసికుడు. ఈ ఇద్దరికి స్నేహాన్ని కూర్చడం అంటే - శ్రీరామకథను, శ్రీకృష్ణకథను మేళనం చేసి పల్కడమే. ఆణ్డాళ్ శ్రీకృష్ణుని సంబంధించిన వృత్తాంతాన్ని పల్కుతుంది; రామకథను పల్కుతుంది. **"కుతికొణ్డరవిల్ కుతిత్తాయ్"** అని అన్నట్లే **"విల్లాల్ ఇలఙ్గై శెర్ర్రాయ్"** అని అంటుంది. **"తెన్నిలఙ్గై శెర్ర్రాయ్ తిఱల్ పోర్ర్రి"** అని, **"పాట్టచ్చక్కడ ముత్తెత్తాయ్ పుకళ్ పోర్ర్రి"** అని పల్కుతుంది. **"పుళ్ళిన్ వాయ్ కీణ్డానై"** అని, **"పొల్లా వరక్కనై క్కిళ్ళి క్కళైన్దానై"** అని అంటుంది. ఈవిధంగా ఇరువురి వృత్తాంతాలను చేర్చి పల్కడం ఈ ఇద్దరు మహర్షులమధ్య మైత్రిగా నిర్దేశింపబడింది. ఈ సందర్భంలో అంతర్గతోపమ ఉన్నదని గ్రహించాలి. ఇటువంటి అత్యాశ్చర్యకరమైన రస్యరహస్య ధ్వన్యర్థాలు గోదా సూక్తిసుమాలలో ఎన్నో పరిమళిస్తున్నాయి. గ్రంథవిస్తృతికి భయపడి ఏతావన్మాత్రంతో ఈ అంశాన్ని ముగిస్తున్నాను.

నమ్మాళ్వార్ల తిరువాయ్‌మొళికి తప్ప మిగిలిన దివ్యప్రబంధాలను సంగ్రహమైన వ్యాఖ్యను కృపజేసిన పెరియవాచ్చాన్‌పిళ్ళై నాచ్చియార్ తిరుమొళికి మాత్రం విస్తృత వ్యాఖ్యను అనుగ్రహించారు. ఎపుడో సుమారు నూఱుఏండ్లకు పూర్వం శ్రీవైష్ణవ

గ్రంథముద్రాపకసభద్వారా ప్రచురింపబడ్డ, ప్రస్తుతం అలభ్యంగా ఉండే వ్యాఖ్యా సహితమైన నాచ్చియార్ తిరుమొళి గ్రంథం గత ఏడు అక్టోబరు నెలలో విజయనగరం త్రైవర్ణిక వైష్ణవరామానుజకూటం సభ్యులైన **శ్రీమాన్ నాగులకొండ రామకోటి, శ్రీమతి సీతాభిరాట్టి దంపతుల** పవిత్రస్మృతిగా వారి కుటుంబసభ్యులు అందించిన ఆర్థిక సహాయంతో ముద్రింపబడి ఆ విల్లిపుత్తూర్‌లోని ఆణ్డాళ్ సన్నిధిలో ఆవిష్కరింపబడింది. ఇపుడు మళ్ళీ ఈ ఏడు అక్టోబరునెలలోనే ఆ త్రైవర్ణికవైష్ణవరామానుజ కూటం మహిళామండలి కార్యదర్శి **శ్రీమతి నాగులకొండ కనకవల్లి, శ్రీమాన్ హరేరామ దంపతులు** సమర్పించిన పవిత్రద్రవ్యంతో **"శ్రీగోదాసూక్తిసుమసౌరభమనే"** పేర నాచ్చియార్ తిరుమొళి ఆంధ్ర టీకతో ప్రచురింపబడి, గుడివాడలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, తి.తి.దే.వారి నిర్వహణలో జరుగుతున్న శ్రీగోదా సాహిత్య సదస్సులో ఆవిష్కరింపబడుతున్నది. గోదాదేవికటాక్షం రామానుజ కూటం సభ్యులపై పరిపూర్ణంగా ఉన్నదనడానికి ఇది ప్రబలతార్కాణం.

విజయనగరం త్రైవర్ణిక వైష్ణవరామానుజకూటం మహిళామండలి ఇటీవలే **విదుషీమణి శ్రీమతి కె.వి. జానకమ్మగారి** సన్నిధిలో నాచ్చియార్ తిరుమొళి ప్రబంధ కాలక్షేపాన్ని చేసికోగల్గిన అదృష్టాన్ని పొందించికూడా. తమ తండ్రిగారైన **శ్రీమాన్ మంచుకొండ సీతారామయ్యగారి** పవిత్రస్మృత్యర్థం చేయదలచిన ఈ గ్రంథ ప్రచురణకు ఆవశ్యకమైన ద్రవ్యాన్ని అందించి, గోదాదేవి విషయంలో, భగవద్భాగవతాచార్యుల విషయంలో స్వరూపానురూప కైంకర్యాన్ని జేసికొన్న **శ్రీమతి కనకవల్లి, శ్రీమాన్ హరేరామ దంపతులను** అభినందిస్తూ, వారి కుటుంబానికి సర్వతోముఖమైన శ్రేయస్సు కలగాని మంగళాశాసనాలను చేస్తున్నాను. ఈ దంపతులను ఈ విషయంలో ప్రోత్సహించిన **శ్రీమతి జానకమ్మగారికి** నా హార్దమైన కార్యజ్ఞాన్ని తెలుపుకుంటున్నారు. గ్రంథాన్ని సకాలంలో అందించడంతో అన్ని విధాలుగా తోడ్పడిన మిత్రులు **శ్రీచంద్రశేఖర్, శ్రీహర్షవర్ధన్‌గార్లకు** హార్దిక కృతజ్ఞతలు. ప్రపన్నులకు, ఆస్తికులకు ఈ గ్రంథం కరదీపికగా ఉపయోగపడగలదని ఆశిస్తూ, స్వస్తి.

* **హేమవల్లీహరేరామజంపతీ భాగ్యశాలినౌ ।**
యాభ్యాం ప్రకాశ్యతే గోదాశ్రీసూక్తిసుమసౌరభమ్ ॥

* (కనకశబ్దానికి బదులుగా ఛందోనుగుణంగా హేమమనే పర్యాయపదం ప్రయోగింపబడింది.)

తిరుపతి
6-10-10

ఇట్లు నివేదించు
భాగవత విధేయుడు
ఈ.ఏ. శింగరాచార్యులు

శ్రీమతే రామానుజాయ నమః



ఆణ్డాళ్ అరుళిచ్చెయ్‌త

నాచ్చియార్ తిరుమొళి

తిరుక్కణ్ణమఞ్జై ఆణ్డాన్ అనుగ్రహించిన తనియన్

1. అల్లినాళ్ తామరైమేల్ ఆరణఙ్గి నిన్రుణైవి,
మల్లినాడాణ్డ మడ మయిల్- మెల్లియలాళ్,
ఆయర్ కులవేన్దనాకత్తాళ్, తెన్ పుదువై
వేయర్ పయన్ద విళక్కు

అల్లి = రేకులను కల, నాళ్ తామరైమేల్ =అపుడే వికసించిన తామరపూవులో, ఆర్ = పొందికగా ఉండే, అణఙ్గిన్ = దైవకాంత అయిన లక్ష్మీదేవియొక్క, ఇన్ తుణైవి= ఇష్ట సఖి, మల్లినాడు = తిరుమల్లినాడును, ఆణ్డ = పాలించిన, మడమ్ మయిల్ = అందమైన నెమలివంటిది, మెల్ ఇయలాళ్ = సౌకుమార్యాన్ని కల్గినది అయిన గోదాదేవి, ఆయర్ కులమ్ వేన్దన్ = గోకులానికి నాయకుడైన శ్రీకృష్ణునియొక్క, ఆకత్తాళ్ = తిరుమేనిలో, వక్షస్సులో పొందికగా ఉన్నది, తెన్ పుదువై వేయర్ = అందమైన శ్రీవిల్లిపుత్తూర్‌కు నాథులై, వేయర్‌కులంలో అవతరించినవారైన పెరియాళ్వార్లచే, పయన్ద= పొందబడ్డ, విళక్కు = దీపం (వలె ఉన్నది).

ఈ తనియన్‌లో ఆణ్డాళ్‌యొక్క ఐశ్వర్యం, ఆభిజాత్యం మొదలైన గొప్పతనాలు తెలుపబడ్డాయి. ఆణ్డాళ్ లక్ష్మీదేవికి ఇష్టసఖి అనే విషయం మొదటిపాదంలో తెలుపబడింది. **"మణ్‌మకళుమ్ తిరువుమ్ నిళల్‌పోల్‌వనర్"** (తిరువిరు-3) అనే తిరువిరుత్త ప్రబంధసూక్తి. **"ఛాయా మివాభ్యుదయినీ మవనీం చ తస్యాఃI"** అనే శ్రీరంగరాజస్తవసూక్తి (పూ.శ.-63) స్మరణీయాలు. శ్రీదేవి, భూదేవుల అంశంగా కదా ఆణ్డాళ్ కీర్తింపబడుతున్నది.

(మల్లినాడు)- శ్రీవిల్లిపుత్తూరుకు తరువాత ఉండే ప్రదేశం ఇది. దానిని ఆణ్డాళ్ ఏలడం ఏమంటే- అక్కడ ఉండే వారిని తన సద్గుణాలతో తన విషయంలో ఆదరాభిమానాలను కలవారినిగా చేయడమే.

(మడ మయిల్) - నెమలి ఒకరి ఆదరణలో ఒదిగి ఉండి పెరుగుతుంది. జీవిస్తుంది. ఆవిధంగానే గోదాదేవి- **"విట్టుశిత్తర్ తఙ్గళ్ తేవరై వల్ల పరిశు వరువిప్పరేల్ అదు కాణ్డుమే"** (నాచ్చి.తిరు-10-10) అనే రీతిలో పెరియాళ్వార్ల అభిమానంలో వృద్ధి చెందినందువల్ల ఈమె అందమైన మయూరిగా చెప్పబడింది. రూపకాలంకార ప్రయోగం ఇది.

(మెల్లియలాళ్) -**"కొఞ్జుమేఙ్కుఙ్కుమత్తిన్ కుళమ్బుళియ పుకున్ద ఒరు నాళ్ తఞ్గుమేల్ ఎన్ ఆవి తఞ్గుమ్"** (నాచ్చి.తిరు-8-7) అనే రీతిలో స్వామి విశ్లేషాన్ని సహించలేని సౌకుమార్యాన్ని కల్గినది ఈమె.

(అయర్ కులవేన్దనాకత్తాళ్)- ముందు తెలిపిన సౌకుమార్యం కారణంగా భగవద్విశ్లేషాన్ని సహించలేక, **"ఎన్నాకత్తిన్ కొఞ్జై విరుమ్బి త్తాన్ నాడొఱుమ్ పిన్నాకమ్ పుల్‌కుదక్కెన్ పొతి వుడైమై శెప్పుమిన్"** అన్నట్లు శ్రీకృష్ణుని తిరుమేనితో ఆనురూప్యాన్ని కల్గినదని భావం. పాశురంలో చివరి పాదం- అభిజాత్యంవల్లకూడా ఈమె శ్రీకృష్ణునకు అనురూప అనే విషయాన్ని తెలుపుతున్నది. **"ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ అణి విళక్కు"** (తిరుప్పావై-5) అయిన భగవానునకు **"వేయర్ పయన్ద విళక్కు"** అనురూపంగా కదా ఉంటుంది. **(వేయర్)** - **"వేయర్‌తఙ్గళ్ కులత్తుదిత్త విట్టుశిత్తన్"** (పెరియా.తిరు-5-4-11) అనే రీతిలో ఈమె కులం వేయర్ (పురశ్శిఖాబ్రాహ్మణ) కులం. తిరువరఙ్గత్తముదనార్ కులం **"మూఙ్గిల్ కుడి"** అన్నట్లే, పెరియాళ్వార్ల కులం **"వేయర్ కుడి"** అని కీర్తింపబడుతున్నది.

కట్టళై క్కలిత్తుఱై

* **కోల చ్చురి శఙ్గై మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్**
శీలత్తినళ్ తెన్ తిరుమల్లినాడి శెళుఙ్గుళల్ మేల్
మాలైత్తొడై తెన్నరఙ్గరుక్కు ఈయు మతిప్పుడైయ
శోలైక్కిళియవళ్ తూయ నఱ్పాతమ్ తుణై నమక్కే.

* (ఈ తనియన్ పాశురం అనుసంధానంలో లేదు)

ఆణ్డాళ్ అనుగ్రహించిన

నాచ్చియార్ తిరుమొళి

(ఆంధ్రటీక)

ముదల్ తిరుమొళి - తైయిరు తిఙ్గళుమ్

(శ్రీకృష్ణుని పొందడంకోసం మార్గళిమాసం అంతా తిరుప్పావై నోము నోచిన ఆణ్డాళ్, అతని సంశ్లేషం తాను కోరిన విధంగా పొందలేక పోవడంచేత విరహం భరించలేక, విశ్లేషించిన వారిని కలిపే స్వభావాన్ని కల మన్మథుని ఉద్దేశించి- "నిన్ను, నీ తమ్ముడైన సాంబుని నమస్కరిస్తున్నాను. నీవు నన్ను శ్రీకృష్ణునితో కలపాలి" అని అతని పాదాలపై పడి ప్రార్థిస్తున్నది- ఈ దశకంలో కలపాలి.)

అరుశీర్ కళినెడిలాశిరియవిరుత్తమ్ - సావేరిరాగం - ఆదితాళం

*** తైయిరు తిఙ్గళు న్దరై విళక్కి త్తణ్ మణ్డల మిట్టు మాశి మున్నాళ్,**
ఐయనుణ్ మణఙ్కొణ్డు తెరు వణిన్ద అళికినుక్కలఙ్గరిత్తనఙ్గతేవా!,
ఉయ్యవు మాఙ్గొలో వెన్ఱ శొల్లి యున్నైయు ముమ్బియైయు న్దొళుతేన్,
వెయ్య తోర్ తళలుమిళ్ శక్కరత్తై వేఙ్గడవఱ్కెన్నై విదిక్కిన్ఱిలయే. 1

అనఙ్గ తేవా = కామదేవా!, తై ఒరు తిఙ్గళుమ్ =తైమాసం అంతా, తరై విళక్కి= నీవు వేంచేయవలసిన చోటును శోధించి, మండలపూజకోసం, తణ్ మణ్డలమ్ ఇట్టు = చల్లని (అందమైన) మండలాకారాన్ని వ్రాసి, మాశి మున్ నాళ్ = మాశిమాసంలోని మొదటి పక్షంలో, ఐయ నుణ్ మణల్ కొణ్డు = అందమైన సన్నని ఇసుకతో, తెరు = నీవు వేంచేసే వీథులను, అళికినుక్కు అణిన్ద = అందంగా ఉండడంకోసం చక్కగా అలంకరించి, ఉయ్యవుమ్ ఆమ్ కొలో ఎన్ఱు శొల్లి = కాముని కొలిస్తే మనం ఉజ్జీవించ వచ్చుకదా అని పల్కి, ఉన్నైయుమ్ = కాముడవైన నిన్ను, ఉమ్బియైయుమ్ = నీ తమ్ముడైన సాంబుని, తొళుతేన్ = నమస్కరించాను, వెయ్యతు = శత్రువులపట్ల ఉగ్రమైనది, తళల్ ఉమిళ్ = నిప్పును వెలువరించేది అయిన, ఓర్ శక్కరమ్ = సాటి లేని శ్రీసుదర్శనాన్ని, కై = శ్రీహస్తంలో అలంకరించుకొన్న, వేఙ్గడవఱ్కు = శ్రీవేంకటేశ్వరునకు, ఎన్నై = నన్ను, విదిక్కిన్ఱి = కైంకర్యం చేసేటట్లుగా కల్పించాలి.

వెళ్ళై నుణ్ మణఙ్కొణ్డు తెరు వణిన్ద వెళ్వరైప్పతన్ మున్నన్దుయై పడిన్దు,
ముళ్ళ మిల్లా చ్చుళ్ళి యెరిమడుత్తు ముయన్ఱున్నై నోక్కిన్ఱేన్ కామతేవా!,

కళ్ళవిళ్ పూఙ్గణై తొడుత్తుక్కొణ్డు కడల్వణ్ణ నెన్బతోర్ పేరెళుతి,
పుళ్ళినై వాయ్ పిళన్దా నెన్బతో రిలక్కినిఱుక వెన్నై యెయ్కిన్ఱిలయే. 2

కామతేవా = కామదేవా!, వెళ్ళై నుణ్ మణల్ కొణ్డు = తెల్లని సన్నని ఇసుకను తీసికొని, తెరు అణిన్దు = వీథులను అలంకరించి, వెళ్ వరైప్పతన్ మున్నమ్ = తూర్పుదెస తెల్లబడడానికి ముందే, తుయై పడిన్దు = నీటి రేవులలో స్నానం చేసి, ముళ్ళుమ్ ఇల్లా శుళ్ళి = (చీమలు మొదలైనవే కాక, ముళ్ళు మొదలైనవి ఏవీ లేకుండా ఉండే) సమిధలను, ఎరి మడుత్తు = నిప్పులో వేసి, అగ్నిని ప్రజ్వరిల్లచేసి, ముయన్ఱు = ఈ విధంగా ప్రయత్నాలను చేసి, ఉన్నై = నిన్ను ఉద్దేశించి, నోక్కిన్ఱేన్ = నోము నోస్తున్నాను, (అందువల్ల), కళ్ అవిళ్ = తేనె నిండుగా ఉండే, పూ = పూలు అనే, కణై = బాణాలను, తొడుత్తు క్కొణ్డు =వింటిలో సంధిస్తూ, కడల్ వణ్ణన్ ఎన్బదు ఓర్ పేర్ ఎళుది = శ్రీకృష్ణుని **"కడల్ వణ్ణన్"** అనే తిరునామాన్ని బాణాలలో వ్రాసి, పుళ్ళినై వాయ్ పిళన్దాన్ ఎన్బదు ఓర్ ఇలక్కిలనిల్ = బకాసురుని నోటిని చీల్చినవాడనే ఒక అద్వితీయ లక్ష్యంలో, పుక = నేను ప్రవేశించేటట్లుగా, ఎన్నై = నన్ను, ఎయ్క్కిన్ఱి = నీవు చేర్చాలి.

మత్త నన్నఱుమలర్ మురుక్కుమలర్ కొణ్డు ముప్పోతు మున్నడి వణఙ్గి,
తత్తువమిలి యెన్ఱ నెఞ్చిరిన్దు వాశకత్తళిత్తున్నై వైతిడామే,
కొత్తలర్ పూఙ్గణై తొడుత్తుక్కొణ్డు కోవిన్ద నెన్బతోర్ పేరెళుతి,
విత్తకన్ వేఙ్గడవాణ నెన్నుమ్ విళక్కినిఱుక వెన్నై వితిక్కిన్ఱిలయే 3

(ఓ కామదేవా), నల్ నఱు మత్త మలర్ = మంచి సుగంధం నిండుగా ఉండే ఉమ్మెత్తపూవులను, మురుక్క మలర్ క్కొణ్డు = మురుక్కపూలను తీసికొని, ముప్పోదుమ్ = మూడు కాలాలలోను, ఉన్ అడి వణఙ్గి = నీ శ్రీచరణాలను సేవించి, తత్తువమ్ ఇలి ఎన్ఱు నెఞ్ఞు ఎరిన్దు వాశకత్తు అళిత్తు ఉన్నై వైతిడామే = ఇతడు అసత్యమైన దైవం అని పల్కి మనస్సు తపించి, నీ గౌరవాన్ని పాడుచేసి, నోటితో నిన్ను నిందించకుండా ఉండేటట్లు, కొత్తు అలర్ పూ శునై తొడుత్తు క్కొణ్డు - గుత్తులు గుత్తులుగా వికసించే పూలు అనే బాణాలను వింటిలో సంధించి, కోవిన్దన్ ఎన్బదు ఓర్ పేర్ ఎళుది = గోవిందుడనే పేరును (మనస్సులో) ధరించి, విత్తకన్ = అద్భుతమైన లీలలను కలవాడు, వేఙ్గడమ్ వాణన్ ఎన్నుమ్ = శ్రీవేంకటేశ్వరుడు అనే, విళక్కినిల్ = దీపంలో, పుక = చేరేటట్లు, ఎన్నై వితిక్కిన్ఱి = నన్ను నీవు చేయాలి. (నాకు భాగ్యాన్ని కల్గించాలి.)

శువరిల్ పురాణ! నిన్ పేరెళుతి చ్చుఱవ నఙ్కొడిక్కుమ్ తురఙ్గళుమ్,
కవరి ప్పిణాక్కళు ఙ్గరుప్పువిల్లు ఙ్గొట్టి త్తన్దేన్ కణ్డాయ్ కామతేవా!,

అవరై ప్పిరాయ ణ్డొడక్గి యెన్ను మాతరిత్తెళుంద ఎన్ తడముళైకళ్,
తువరైప్పిరానుక్కే శఙ్గుప్పిత్తు త్తొళుతువైత్తే నొళై వితిక్కిన్ఱిదియే 4

పురాణ = చిరకాలంగా (నాకు) ఉపకారం చేసేవాడా!, కామతేవా = కామదేవా, శువరిల్ =గోడపై, నిన్ పేర్ = నీ తిరునామాలను, ఎళుది= వ్రాసి, శుఱువమ్ నల్ కొడిక్కుళుమ్ = చేపలనే మంచి ధ్వజాలను, తురక్గక్గళుమ్ = గుఱ్ఱాలను, శువరి పిణాక్కళుమ్ = చామరాలను వీచే స్త్రీలను, కరుమ్బు విల్లుమ్ = చెఱుకు వింటిని, కాట్టి త్తన్దేన్ కణ్డాయ్ = నీకు తగినవిగా చేసి ఇచ్చాను సుమా, అవరై ప్పిరాయమ్ తొడక్గి = చిన్న వయస్సునుండి, ఎన్ఱుమ్ ఆతరిత్తు = ఆ శ్రీకృష్ణునే ఎల్లప్పుడు ఆశపడి, ఎళుంద= వృద్ధి చెందిన, ఎన్ తడమ్ ముళైకళ్ = నా పృథులాలైన స్తనాలను, తువరై ప్పిరానుక్కే= ద్వారకానాథునకే (శ్రీకృష్ణునకే), శఙ్కుప్పిత్తు = అనుభవించదగినవి అని సంకల్పించి, తొళుదువైత్తేన్ = నమస్కరించాను, (ఈ మనోరథాన్ని), ఒళై వితిక్కిన్ఱిదియే =నీవు శీఘ్రంగా పూర్తిచేయాలి.

వానిడై వాళుమ వ్వానవర్క్కు మఱైయవర్ వేళ్వియిల్ వకుత్త అవి,
కానిడై త్తిరివతోర్ నరి పుకున్ఱు కడప్పతుమ్ మోప్పతుమ్ శెయ్వతొప్ప,
ఊనిడై యాళి శఙ్గుత్తమఱ్కెన్ను ఉన్నిత్తెళుంద ఎన్ తడముళైకళ్,
మానిడవర్క్కెన్ను పేచ్చు ప్పడిల్ వాళ్కిల్లేన్ కణ్డాయ్ మన్మతనే! 5

మన్మతనే=మన్మథా!, వానిడై = స్వర్గలోకంలో, వాళుమ్ =నివసించే, అ వానవర్క్కు= విలక్షణులైన దేవతలకు అని, మఱైయవర్ = బ్రాహ్మణులు, వేళ్వియిల్= యాగంలో, వకుత్త అవి = సమర్పించిన హవిస్సును, కానిడై తిరివతు ఓర్ నరి పుకున్ఱు= అరణ్యంలో తిరిగే ఒక నక్క (యాగశాలకు) వచ్చి ప్రవేశించి, కడప్పతుమ్ మోప్పతుమ్ శెయ్వతు ఒప్ప = దాటడం, వాసన చూడడం, పాడుచేయడంవలె, ఊనిడై = (తన) తిరుమేనిలో, ఆళి శఙ్గ = సుదర్శనాన్ని, పాంచజన్యాన్ని అలంకరించుకొన్న, ఉత్తమఱ్కు ఎన్ను = పురుషోత్తమునికోసం అని, ఉన్నిత్తు ఎళుంద = ఆదరంతో వృద్ధిచెందిన, ఎన్ తడమ్ ముళైకళ్ = నా బలిసిన స్తనాలు, మానిడవర్క్కు ఎన్ను పేచ్చు పడిల్ = ఆ పురుషోత్తమునకు తప్ప, ఇంకొక మానవునకు తగినవి అనే మాట వినబడితే, వాళ్కిల్లేన్= నేను ప్రాణధారణ చేయలేను (కణ్డాయ్ =సంబోధనను తెలిపే పదం ఇది.)

ఉరువుడైయారిళైయార్కళ్ నల్లార్ ఓత్తువల్లార్కళై క్కొణ్డు, వైకల్
తెరువిడై ఎతిర్కొణ్డు పఙ్గునినాళ్ తిరున్దవే నోక్కిన్ఱేన్ కామతేవా !,
కరువుడై ముకిల్వణ్ణన్ కాయావణ్ణన్ కరువిళైపోల్ వణ్ణక్కమలవణ్ణ,
త్తిరువుడై ముకత్తినిన్ఱిరుక్గణ్గళాల్ తిరున్దవే నోక్కెనక్కరుళ్ కణ్డాయ్. 6

కామతేవా = కామదేవా!, ఉరు ఉడైయార్ = అందమైన రూపాన్ని కలవారు, ఇళైయవర్కళ్ = యౌవనమనే పరువాన్ని కలవారు, నల్లార్ = కామతంత్రంలో చెప్పిన ఆచారాలను కలవారు, ఓత్తు వల్లార్కళై కొణ్డు = కామసూత్రంలో సామర్థ్యాన్ని కల వారైన వారిని పురస్కరించుకొని, వైకల్ = ప్రతిదినం, తెరువిడై = నీవు వచ్చే దారిలో, ఎదిర్ కొణ్డు = ఎదురు వచ్చి, పఙ్గుని నాళ్ = పంగునిమాసంలోని మహోత్సవంలో, తిరున్దవే నోక్కిన్ఱేన్ = చక్కని జ్ఞానంతో నిన్ను ఉద్దేశించి నోము నోస్తున్నాను, కరు ఉడై ముకిల్ వణ్ణన్ = నీటిని గర్భంలో కల్గిన మేఘంయొక్క నల్లనివర్ణంవంటి వర్ణాన్ని కలవాడు, కాయావణ్ణన్ = అతిసీసుమవర్ణుడు, కరు విళైపోల్ వణ్ణన్ = కాక్కణమ్ పూవువలె ప్రకాశాన్ని కలవాడైన శ్రీకృష్ణుడు, కమల వణ్ణమ్ తిరు ఉడై ముకత్తినిల్ తిరు కణ్ కళాల్ = ఎఱ్ఱ తామరపూవువర్ణంవంటి కాంతిని కల ముఖంలోని నేత్రాలతో, ఎనక్కు = నావిషయంలో, తిరున్దవే నోక్క = విశేషకటాక్షాన్ని చేసేటట్లు, అరుళ్ = నీవు అనుగ్రహించాలి.

కాయుడై నెల్లోడు కరుమ్బుమైత్తు క్కట్టి యరిశి యవలమైత్తు,
వాయుడై మఱైయవర్ మన్దిరత్తాల్ మన్మతనే! యున్నై వణఙ్గుకిన్ఱేన్,
తేశ ముళ్ళళన్దవన్ తిరివిక్కిరమన్ తిరుక్కైకళా లెన్నై త్తీణ్డుమ్ వణ్ణమ్,
శాయుడై వయిఱు మెన్ఱడముళైయు న్దరణియిల్ తళైప్పుకళ్ తరక్కిన్ఱిదియే. 7

మన్మతనే = ఓమన్మథా!, కాయ్ ఉడై నెల్లోడు = పచ్చి ధాన్యాన్ని, కరుమ్బు = చెఱుకును, అమైత్తు = మోసికొని (దానితోపాటు), కట్టి = బెల్లం ముక్కలను, అరిశి= పచ్చి బియ్యాన్ని, అవల్ = కూరలు అనే వీటిని, అమైత్తు = సిద్ధం చేసికొని, వాయ్ = చక్కని స్వరాన్ని కలవారుగా, మఱైయవర్ =కామశాస్త్రంలో సామర్థ్యాన్ని కలవారుగాను ఉండే వారియొక్క, మన్దిరత్తాల్ =మంత్రంతో, ఉన్నై వణఙ్గుకిన్ఱేన్ = నిన్ను నమస్కరిస్తున్నాను, మున్ =ముల్లోకాలను మహాబలిదగ్గరనుండి గ్రహించిన కాలంలో, తేశమ్ = సకలలోకాలను, అళన్దవన్ =శ్రీచరణాలలో కొలిచినవాడు, తిరివిక్కిరమన్= త్రివిక్రముడనే తిరునామాన్ని కలవాడు అయిన శ్రీకృష్ణుడు, ఎన్నై = నా, శాయ్ ఉడై = కాంతిని కల, వయిఱుమ్ = కడుపును, మెన్ తడమ్ ముళైయుమ్ = సొకుమార్యాన్ని, వైశాల్యాన్ని కల స్తనాలను, తిరు కైకళాల్ = తన శ్రీహస్తాలతో, తీణ్డుమ్ వణ్ణమ్ = స్పృశించే రీతిలో చేసి, తరణియిల్ = ఈ భూమండలంలో, తళై ప్పుకళ్ =స్థిరమైన కీర్తిని, తరక్కిన్ఱి = నేను పొందేటట్లు అనుగ్రహించాలి.

మాశుడై యుడమ్బుడు తళై యులఱి వాయ్ప్పుఱమ్ వెళుత్తొరు పోతుముణ్డు,
తేశుడై త్తిఱలుడై క్కామతేవా! నోక్కిన్ఱ నోన్బినై క్కుఱిక్కొళ్ కణ్డాయ్,

పేశువతొన్టుణ్డిజ్గెమ్బెరుమాన్ పెణ్ణైయై త్తలైయుడై త్తాక్కుమ్ వణ్ణమ్,
కేశవనమ్బియై క్కాల్ పిడిప్పాళెన్ను మిప్పేఱెనక్కరుళ్ కణ్డాయ్ 8

తేశు ఉడై = (లోకంలో విడిపోయినవారిని తిరిగి కలపడంవల్ల కల్గిన) కీర్తిని కలవాడవు, తిఱల్ ఉడై = బలిమిని కలవాడు, ఎమ్ పెరుమాన్ = మాకు స్వామి అయిన, కామతేవా = కామదేవా!, మాశు ఉడై = మాలిన్యాన్ని కల, ఉడమ్బాడు = శరీరంతోపాటు, తలై = శిరోజాలను, ఉలఱి = విరగబోసికొని, వాయ్ ప్పుఱమ్ వెళుత్తు = తాంబూల చర్వణం లేనందువల్ల పెదవులు తెల్లనివి కాగా, ఒరు పోదు ఉణ్డు = ఒకపూటే భుజించి, (ఇటువంటి రీతిలో). నోట్కిన్ఱ నోన్బినై = నేను నోచే నోమును, కుఱిక్కొళ్ = నీవు ఎల్లప్పుడూ జ్ఞాపకంలో పెట్టుకో, ఇజ్గ =ఇపుడు, పేశువతు ఒన్ఱు ఉణ్డు = చెప్పేది ఒకటి ఉన్నది, (దానిని చెబుతున్నాను విను), పెణ్ణైయై = నా సత్తను, తలైయుడైత్తాక్కుమ్ వణ్ణమ్ = జీవించేటట్లు చేయడానికి వీలుగా, కేశవన్ నమ్బియై కాల్ పిడిప్పాళ్ ఎన్నుమ్ = "శ్రీకృష్ణుని శ్రీచరణాలను ఈమె సంవాహనం చేస్తుంది" అనే, ఇ పేఱు = ఈ పరమపురుషార్థాన్ని, ఎనక్కు అరుళ్ = నాకు అనుగ్రహించు (**"కణ్డాయ్"** -సంబోధన).

తొழுతు ముప్పోతు మున్నడి వణఙ్గి త్తూమలర్ త్తూయ్ త్తొழுతేత్తుక్కిన్ఱేన్,
పழுతిన్ఱి ప్పార్క్కడల్వణ్ణనుక్కే పణిశెయ్తు వాழ్ప్పెఱూవిడిల్ నాన్,
అழுతழுతు అలమన్దమ్మా వழைజ్గ ఆన్ఱవు మతు పునక్కుత్తెక్కు జ్గణ్డాయ్,
ఉழுవతో రెరుత్తినై నుకజ్గొడు పాయ్నూట్టమిన్ఱి త్తుఱన్దాలొక్కుమే 9

ముప్పోదుమ్ = రెండు సంధ్యలు, మధ్యాహ్నం అనే మూడు కాలాలలో, తొழுదు వణఙ్గి = ప్రణామపూర్వకంగా నిన్ను ఆశ్రయించి, ఉన్ అడి = నీ శ్రీపాదాలలో, తూ మలర్ తూయ్ = పరిశుద్ధం అయిన పుష్పాలను సమర్పించి, తొழுదు =సేవించి, ఏత్తుకిన్ఱేన్ = స్తుతిస్తున్నాను, పార్ కడల్ వణ్ణనుక్కే = భూమిని చుట్టి ఉండే సముద్రంయొక్క వర్ణంవంటి వర్ణాన్ని కల శ్రీకృష్ణునకే, పழுదు ఇన్ఱి =ఏ దోషం లేకుండా, పణి శెయ్తు = కైంకర్యాన్ని చేసి, నాన్ = నేను, వాழ్ ప్పెఱూవిడిల్ = ఉజ్జీవించలేకపోతే, అழுదు అழுదు = (తర్వాత నేను) పలు మార్లు రోదించి, అలమన్దు = తడబడి, అమ్మా వழைజ్గ = "అమ్మా!" అని ఆక్రందిస్తూ తిరుగగా, అతు = ఆవిధంగా నన్ను ఆర్తను అయేటట్లు చేసిన పాపం, ఆన్ఱవుమ్ = చాలా, ఉనక్కు ఉత్తెక్కుమ్ = నీ తలపై పడుతుంది, (అంతే కాదు, నా మనోరథాన్ని నీవు నెఱవేర్చకపోవడం అనేది), ఉழுవతు పోర్ ఎరుత్తినై = పొలం దున్నే ఒక ఎద్దును (పని చేయించుకొని), నుకమ్ కొడు పాయ్న్ద = (దానికి తిండి పెట్టకుండా) ముల్లుకర్రతో కొట్టి, ఊట్టమ్ ఇన్ఱి = దయలేకుండా, తుఱన్దాల్ ఒక్కుమ్ = తఱిమి వేసే పాపంతో సమానం అవుతుంది.

*** కరుప్పు విల్ మలర్క్కణై క్కామవేళై క్కழలిణై పణిన్దజ్గోర్ కరి యలఱ,**
మరుప్పినై యొశిత్తు పుళ్వాయ్ పిళన్ద మణివణ్ణఱ్కెన్ఱె వకుత్తిడెన్ను,
పొరుప్పన్న మాడమ్ పొలిన్దు తోన్ఱుమ్ పుతువైయర్కోన్ విట్టుశిత్తన్ కోదై,
విరుప్పుడై యిన్తమిழ్ మాలైవల్లార్ విణ్ణవర్కో నడి నణ్ణువరే. 10

(అడివరవు- తై, వెళ్ళి, మత్త, చ్చువర్, వాన్, ఉరు, క్కాయ్, మాశు, తొழுదు, కరుప్పు, నామమ్)

ముతల్ తిరుమొழி మున్ఱిన్ఱిన్ఱు

కరుప్పు విల్ = చెఱుకు వింటిని, మలర్ కణై = పూల బాణాలను కల, కామ వేళై = మన్మథుని, కழల్ ఇణై = రెండు పాదాలకు నమస్కరించి, అజ్గు ఓర్ కరి అలఱ మరుప్పినై ఒశిత్తు పుళ్ వాయ్ పిళన్ద మణి వణ్ణఱ్కు ఎన్ఱె వకుత్తిడు ఎన్ను = "కంసుని భవనం వాకిటిలో కువలయాపీడం అనే ఒక ఏనుగు కూలి పడేటట్లు దాని కొమ్మును విఱిచి, బకాసురుని నోటిని చీల్చినవాడు, నీలమణివంటి వర్ణాన్ని కలవాడు అయిన శ్రీకృష్ణుని దగ్గరకు నన్ను చేర్చు" అని, పొరుప్పు అన్న = పర్వతాలవలె ఎత్తుగా ఉండే, మాడమ్ = మేడలతో, తోన్ఱుమ్ = చాలా గొప్పగా వెలిగే, పుతువైయర్ = శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉన్నవారికి, కోన్ = స్వామి అయిన, విట్టు శిత్తన్ = పెరియాழ్వార్ల (కుమార్తె) అయిన, కోదై = ఆణ్డాళ్ అనుగ్రహించిన, విరుప్పు ఉడై = అభినివేశం కారణంగా పుట్టిన, ఇన్ తమిழ్ మాలై = తీయని ద్రావిడమాల అయిన ఈ పాశురాలను, వల్లార్ = అభ్యసించగల్గిన వారు, విణ్ణవర్ కోన్ = నిత్యసూరులకు నాయకుడైన భగవానుని, అడి = శ్రీచరణాలను, నణ్ణువర్ = చేరగలరు.

ఇరణ్డామ్ తిరుమొழி - నామమాయిరమ్

(గత దశకంలో ఆణ్డాళ్ చేసిన కామసమాశ్రయణం, గోపికలు చేసిన కామసమా శ్రయణానికి అనుకరణం. తిరుప్పావైలోని గోపికానుకారంవంటిదే ఇది కూడ అని గమనించాలి. ఆ రీతిలోనే ఈ దశకంలో గోదాదేవి యొక్క ఇంకొక గోపికానుకరణం ప్రస్తావింపబడు తున్నది. అది ఏమంటే-

గోపికలు చేసిన కామసమాశ్రయణాన్నిగూర్చి తెలిసికొన్న శ్రీకృష్ణుడు "వీరితో కలువడానికి నేనే స్వయంగా రావలసి ఉండగా, నన్ను పొందడంకోసం వీరు రావడం ఏమిటి? అంతేకాక, వీరు నన్ను పొందడానికిగా నా పాదాలపై పడకుండా, ఇంకొక క్షుద్రదేవత కాలిలో పడుతూ ఉంటే, దానిని నేను చూస్తూ ఉండడం ఏమిటి ? ఈ రేపల్లెలోని గోపాలకులు కలసి ఇతః పూర్వం వర్షంకోసం ఇంద్రునకు ఆరాధన చేసి,

ప్రసాదనివేదన చేయడాన్ని చూచి, "నేనుండే ఈ ఊరిలో కొందరు ఇంకొకనిని దేవతగా ఆరాధించడం ఏమిటి ?- అని దానిని సహించలేక, ఆ ప్రసాదాన్ని గోవర్ధనపర్వతానికి నివేదించమని వారితో చెప్పి వారితో ఆ విధంగా చేయించాను. అంతేకాక, నేను గోవర్ధనరూపంలో ఆ ప్రసాదాన్ని అంతటినీ ఆరగించాను. అటువంటి నాకు అనన్యార్హులు అయిన ఈ గోపికలు ఇంకొక దేవత కాలిలో వాలడం నాకు చాలా అవద్యం" అని మనస్సులో చాలా నొచ్చుకొని, పూర్వం మడుగు తీరానికి వచ్చి, గజేంద్రుని రక్షించినట్లే, వేగంగా వచ్చి, గోపికలను ప్రత్యక్షం అయ్యాడు. వారు ప్రణయరోషంతో ఇతనిని చూడనట్లుగా ముఖం చాటు చేసికొని ప్రవర్తించి, అన్యపరులుగా నటిస్తూ, ఇసుకతో పిచ్చుక గూళ్ళను కట్టుకోవడం ప్రారంభించారు. వారి ఆ ప్రవర్తన, కామసమాశ్రయణం వలెనే, భగవానునకు చాలా అనిష్టం అయింది, వారు కట్టుకొనే పిచ్చుకగూళ్ళను స్వామి కూలగొట్టడానికి ప్రయత్నించగా, దానిని వారు వద్దని వారించారు. కాని, భగవానుడు ఆ పనిని మాననని అన్నాడు. ఈ విధంగా వారిమధ్య ఒక మహాభారతవృత్తాంతమే సంభవించింది. ఆ తరువాత భగవానుని సంశ్లేషం ప్రవృత్తమై, అది విరహంగా పర్యవసించగా ఈ వృత్తాంతాన్ని ఆణ్డాళ్ అనుకరిస్తూ ఆ దశకాన్ని అనుగ్రహించారు. ఈ దశకంలో తొమ్మిదవ పాశురంలో -**"ఎమ్మై ప్పుణర్ది మెయ్‌ప్పిణ క్కిట్టక్కాల్"**అని అన్నందున సంశ్లేషం సూచింపబడింది. **"కోழி యழైప్పదన్ మున్నమ్"** అనే దశక సన్నివేశంవల్ల ఈ సంశ్లేషం విశ్లేషంగా పర్యవసించిందని సూచింపబడింది- అని అరుంబదంలోని వివరణం.)

కలివిరుత్తమ్- యమునాకళ్యాణి రాగం - త్రిపుటతాళం

*** నామ మాయిర మేత్త నిన్ట నారాయణా! నరనే!, ఉన్నై**
మామితన్ మకనాక పెఱ్ఱాల్ ఎమక్కు, వాతై తవిరుమే
కామన్ పోతరుకాల మెన్టు పఙ్గునినాళ్ కడై పారిత్తోమ్,
తీమై శెయ్యుమ్ శిరీతరా! ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేలే 1

నామమ్ ఆయిరమ్ = వేయి నామాలను, ఏత్త నిన్ట = నిత్యసూరులు స్తుతించేటట్లు నిలచి ఉండే, నారాయణా =నారాయణా!, నరనే =దశరథ చక్రవర్తికి కుమారుడవై అవతరించి, మానవరూపాన్ని పరిగ్రహించినవాడా !, ఉన్నై = తుంటరివాడవైన నిన్ను, మామితన్ మకన్ ఆక పెఱ్ఱాల్ = భర్తగా పొందితే, ఎమక్కు వాతై తవిరుమే = మేము బాధిపడకుండా ఉండడం తప్పుతుందా !, కామన్ పోతరు కాలమ్ ఎన్టు = మన్మథుడు వచ్చే కాలం అని, పఙ్గుని నాళ్ = పంగుని మాసంలో, కడై = అతడు వచ్చే దారిని, పారిత్తోమ్ = ఎదురు చూచాము, తీమై శెయ్యుమ్ = తుంటరి పనులను చేసే,

శిరీతరా = శ్రీధరా !, ఎఙ్గళ్ శిఱ్ఱిల్ = మేము కట్టుకొనే చిన్న ఇళ్ళను, వన్దు = మేము ఆడుకొనే చోటుకు వచ్చి, శిదైయేల్ = నీవు కూలగొట్టవద్దు.

ఇన్ట ముఱ్ఱుమ్ ముతుకు నోవ విరున్దిழైత్త విచ్చిఱ్ఱిలై,
నన్టఙ్గణ్ణుఱ నోక్కి నాఙ్గళు మార్వన్దన్నై త్తణికిడాయ్,
అన్ట పాలకనాకి యాలిలైమేల్ తుయిన్ట ఎమ్మాతియాయ్!,
ఎన్ట మున్టక్కెఙ్గణ్ మేలిరక్కమేழ్ధాత తెమ్బావమే 2

ఇన్ట ముఱ్ఱుమ్ = ఈ దినం అంతా, ముతుకు నోవ = నడుము నొప్పి పుట్టేటట్లు, ఇరున్ద =కూర్చుని, ఇழైత్త = శ్రమపడి సృష్టించిన, ఇ శిఱ్ఱిలై = ఈ ఇసుక గూడును, నన్టమ్ = చక్కగా, కణ్ ఉఱ నోక్కి = నీవు కళ్ళు విప్పి చూచి, నాఙ్గళుమ్ ఆర్వమ్ తన్నై తణి కిడాయ్ = మేము కల్గి ఉండే అభినివేశాన్ని లేకుండా చేయకు, అన్ట = మహాప్రళయంవచ్చిన కాలంలో, పాలకన్ ఆకి = శిశువురూపాన్ని ధరించి, ఆల్ ఇలైమేల్ = మట్టి చిగురుటాకుపై, తుయిన్ట = తూగుతున్నవాడవు, ఎమ్ ఆదియాయ్ = మాకు స్వామివి అయిన శ్రీకృష్ణా !, ఎన్టుమ్ =మాపై, ఇరక్కమ్ ఎழ్ధాతతు = దయ కలుగకపోవడం, ఎమ్ పావమే = మేం చేసికొన్న పాపమే.

కుణ్డు నీరుళై కోళరీ! మతయానై కోళ్ విడుత్తాయ్! ఉన్నై
క్కణ్డు మాలుఱువోఙ్గళై క్కడైక్కణ్గళాలిట్టు వాతియేల్,
వణ్డల్ నుణ్ మణల్ తెళ్ళి యామ్ వళైక్కైకళాల్ శిరమప్పట్టోమ్,
తెణ్ణిరైక్కడల్బళ్ళియాయ్! ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేలే. 3

కుణ్డు = చాలా లోతును కల, నీర్ = ప్రళయసముద్రంలో, ఉళై = శయనించి ఉండేవాడవు, కోళ్ అరి = బలాన్ని కల సింహంవంటివాడవు, మతమ్ యానైకోళ్ విడుత్తాయ్ = మదించిన గజేంద్రాళ్వాన్‌కు మొసలివల్ల కల్గిన బాధను తీర్చినవాడవు అయిన ఓ శ్రీకృష్ణా!, ఉన్నై = (భక్తుల దుఃఖాలను తీర్చగల) నిన్ను, కణ్డు = చూచి, మాల్ ఉరు వోఙ్గళై = ఆశ పడే మమ్ము, కడై క్కణ్‌కళాల్ ఇట్టు = కడగంటి చూపులతో చూచి, వాదియేల్ = హింసించవద్దు. యామ్ = మేము, వణ్డల్ = సముద్ర తీర ప్రదేశాలలోని, నుణ్ మణల్ = సన్నని ఇసుకను, వళై కైకళాల్ = గాజులను అలంకరించుకొన్న చేతులతో, తెళ్ళి = పోగు చేసి, శిరమ ప్పట్టోమ్ = చాలా శ్రమపడ్డాము, తెణ్ తిరై = స్వచ్ఛమైన అలలను కల, కడల్ = పాలసముద్రాన్ని, పళ్ళియాయ్ = పడుకగా కలవాడా!, ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేల్ = మా ఇసుకగూళ్ళను వచ్చి కూలగొట్టకు.

పెయ్యు మాముకిల్‌పోల్వణ్ణా! ఉన్తన్ పేచ్చుమ్ శెయ్‌కైయుమ్, ఎఙ్గళై
మైయలేన్‌ఱిన్ఱి మయక్క ఉన్ ముకమ్ మాయమన్దిరన్దాన్ కొలో!,
నొయ్యర్ పిళ్ళైకళెన్బతఱ్కున్నై నోవ నాఙ్గళురైక్కిలోమ్,
శెయ్యతామరై క్కణ్ణినాయ్! ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేలే. 4

పెయ్యుమ్ =వర్షిస్తున్న, మా ముకిల్ పోల్ వణ్ణా = కాలమేఘవర్ణంవంటి వర్ణాన్ని కలవాడా!, ఉన్ తన్ =నీ, పేచ్చుమ్ శెయ్‌కైయుమ్ = తక్కువ మాటలు, తక్కువ పనులు, ఎఙ్గళై = మమ్ములను, మైయల్ ఏఱ్ఱి = పిచ్చెక్కించి, మయక్క = మోహింపజేయడానికి, ఉన్ ముకమ్ = నీ ముఖం, మాయ మన్దిరమ్‌తాన్ కొలో = మంత్రచూర్ణమా!, నొయ్యర్ పిళ్ళైకళ్ ఎన్బదఱ్కు = "అల్ప స్వభావాన్ని కల పిల్లలు వీరు" అని నీవు అంటావేమో అని భయపడి, నాఙ్గళ్ = మేము, ఉన్నై = నిన్ను ఉద్దేశించి, నోవ ఉరైక్కిలోమ్ = మనస్సు గాయపడేటట్లుగా ఏమీ పలుకడం లేదు, శెయ్య తామరై క్కణ్ణినాయ్ = పుండరీకాక్షా !, ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శిదైయేల్ = మా పిచ్చుకగూళ్ళను వచ్చి కూలగొట్టకు.

వెళ్ళైనుణ్ మణల్ కొణ్డు శిఱ్ఱిల్ విశిత్తిరప్పడ, నీతివాయ్
తెళ్ళి నాఙ్గళిఴైత్త కోల ముఴైత్తియాకిలుమ్, ఉన్తన్ మేల్
ఉళ్ళమోడి యురుకలల్లా లురోడమొన్ఱు మిలోఙ్గణ్డాయ్,
కళ్ళమాతవా! కేశవా! ఉన్ ముకత్తన కణ్గళల్లవే. 5

కళ్ళమ్ = కపటవ్యాపారాలను కల, మాతవా = మాధవా !, కేశవా = కేశవా !, మేము, వెళ్ళై నుణ్ మణల్ కొణ్డు = తెల్లని సన్నని ఇసుకను తీసికొని, వీది వాయ్ = దారిలో, విశిత్తిరప్పడ = (అందరు చూచి) ఆశ్చర్యపడే రీతిలో, తెళ్ళి ఇఴైత్త = స్వచ్ఛంగా తప్పి కట్టిన, శిఱ్ఱిల్ = పిచ్చుక గూడు అనే, కోలమ్ = ముగ్గును, అఴైత్తు ఆకిలుమ్= నీవు కూలగొట్టినా (అందుకోసం), ఉళ్ళమ్ = మా మనస్సు, ఓడి = పగిలి, ఉరుకల్ అల్లాల్ = కఱిగిపోతుంది. తప్ప, ఉన్ తన్ మేల్ = నీపై, ఉరోడమ్ ఒన్ఱుమ్ ఇలోమ్ = రోషాన్ని కోపాన్ని ఏమీ కల్గినవారం కాము, ఉన్ ముకత్తన = నీముఖంలో ఉన్నవి, కణ్‌గళ్ అల్లవే = కన్నులు కావే!.

ముఱ్ఱిలాత పిళ్ళైకళోమ్ ముళైపోన్దిలాతోమై, నాడొఱుమ్
శిఱ్ఱిల్ మేలిట్టుక్కొణ్డు నీ శిఱితుణ్డు తిణ్ణెన నామతు
కఱ్ఱిలోమ్‌కడలై యడైత్తరక్కర్ కులఙ్గలై ముఱ్ఱవుమ్
శెఱ్ఱు, ఇలఙ్గైయై ప్పూశలాక్కియ శేవకా! ఎమ్మై వాతియేల్. 6

కడలై అడైత్తు = సేతుబంధాన్ని చేసి, అరక్కర్ కులఙ్గళై ముఱ్ఱవుమ్ = రాక్షసుల కులాన్ని మొత్తం, శెఱ్ఱు =నిర్మూలించి, ఇలఙ్గైయై = లంకను, పూశల్ ఆక్కియ = రణరంగంగా చేసిన, శేవకా = వీర్యాన్ని కలవాడా !, ముఱ్ఱు ఇలాద పిళ్ళైకళోమ్ = పూర్ణంగా వయస్సు రాని చిన్నపిల్లలం, ముళై పోన్దిలాతోమై = స్తనాలు ఇంకా వ్యక్తం కాని మమ్ములను, నాళ్ తోఱుమ్= ప్రతిదినం, శిఱ్ఱిల్‌మేల్ ఇట్టుక్కొణ్డు = ఇసుక గూళ్ళ విషయంగా ఒక నెపాన్ని పెట్టుకొని, నీ శిఱితు ఉణ్డు = చేసిన పనులు కొన్ని ఉన్నాయి, అతు తిణ్ణన నామ్ కఱ్ఱిలోమ్ = వాటిని మేము అందంగా అభ్యసించలేము, ఎమ్మై వాదియేల్ = నీవు మమ్ములను బాధించవద్దు.

పేత నన్గఱివార్కళోడివై పేశినాల్ పెరితిన్ శువై,
యాతు మొన్ఱఱియాత పిళ్ళైకళోమై నీ నలివైన్బయన్?,
ఓత మాకడల్‌వణ్ణా! ఉన్ మణవాట్టిమారొడు శూழ్ఴుమ్,
శేతుపన్ద న్దిరుత్తినాయ్! ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేలే. 7

పేతమ్ = నీ మాటలలోని వ్యత్యాసాన్ని, నన్గు అఱివర్‌కళోడు = చక్కగా తెలియ గల్గినవారిలో, ఇవై = ఈ మాటలను, పేశినాల్ = పల్కితే, పెరితు ఇన్ శువై = చాలా భోగ్యంగా ఉంటుంది; యాతు ఒన్ఱుమ్ అఱియాద = ఏ రీతిలోను భావాన్ని తెలియలేని, పిళ్ళైకళోమై = చిన్నపిల్లలం అయిన మమ్ములను, నీ నలిన్దు ఎన్ పయన్ =నీవు బాధపెట్టినందువల్ల ఏం ప్రయోజనం?, ఓతమ్ = కెఱటాల విజృంభణను కల, మా కడల్ = మహా సముద్రంవంటి, వణ్ణా = వర్ణాన్ని కల శ్రీకృష్ణా !, శేతు పన్దమ్ తిరుత్తినాయ్ =సేతుబంధాన్ని చేసినవాడా!, ఉన్ మణవాట్టిమారొడు శూழ్ఴుమ్ = నీ పత్నులపై ఆన, ఎఙ్గళ్ శిఱ్ఱిల్ వన్దు శితైయేల్ = మా ఇసుక గూళ్ళను వచ్చి చిదిమి వేయవద్దు.

వట్టవాయ్ చ్చిఱు తూతైయోడు శిఱుశుళకు మణలుమ్ కొణ్డు,
ఇట్ట మా విళైయాడు వోఙ్గళై చ్చిఱ్ఱిలీడழిత్తెన్ పయన్?,
తొట్టుతైత్తు నలియేల్ కణ్డాయ్ శుడర్చ్చక్కరమ్ కైయిలేన్దినాయ్!,
కట్టియుమ్ కైత్తల్ ఇన్నామై యఱితియే కడల్ వణ్ణనే ! 8

శుడర్ శక్కరమ్ = కాంతి నిండిన సుదర్శనాన్ని కైయిల్ ఏన్దినాయ్ =శ్రీహస్తంలో ధరించిన శ్రీకృష్ణా !, వట్టమ్ వాయ్ = గుండ్రని నోరును కల, శిఱు తూతైయోడు = చిన్న బానతో, శిఱు శుళకుమ్ = చిన్న చేటను, మణలుమ్ కొణ్డు = ఇసుకను తీసికొనివచ్చి, ఇట్టమా = ఇష్టంగా, ఇళైయాడు వోఙ్గళై = ఆడుకొనే మా, శిఱ్ఱిల్ = చిన్న ఇంటిని (ఇసుకగూడును), ఈడు అఴిత్తు = తిరిగి ఉపయోగపడని రీతిలో

పాడు చేస్తే, ఎన్ పయన్ = ఏం ప్రయోజనం?, తొట్టి = చేతిలో తాకి, ఉతైత్తు = చేతితో గెంటి, నలియేల్ కణ్ణాయ్ =హింసించవద్దు, కైత్తల్ = మనస్సులో చేదుగా ఉంటే, కట్టియుమ్ = బెల్లం ముక్కకూడా, ఇన్నామై = రుచించదు అనేది, అటితియే = తెలియవా!.

మున్నీరత్తూడు పుకున్ద నిన్ముకఙ్గాట్టి పున్ ముఱువల్ శెయ్తు,
శిన్నీరిలోడెఙ్గళ్ శిన్నైయుమ్ శితైక్కక్కడవైయో కోవిన్దా!,
మున్నీర మణ్ణిడన్దావి విణ్ణుఱ నీణ్డళన్దుకొణ్డాయ్, ఎమ్మై
ప్పన్నీరి మెయ్ప్పిణక్కిట్టక్కాల్ ఇన్దప్పక్కమ్ నిన్రవరెన్ శొల్లార్? 9

కోవిన్దా = గోవిందా!, మున్నీర మణ్ ఇడమ్ తావి =ఒక శ్రీపాదంతో భూమండలాన్ని అంతటినీ తాకి, విణ్ ఉఱ నీణ్డ = పరమపదం వరకు పెరిగి, అళన్దు కొణ్డాయ్ = వేఱొక పాదంలో పై లోకాలను కొలిచినవాడా !, మున్నీరత్తూడు = మేము ఏకాంతంగా ఆడుకొనే చిన్న ఇళ్ళలో, పుకున్ద = ప్రవేశించి, నిన్ ముకమ్ కాట్టి = నీ ముఖాన్ని మాకు చూపించి, పున్ ముఱువల్ శెయ్దు = మందహాసాన్ని చేసి, శిన్నీరిలోడు ఎఙ్గళ్ శిన్నైయుమ్ = మా చిన్న ఇళ్ళను, వాటితోపాటు చిత్తాలను, శితైక్కక్కడవైయో = చిదిమి వేయడం తగునా? (అంతటితో నిలువకుండా), ఎమ్మై ప్పన్నీరి = మాతో(నీకు), మెయ్ప్పిణక్కు ఇట్టక్కాల్ = సంశ్లేషం సంభవిస్తే, ఇన్ద పక్కమ్ నిన్రవర్ = దగ్గరలో నిలుచున్నవారు, ఎన్ శొల్లార్ = ఏమని అనరు? (ఏ మాట అయినా అంటారు.)

*** శితైవా యముత ముణ్డాయ్! ఎఙ్గళ్ శిన్నీరిల్ నీ శితైయేలెన్ఱు,**
వీతివాయ్ విళైయాడు మాయర్శిఱుమియర్ మఴలై చ్చొల్లై,
వేతవాయ్ త్తొழிలార్కళ్ వాழ్ విల్లిపుత్తూర్మన్ విట్టుశిత్తన్ తన్,
కోతై వాయ్ త్తమిழ்వల్లవర్ కుతై విట్టి వైకున్దమ్ శేర్వరే. 10

అడివరవు - నామ, మిన్ను, కుణ్డు, పెయ్, వెళ్ళై, మున్నీరిలాత,
పేదమ్, వట్ట, మున్నీర, చ్చిదై, కోழி
ఇరణ్డామ్ తిరుమొழி మున్నీరిన్ఱు

శితై = సీతాదేవియొక్క, వాయ్ అముతమ్ = అధరామృతాన్ని, ఉణ్డాయ్ = ఆస్వాదించినవాడా!, ఎఙ్గళ్ శిన్నీరిల్ నీ శితైయేల్ ఎన్ఱు = మా చిన్న ఇళ్ళను నీవు చిదిమివేయవద్దు. అని, వీతివాయ్ = వీధుల్లో, విళైయాడుమ్ =ఆడుకొనే, అయర్ శిఱుమియర్ = గొల్లకులంలోని చిన్న పిల్లల, మఴలై చ్చొల్లై = తీయని పలుకులను

(పురస్కరించుకొని), వేతమ్ వాయ్ =వేదాన్ని ఉచ్చరించే నోటిని కల, తొழிలార్కళ్ = వైదికవృత్తిని చేసేవారైన పరమైకాంతులు, వాழ్ = నివసించే చోటు అయిన, విల్లి పుత్తూర్= శ్రీవిల్లిపుత్తూర్‌కు, మన్ = నిర్వాహకులైన, విట్టుశిత్తన్‌తన్ = పెరియాழ்వార్ల పుత్రిక, కోతై = ఆణ్డాళ్‌యొక్క, వాయ్ =సూక్తుల నుండి ఆవిర్భవించిన, తమిழ் = ద్రావిడపాశురాలను, వల్లవర్ = అభ్యసించగలవారు, వైకున్దమ్ శేర్వరే = వైకుంఠాన్ని చేరుతారు, నిశ్చయం.

మూన్ఱామ్ తిరుమొழி - కోழி యుయ్ప్పదన్

("తొట్టుదైత్తు నలియేల్ కణ్ణాయ్!" అనే రీతిలో శ్రీకృష్ణుడు గోపికలను చేరి, వారిని తాకగా, **"ఎమ్మై ప్పన్నీరి మెయ్ప్పిణై క్కిట్టక్కాల్"** అని పల్కినట్లుగా రెండు శరీరాలుగా ఉండడం కాకుండా ఒకే శరీరమా! అనేటట్లు సంయోగం వారిమధ్య ప్రవృత్తం అయింది. ఇనుము బాగా వేడిచేసినపుడు దగ్గరకు అతుకుకొనిపోయేటట్లు, రెండిటి రూపుమాసిపోయేటట్లు, వీరిని కొంతకాలం విడదీయకపోతే ఉభయులకు (గోపికలకు, శ్రీకృష్ణునకు) ఆపద సంభవించవచ్చునని భయపడ్డ బంధువులు, "ఈ చిన్నపిల్లలను మనం కోల్పోకూడదు; ఇక వీరిని రక్షించుకొనే దారి ఏది ?"- అని ఆలోచించి, వీరిని తీసికొనిపోయి తమ తమ గృహాల్లో నిర్బంధించి ఉంచారు. అప్పుడు గోపికలు కూడా శ్రీకృష్ణవిరహాన్ని సహించలేక, చాలా ఆర్తులయ్యారు. శ్రీకృష్ణుడుసైతం వారికంటే ఎక్కువగా ఆర్తిని పొందాడు. గోపికల మనోవ్యథను గుర్తించిన వారి తల్లి దండ్రులు "వీరితో మనం పూర్తిగా విరోధిస్తే వీరిని మనం కోల్పోతాం. మనకు మనమే శ్రీకృష్ణుని దగ్గరకు తీసికొనిపోవడం వీలయే పనికాదు. మర్యాద కాదు. ఇక, ఈ విధంగా ప్రయత్నిద్దాం. "కన్యలు రాబోయే ఆపదను తీర్చుకోవడంకోసం **"పని నీర్ ఆడుకై"** (చన్నీటిలో స్నానం చేయడం) అనే ఒక సంప్రదాయం ఉన్నది. దానిని మన గోపికలు అనుష్ఠించడం తగినది. వారి ఆశ తీరుతుంది. వీరిని రక్షించుకున్నట్లు అవుతుంది" అని తమలో తాము నిర్ణయించుకున్నారు.

శ్రీకృష్ణుడుకూడా గోపికావిశ్లేషసమయంనుండి ఊరిలో జరిగే విశేషాలను గమనిస్తున్నందున, అయిదు లక్షలసంఖ్యలోని రేపల్లెలో గల గోపికల ఇళ్ళకు ప్రత్యేక ప్రత్యేకంగా తన దూతలను పంపి, జరిగినవానిని, జరుగుతున్నవానిని, జరుగబోయే వానిని తెలిసికొని, చన్నీటి స్నానం చేయడానికి పోయే గోపికలవెంట తాను కూడా రహస్యంగా పోవాలని నిశ్చయించుకొన్నాడు.

గోపికలు "శ్రీకృష్ణునితో సంశ్లేషం సహించగలిగినది కాదు. దానికి మించి విశ్లేషవ్యసనం అంతకంటే భరించ వీలు కానిది. సంశ్లేషం విశ్లేషాంతంగా కాక తప్పదు. అందువల్ల శ్రీకృష్ణునితో సంశ్లేషించి, తరువాత బాధపడడంకంటే, మునుముందుగా

విరహతాపానికి పరిహారంగా చన్నీటిలోకి పోయి మునిగి తాపాన్ని తీర్చుకోవడం మంచిది. ఆవిధంగా చేసేటపుడు మనం, అతడు కలిసి స్నానం చేసే మడుగులోకి పోయి మునిగితే, అతడు ఆ విషయాన్ని అక్కడకు తెలిసికొని వస్తాడు. అందువల్ల అతడు గుర్తించని వేఱొక మడుగును వెదకి, అక్కడకు పోవడం మంచిది. ఆవిధంగా పోయేటపుడుకూడా, అందఱు కలసి గుంపుగా పోతే అతడు మన దారిని గుర్తిస్తాడు. అందువల్ల ఒక్కొక్కరుగా పోవాలి. పోయేటపుడు మన దారి తెలియకుండా ఉండేటట్లు మన పాదచిహ్నాలు చెఱుపుకొంటూ అందఱూ పోవాలి.'' అని ఒప్పందం చేసికొని, ఆ విధంగానే చన్నీటి స్నానంకోసం వెళ్ళారు.

శ్రీకృష్ణుడు **"ఇరుళన్న మామేని"** (చీకటి వంటి గొప్పవర్ణాన్ని కలవాడు) కనుక చీకటిలో గోపికల నీడను వెంబడిస్తూ పోయి, వారికి ముందుగానే మడుగు తీరాన్ని చేరాడు. గోపికలకు శ్రీకృష్ణుని రాకనుగూర్చి తెలియదు. గొల్లపిల్లలు అయినందువల్ల తమ వస్త్రాలను, ఆభరణాలను తీసివేసి తీరంలో ఒకచోట పెట్టి మడుగు నీటిలో స్నానంచేయడం ఆరంభించారు. అపుడు శ్రీకృష్ణుడు వీటిని అన్నిటినీ పోగుచేసి తీసికొని వేగంగా పోయి, కుందవృక్షంపైకి ఎక్కి దాగి ఉన్నాడు.

తరువాత గోపికలు స్నానం చేసి తీరాన్ని చేరి చూడగా, తమ వస్త్రాలు, ఆభరణాలు ఏవీ వారికి కనబడలేదు. "ఇవన్నీ ఏమయ్యాయి!'' అని విస్మయాన్ని, ఆందోళనను పొందినవారు "మనతో వచ్చినవారెవ్వరూ ఇంకొకరు లేరే! వీటిని ఆకాశమే ఎత్తుకు పోయిందా? దిక్కులు తీసికొనిపోయాయా? ఈ మడుగే కొనిపోయిందా ? శ్రీకృష్ణుడే తీసికొనిపోయాడా ?'' అని ఈరీతిలో కలత చెంది, పలు రీతుల్లో శంకించి, అంతటా నలు దిక్కులా కలియజూచి వెదకినపుడు, శ్రీకృష్ణుడు కుందవృక్షంపై వస్త్రాలతోపాటు దాగి ఉండడాన్ని గమనించారు.

అతనిని చూడగానే, "ఇతడు మన అడుగులను వెంబడించి వచ్చాడు. మనం ఇతని ఒడిని పట్టుకొని మన వస్త్రాలను తీసికోవాలి'' అని తలచి, అతనిని కీర్తిస్తూ, ప్రార్థిస్తూ, మంగళాశాసనం చేస్తూ, నిందిస్తూ -పలు రీతుల్లో ప్రయత్నించి, "ఇతడు ఈ విధంగా తుంటరితనాన్ని చేసేటట్లుగా కన్నతల్లికూడా ఒక తల్లియేనా !'' అని యశోదను నిష్కారమాడుతూ తమ ఆర్తిని ప్రకటించగా, శ్రీకృష్ణుడు గోపికల వస్త్రాలను వారికి ఇచ్చి, వారితో సంశ్లేషించి, ఆనందించడం ఈ దశకంలోని ప్రమేయం.

అరుశీర్కழినెడిలాశిరియ విరుత్తమ్ - జెంఝోటి రాగం- ఆటతాళం

*** కోழி యழైప్పతన్‌మున్నమ్ కుడైన్దు నీరాడువాన్ పోన్దోమ్,**
ఆழియన్ శెల్వ నెழున్దాన్ అరవణై మేల్ పళ్ళికొణ్డాయ్!,

ఏழైమై యాగ్రవుమ్ పట్టో మిని యెస్టుమ్ పాయ్‌కైక్కు వారోమ్,
తోழియుమ్ నానుమ్ తొழుతోమ్ తుకిలై ప్పణిత్తరుళాయే 1

అరవు అణైమేల్ = ఆదిశేషుడనే పడుకపై, పళ్ళి కొణ్డాయ్ = నిద్రించేవాడా!, కోழி అழైప్పతన్ మున్నమ్ = కోడి కూయడానికి ముందే, పోన్దోమ్ = ఇక్కడకు వచ్చాము, (ఇపుడు), శెల్వన్ = (శ్రీమన్నారాయణుడు తనవద్ద నిత్యవాసం చేయడం అనే) సంపదను కల, ఆழியన్ = సూర్యుడు, ఎழున్దాన్ = ఉదయించాడు, ఆగ్రవుమ్ ఏழుమై పట్టోమ్ = (మేము నీవల్ల) చాలా నైచ్యాన్ని పొందాము, ఇని =ఇకపై, ఎస్టుమ్ = ఏనాడూ, పాయ్‌కైక్కు = మడుగుకు, వారోమ్ =రాము, తోழియుమ్ నానుమ్ తొழుతోమ్ = సఖి, నేను నిన్ను సేవిస్తున్నాము, తుకిలై = మా వస్త్రాలను, పణిత్తరుళాయ్ = అనుగ్రహించు.

ఇతు వెన్ పుకున్దతిజ్గన్దో! ఇప్పాయ్‌కైక్కు ఎవ్వాఱు వన్దాయ్!,
మతువిస్టుழాయ్ ముడిమాలే! మాయనే! ఎజ్గళముతే!,
వితియిన్మైయా లతు మాట్టోమ్ విత్తకప్పిళ్ళాయ్! విరైయేల్,
కుతికొణ్డరవిల్ నడిత్తాయ్! కురున్దిడై క్కూత్తై పణియాయ్ 2

ఇజ్గ = ఇక్కడకు, పుకున్దదు ఇదు ఎన్ = నీవు వచ్చి చేరడానికి ఏమి కారణం?, ఇ పాయ్‌కైక్కు = ఈ మడుగుకు, ఎవ్వాఱు వన్దాయ్ = ఏ దారిలో వచ్చావు?, మదు ఇన్ తుழాయ్ ముడి మాలే = తేనె నిత్యం చిలికే భోగ్యమైన తులసీమాలను చుట్టుకొన్న కిరీటాన్ని కల స్వామీ!, మాయనే = ఆశ్చర్యాన్ని కల్గించే శక్తిని కలవాడా!, ఎజ్గళ్ అముదే= మాకు అమృతంవలె భోగ్యమైనవాడా !, విది ఇన్మైయాల్ = భాగ్యం లేనందువల్ల, అతు మాట్టోమ్ = సంశ్లేషానికి అంగీకరించము, విత్తక ప్పిళ్ళాయ్ = ఆశ్చర్యకర చేష్టితాలను కల పిల్లవాడా !, విరైయేల్ = తొందరపడకు, అరవిల్ = కాళియసర్పంపై, కుతికొణ్డు = దుముకి, నడిత్తాయ్ = నాట్యం చేసినవాడా !, కురున్దు ఇడై క్కూత్తై = ఆ కుందవృక్షంపై పెట్టిన బట్టలను, పణియాయ్ = మాకు అనుగ్రహించు.

ఎల్లే! ఈతెన్న ఇళమై! ఎమ్మైమార్ కాణిలొట్టార్,
పొల్లాజ్గిదెన్ను కరుతాయ్ పూజ్గురున్దేతి యిరుత్తి,
విల్లాల్ ఇలజ్జై యழిత్తాయ్! నీ వేణ్డియతెల్లాన్దరువోమ్,
పల్లారుమ్ కాణామే పోవోమ్ పట్టై ప్పణిత్తరుళాయే 3

విల్లాల్ = వింటితో, ఇలజ్జై = లంకను, అழిత్తాయ్ = నాశనం చేసినవాడా!, ఎల్లే= ఏమి ఆశ్చర్యం!, ఈతు ఎన్న ఇళమై = ఇది ఏమి చిన్నతనం?, ఎమ్ అనైమార్= మా

తల్లులు, కాణిల్ = చూస్తే, ఒట్టార్ = తిరిగి మమ్ములను ఇంటిదారిలో రావడానికి ఒప్పుకోరు; (నిన్ను చూస్తే), ఈతు = చూసేవారంతా నిందించేటట్లు మమ్ములను దారి అడ్డగించి నిర్బంధించే ఈ పని, పొల్లాఙ్గు ఎన్ఱ = తగని కార్యం అని, కరుతాయ్= (నీవు) అనుకోవడంలేదు, పూ కురున్దు = పుష్పిస్తున్న కుందవృక్షంపైన, ఏఱి ఇరుత్తి = ఎక్కి కూర్చున్నావు, నీ వేణ్డియతు ఎల్లామ్ = నీవు కోరిన వాటిని అన్నిటినీ, తరువోమ్= ఇస్తాము, పల్లారుమ్ = ఊరిలో ఉండే పలువురు, కాణామే=చూడని రీతిలో, పోవోమ్= వెళ్ళిపోతాము, పట్టె= మా పట్టుబట్టలను, పణిత్తరుళాయ్ = మాకు అనుగ్రహించు.

పరక్క విழిత్తెఙ్గుమ్ నోక్కి ప్పలర్ కుడైన్దాడుమ్ శునైయిల్,
అరక్కనిల్లా క్కణ్ణనీర్కళలమరుకిన్ఱవా పారాయ్,
ఇరక్క మేలొన్ఱుమిలాతాయ్! ఇలఙ్గై యழిత్త పిరానే!,
కురక్కరశావతు అఱిన్దోమ్ కురున్దిడై క్కూఱై పణియాయ్. 4

ఇలఙ్గై అழిత్త పిరానే = లంకను నాశనం చేసిన స్వామీ !, పలర్ కుడైన్దు ఆడుమ్ శునైయిల్ = పలువురు స్త్రీలు లోపలకు దిగి, స్నానం చేసే ఈ మడుగు తీరంలో, కణ్ణనీర్కళ్ = కన్నీటి ధారలు, అరక్క నిల్లా = నిలిపినా నిలువనినై, అలమరుకిన్ఱ ఆ = కారుతున్న రీతిని, ఎఙ్గుమ్ = అంతటా నాల్గు దిక్కులలోను, పరక్క విழిత్తు = బాగా కళ్ళు తెరచి, నోక్కి పారాయ్ = నిశితంగా చూడు, ఒన్ఱుమ్ ఇరక్కమ్ ఇలాతాయ్ = కొంచెం కూడా దయలేనివాడా!, కురక్కు అరశు ఆవతు అఱిన్దోమ్ = నీవు చెట్లు ఎక్కగల్గి వారిలో రాజువు (కోతుల్లో రాజువు) అని మేము తెలిసికొన్నాము, (అందువల్ల), కురున్దు ఇడై కూఱై = కుందవృక్షంపై ఉండే మా వస్త్రాలను, పణియాయ్ = అనుగ్రహించు.

కాలై క్కుత్తువిడుకిన్ఱ కయలొడు వాళై విరవి,
వేలై ప్పిడిత్తు ఎన్నైమార్కళోట్టి లెన్న విళైయాట్టో ?,
కోలచ్చిறுకాడై పలవుమ్ కొణ్డు నీ యేఱి యిరాతే,
కోలఙ్గరియపిరానే! కురున్దిడై క్కూఱై పణియాయ్ 5

కరియ = నల్లని, కోలమ్ = తిరుమేనిని కల, పిరానే =శ్రీకృష్ణా !, కయలొడు = సొఱచేపలు, వాళై = బేడిస చేపలు, విరవి = ఒకటిగా కలిసి, కాలై = మా కాళ్ళను, కుత్తువిడుకిన్ఱ = కఱుస్తున్నాయి, (ఈవిధంగా నీవు మమ్ములను బాధించడాన్ని విని), ఎన్ ఐమార్కళ్ = మా తండ్రులు, వేలై పిడిత్తు = వేలాయుధాన్ని తీసికొని, ఓట్టిల్ = నిన్ను తరిమితే, ఎన్ఱ విళైయాట్టు = ఆ తరువాత ఏ పనిగా పర్యవసిస్తుందో? నీ = నీవు, కోలమ్ = అందమైన, శిறுకాడై పలవుమ్ కొణ్డు = చిన్న చిన్న వస్త్రాలను

అన్నిటినీ మూట కట్టుకొని, ఏఱి ఇరాతే = చెట్టు పైకి ఎక్కి కూర్చోకుండా, కురున్దు ఇడై = కుందవృక్షంపై ఉండే, కూఱై = మా బట్టలను, పణియాయ్ = తిరిగి ఇవ్వు.

తడత్తవిழ్ తామరైప్పొయ్కై త్తాళ్కళెమ్ కాలై క్కుతువ,
విడత్తే శెఱిన్దాలేపోల వేతనై యూறுవుమ్ పట్టోమ్,
కుడత్తై యెడుత్తేఱవిట్టు క్కూత్తాడ వల్ల ఎఙ్గోవే!,
పడిறுకాై యెల్లాన్దవిర్న్దు ఎఙ్గళ్ పట్టై ప్పణిత్తరుళాయే 6

తడమ్ = విశాలమైనది. అవిழ్ తామరై = వికసించే తామర పూవులను కల్గినది అయిన, పొయ్కై = మడుగులో, తాళ్కళ్ =తామర తూడులు, ఎమ్ కాలై = మా కాళ్ళను, కతువ = కొఱుకగా, విడమ్ తేళ్ ఎఱిన్దాల్ పోల = విషాన్ని కల్గిన తేలు కుట్టినట్లుగా, ఆறுవుమ్=చాలా, వేతనై పట్టోమ్ = బాధపడ్డాము, కుడత్తై = కుండలను, ఎడుత్తు = మోసికొని, ఏఱ విట్టు = ఉన్నతంగా పైకి విసరి, (ఈవిధంగా), కూత్తు ఆడ= కుంభనృత్యాన్ని చేయడానికి, వల్ల = సామర్థ్యాన్ని కల, ఎమ్ కోవే = మా స్వామీ!, పడిறுకాై ఎల్లామ్ తవిర్న్దు = (నీవు చేసే) తుంటరి పనులను విడచి పెట్టి, ఎఙ్గళ్ పట్టై పణిత్తరుళాయ్ = మా వస్త్రాలను మాకు తిరిగి అనుగ్రహించు.

నీరిలే నిన్ఱు అయర్క్కిన్ఱోమ్ నీతియల్లాతన శెయ్తాయ్,
ఊరకమ్ శాలవుమ్ శేయ్త్తాల్ ఊழியెల్లా ముణర్వానే!,
ఆర్వ మునక్కేయుడైయోమ్ అమ్మనైమార్ కాణిలొట్టార్,
పోరవిడా యెఙ్గళ్ పట్టై ప్పూఙ్గురున్దేఱి యిరాతే. 7

ఊழి ఎల్లామ్ = కల్పాంతరాలు అన్నిటిలోను, ఉణర్వానే = జగద్రక్షణచింతలో మేల్కొని ఉండేవాడా!, నీరిలే నిన్ఱు = నీటిలో నిలచి ఉండి, అయర్క్కిన్ఱోమ్ = బాధపడుతున్నాము, నీతి అల్లాతన = నీతి లేని చేష్టలను, శెయ్తాయ్ = చేస్తున్నావు, (నీ అకార్యాలకు తప్పుకొని పారిపోయి, బతుకుతామంటే), ఊర్ =మా ఊరు రేపల్లెలోని, అకమ్ = గృహాలన్నీ, శాలవుమ్ = చాలా, శేయ్త్తు = దూరంలో ఉన్నాయి, ఆల్ = అయ్యో!, (ఈవిధంగా నీవు మమ్ములను బాధపెట్టినా), ఉనక్కే = నీ విషయంలోనే, ఆర్వమ్ ఉడైయోమ్ =మేము ప్రేమను కల్గినవారమై ఉన్నాము, అమ్మనైమార్ = మా తల్లులు, కాణిల్ = (నీవు చేసే లీలలకు మేము అంగీకరించడాన్ని) చూస్తే, ఒట్టార్ =ఒప్పుకోరు, ఎఙ్గళ్ పట్టై = మా పట్టువస్త్రాలను, పోరవిడాయ్ =ఇచ్చి వేయి, పూ కురున్దు = వికసించే పూలను కల కుందవృక్షంపై, ఏఱి ఇరాతే = ఎక్కి కూర్చుని తుంటరి పనులను చేయకు.

మామిమార్ మక్కళే యల్లోమ్ మన్నిను మిజైల్లారుమ్ పోన్దార్,
తూమలర్ క్కణ్గళ్ వళర త్తొల్లైయిరా త్తుయిల్వానే!,
శేమమేలన్తితు శాల చ్చిక్కన నామితు శొన్నోమ్,
కోమళ వాయర్ కొழுన్దే! కురున్దిడై క్కూత్తై పణియాయ్. 8

తొల్లై ఇరా = గడచిన రాత్రులలో, తూ మలర్ కణ్గళ్ వళర = పరిశుద్ధం అయిన పూలవంటి కన్నులను నిద్రాపరవశం అయేటట్లుగా, తుయిల్వానే = నిద్రించేవాడా !, (ఈ మడుగు తీరంలో ఉండేవారు), మామిమార్ మక్కళే అల్లోమ్ = నీకు, దేవేరులు కావడానికి తగిన వరుసలో ఉన్నవారం మాత్రమేకాదు, మన్నిమ్ ఎల్లారుమ్ = ఇంకా ఉండే మేనత్తలు, (మేనమామ భార్యలు), వారి తల్లులు మొదలైనవారంతా, ఇజ్గ =ఇక్కడకు, పోన్దార్ = వచ్చారు, ఇదు = నీవు చేసే ఈ తుంటరి చేష్ట, శాల = చాలా, శేమమ్ అన్ఱు = యుక్తం కాదు, ఇతు = ఈ వార్తను, నామ్ =మేము, శిక్కన = దృఢంగా, శొన్నోమ్ = చెబుతున్నాము, అయర్ = గోపాలకులకు, కోమళ కొழுన్దే = లేత చిగురువంటివాడా !, కురున్దిడై కూత్తై పణియాయ్ = కుందవృక్షంపై ఉండే మా వస్త్రాలను అనుగ్రహించు.

కణ్ణన్ వరై వైత్త వన్ఱు కారిరుళెల్లిల్ పిழைత్తు,
నెఞ్ఞు తుక్కమ్ శెయ్య ప్పోన్దాయ్ నిన్ఱ ఇక్కన్నియరోమై,
అఞ్ఞ పురప్పాళశోతై ఆణాడ విట్టిట్టిరుక్కుమ్,
వఞ్ఞక ప్పేయ్చ్చి పాలుణ్ణ మశుమైయిలీ! కూత్తై తారాయ్ 9

కణ్ణన్ = కంసుడు, వరై వైత్త అన్ఱు = నిన్ను సంహరించడం కోసం తలచిన కాలంలో, కార్ ఇరుళ్ = నల్లని చీకటిని కల, ఎల్లిల్ = రాత్రిలో, పిழைత్తు = బతికి బయటపడి, నిన్ఱ =నిలచి ఉన్న, ఇక్కన్నియరోమై = లేత వయస్సులోని కన్యలమైన మాకు, నెఞ్ఞు తుక్కమ్ శెయ్య = మనస్తాపాన్ని కలుగజేయడంకోసం, పోన్దాయ్ = వచ్చి జన్మించావు, అశోతై = యశోదాదేవి, అఞ్ఞ = నీవు భయపడేటట్లు, ఉరప్పాళ్ = నిన్ను అదలించడం లేదు, ఆణాడ విట్టిట్టిరుక్కుమ్ =తుంటరితనంలో చేయిమించి పోయేటట్లు నిన్ను విడిచి పెట్టింది, వఞ్ఞకమ్ = వంచనను కల, పేయ్చ్చి = పూతన యొక్క, పాల్ = స్తన్యాన్ని, ఉణ్ణ =(ఆమె ప్రాణాలతో పాటుగా) తాగిన, మశుమై ఇలీ = లజ్జావిహీనుడా !, కూత్తై తారాయ్ = మా వస్త్రాలను అనుగ్రహించు.

* కన్నియరోడెజ్గళ్ నమ్బి కరియపిరాన్ విళైయాట్టై,
పొన్నియల్ మాడజ్గళ్ శూழ్న్ద పుతువైయర్కోన్ పట్టన్కోతై,

ఇన్నిశైయాల్ శొన్న మాలై ఈరైన్దుమ్ వల్లవర్ తామ్ పోయ్,
మన్నియ మాతవనోడు వైకున్దమ్ పుక్కిరుప్పారే 10

అడివరవు - కోழி, ఇదు, ఎల్లే, పరక్క, కాలై, తడత్తవిழ్, నీర్, మామి, కణ్ణన్, కన్ని, తెళ్ళియార్

మూన్ఱామ్ తిరుమొழி మున్నిన్ఱిన్ఱు

ఎజ్గళ్ నమ్బి = మాకు స్వామి, కరియ = నల్లని తిరుమేనిని కలవాడైన, పిరాన్ = శ్రీకృష్ణుడు, కన్నియరోడు = గోపికలతో చేసిన, విళైయాట్టై = దివ్యలీలను గూర్చి, పొన్ ఇయలై =స్వర్ణమయాలు అయిన, మాడజ్గళ్ శూழ్న్ద = హర్మ్యాలు చుట్టు ఉండే, పుతువైయర్ కోన్ = శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉన్నవారికి నాథులైన, పట్టన్‌కోతై = పెరియాழ్వార్ల పుత్రిక అయిన ఆణ్డాళ్, ఇన్ ఇశైయాల్ = తీయని రాగంలో, శొన్న = పల్కిన, మాలై = వాఙ్మాల అయిన, ఈర్ ఐన్దుమ్ = ఈ పది పాశురాలను, వల్లవర్‌తామ్ = అభ్యసించగల్గినవారు, పోయ్ = అర్చిరాది మార్గంద్వారా పోయి, వైకున్దమ్ పుక్కు = పరమపదాన్ని చేరి, అక్కడే, మన్నియ = నిత్యవాసాన్ని చేసే, మాతవనోడు = శ్రియఃపతితో కలిసి, ఇరుప్పార్ = నిత్యానుభవాన్ని పొందుతూ ఉజ్జీవిస్తారు.

నాలామ్ తిరుమొழி - తెళ్ళియార్

(గత దశకంలో - తమ వస్త్రాలను అన్నిటిని మూటకట్టుకొని పోయి కుందవృక్షం పైకి ఎక్కికూర్చుని, తుంటరిపనులను చేసే శ్రీకృష్ణుని చూచి, గోపికలు పలు విధాలుగా పల్కి, **"కూత్తై తారాయ్, తుకిలై ప్పణిత్తరుళాయ్"** అని అంటు ఒకసారికి పదిసార్లు ప్రార్థించి, చివరగా, **"నెఞ్ఞుతుక్కమ్ శెయ్య ప్పోన్దాయ్ నిన్ఱ ఇక్కన్నియరోమై"** అని చాలా మనస్సులో నొచ్చుకొని, అనగానే **"ఆపన్నార్తిప్రశమనవిధౌ బద్ధదీక్షస్య విష్ణోః"** అనే రీతిలో భక్తుల దుఃఖాలను నిర్మూలించే స్వభావాన్ని కల శ్రీకృష్ణుడు మనస్సులో చాలా ద్రవించి, వారికి వారి వస్త్రాలను తిరిగి ఇచ్చాడు. గోపికలుకూడా వాటిని ధరించి, భగవత్సంశ్లేషాన్ని పొంది, ఆనందించారు- అనే అంశం ప్రస్తుతింపబడింది.

సంశ్లేషం సంభవించినా గాని, **"సంయోగా విప్రయోగాంతాః"** (సంశ్లేషపర్యవసానం విశ్లేషం) అనే క్రమాన్నిబట్టి వెంటనే గోపికలకు భగవద్విశ్లేషం కల్గింది. తిరిగి భగవానుని చేరడంకోసం వారు **"కూడల్ ఇழైత్తల్"** అనే శకునం చూసే (దేశీయ) పద్ధతిని అనుసరిస్తూ గోదాదేవి పలికే సూక్తులే ఈదశకప్రమేయం.

"కూడల్ ఇழైత్తల్" -అంటే- గుండ్రంగా గీతలు గీచి, వాటిలో సుడులు సుడులుగా వృత్తాలను రెండు రెండుగా గీస్తూ పోయినపుడు - చివరకు అవి సరి సంఖ్యలో ముగిస్తే,

సంయోగం సంభవిస్తుందని, బేసిసంఖ్యలో ముగిస్తే, విశ్లేషం అని సంకేతాన్ని పెట్టుకొని, గుటిని చూచే (ద్రావిడ దేశీయ) సంప్రదాయం ఇది. ఈ శకునావలోకనం **"కూడల్, కూడల్ ఇళైత్తల్, కూడల్ వళైత్తల్, కూడల్ కుటి"** అని పలు పేర్లతో వ్యవహరింప బడుతున్నది. తిరుమళిశైప్పిరాన్ నాన్మకన్ తిరువన్దాదిలో **"అళైప్పన్ తిరువేఙ్గడత్తానై క్కాణ ఇళైప్పన్ తిరుక్కూడల్ కూడ"** అని పల్కడం గమనించవచ్చు. భగవత్సంశ్లేషంలో ఆర్తిని కల్గి ఉండడాన్ని తెలిపే పలు పద్ధతులలో ఇదికూడా ఒకటి-అని అన్నదే ఇక్కడ గమనించదగిన ముఖ్యమైన అంశం.)

వఞ్జివిరుత్తమ్ - కేదారరాగం- ఆటతాళం

* తెళ్ళియార్ పలర్ కైతొళువనవార్
వళ్ళల్ మాలిరుఞ్శోలై మణాళనార్
పళ్ళికొళ్ళు మిడత్తు అడికొట్టిడ
క్కొళ్ళు మాకిల్ నీ కూడిడు కూడలే ! 1

కూడలే = ఓ కూడిక దైవమా!, తెళ్ళియార్ పలర్ = స్వచ్ఛమైన జ్ఞానాన్ని కల పలువురి, కై తొళుమ్ = చేతులతో నమస్కరింపబడే, తేవనార్ =స్వామియై, వళ్ళల్= పరమోదారుడై, మాలిరుమ్ శోలై మణాళనార్ = తిరుమాలిరుమ్ శోలై దివ్యదేశంలో వేంచేసి ఉన్నవాడైన పరమపురుషుడు, పళ్ళికొళ్ళుమ్ = శయనించి ఉండే చోట, అడి కొట్టిడ = అతని శ్రీచరణాలను నేను సంవాహనం చేసే రీతిలో, కొళ్ళుమ్ ఆకిల్ = అతని మనస్సులో తలిస్తే, నీ కూడిడు = నీవు కూడ.

కాట్టిల్ వేఙ్గడమ్ కణ్ణపురనకర్,
వాట్ట మిట్టి మకిళ్న్దుయై వామనన్,
ఓట్టరా వన్దు ఎన్ కైప్పఱ్ఱి, తన్నొడుమ్
కూట్టు మాకిల్ నీ కూడిడు కూడలే ! 2

కూడలే = కూడిక దైవమా!, కాట్టిల్ వేఙ్గడమ్ = అరణ్యంలో ఉండే వేంకటాచలం లోను, కణ్ణపుర నకర్ = నగరం అయిన తిరుక్కణ్ణపురంలోను, వాట్టమ్ ఇట్టి = మనస్సులో ఏ కొఱత లేకుండా, మకిళ్న్దు = ఆనందించి, ఉయై = నిత్యవాసం చేసే, వామనన్ =వామనావతారాన్ని ఎత్తిన స్వామి (అందగాడు), ఓట్టరా వన్దు = పరుగెత్తి వచ్చి, ఎన్ కై పఱ్ఱి = నా కరాన్ని పరిగ్రహించి, తన్నొడుమ్ = తనతో కూట్టుమ్ ఆకిల్ = ఆలింగనం చేసికొనేవాడైతే, కూడిడు = నీవు కూడాలి.

పూమకన్ పుకళ్ వానవర్ పోఱ్ఱుత-
ఱ్కామక నణి వాణుతల్ తేవకి,
మామకన్ మికు శీర్ వశుతేవర్తమ్,
కోమకన్ వరిఱ్కూడిడు కూడలే ! 3

పూ మకన్ = తామరపూవులో ఉండే బ్రహ్మ, వానవర్ = నిత్యసూరులు, పుకళ్ పోఱ్ఱుతఱ్కు = కీర్తిని పాడి స్తుతించడానికి, ఆమ్ = తగిన, మకన్ = పురుషోత్తముడై, అణి వాళ్ నుతల్ తేవకి = చాలా అందమైన ఫాలభాగాన్ని కల దేవకియొక్క, మా మకన్ = గొప్ప పుత్రుడు, మికు శీర్ వశుతేవర్తమ్ = మిక్కిలి గొప్ప గుణాలను కలవాడు అయిన వసుదేవుని, కో మకన్ = గొప్పతనానికి తగిన పుత్రుడైన శ్రీకృష్ణుడు, వరిల్ = వస్తే, కూడలే = నీవు కూడాలి.

ఆయ్చ్చిమార్కళు మాయరు మఞ్జిడ,
పూత్త నీళ్ కడమ్బేటి పుక ప్పాయ్న్దు,
వాయ్త్త కాళియన్మేల్ నడమాడియ,
కూత్తనార్ వరిల్ కూడిడు కూడలే! 4

ఆయ్చ్చిమార్కళుమ్ = గోపికలు, ఆయరుమ్ = గోపాలురు, అఞ్జిడ = భయపడే టట్లుగా, పూత్త నీళ్ కడమ్బు ఏటి = పూచినది, ఎత్తైనది అయిన కదంబవృక్షంపైకి ఎక్కి, పుక పాయ్న్దు =అక్కడనుండి లోపలకు దుమికి, వాయ్త్త కాళియన్ మేల్ నడమ్ ఆడియ=భాగ్యశాలి అయిన కాళియుని తలపై నాట్యం చేసిన, కూత్తనార్ వరిల్ = నాట్య శాస్త్రప్రవీణుడైన శ్రీకృష్ణుడు వస్తే, కూడలే కూడిడు = ఓ కూడిక దైవమా! నీవు కూడాలి.

మాడమాళికై శూళ్ మదురైప్పతి,
నాడి, నన్దెరువిన్ నడువే వన్దిట్టు,
ఓడై మామతయానై యుతైత్తవన్,
కూడుమాకిల్ నీ కూడిడు కూడలే! 5

ఓడై = ఫాలపట్టాన్ని కల్గినది, మా మతమ్ = గొప్ప మదాన్ని కల్గినది అయిన, యానై = కువలయాపీడం అనే ఏనుగును, ఉతైత్తవన్ = అణచి (మర్దించి) వధించిన శ్రీకృష్ణుడు, మాడమ్ మాళికై శూళ్ మదురా పతి = అంతస్తులను (మిద్దెలను) కల హర్మ్యాలతో చుట్టుకొని ఉండే మధురానగరంలో, నాడి = మన ఇంటిని వెదకికొని, నమ్ తెరువిన్ నడువే వన్దిట్టు = మన వీధికి వచ్చి, కూడుమ్ ఆకిల్ = మనతో కలిస్తే, కూడలే నీ కూడిడు = ఓకూడిక దైవమా! నీవు కూడు.

అన్రవన్ మరుత ముఱియ నడై
కన్రవన్, కణ్ణై వఞ్ఞైయిల్
శెన్రవన్, తికళుమ్ మతురైప్పతి
క్కోన్రవన్ వరిల్ కూడిడు కూడలే! 6

అన్రవన్ = (ఇంతకుముందే) ఆరితేరినవాడు, మరుతమ్ ముఱియ = మద్దిచెట్లు (యమాళార్జునాలు) విఱిగిపడేటట్లుగా, నడై కన్రవన్ = దోగాడుతూ పోవడం నేర్చిన వాడు, కణ్ణై = కంసుని, వఞ్ఞైయిల్ =వంచనతో, శెన్రవన్ = చంపినవాడు అయిన, తికళుమ్ మతురా పతి కొన్రవన్ = ప్రకాశించే మధురానగరానికి ప్రభువు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ =వస్తే, కూడలే నీ కూడిడు = ఓకూడిక దైవమా! నీవు కూడాలి.

అన్రిన్నాతన శెయ్ శిశుపాలనుమ్,
నిన్ర నీళ్ మరుతు మెరుతుమ్ పుళ్ళుమ్,
వెన్రివేల్ విఱుక్కిఞనుమ్ వీళ, మున్
కొన్రవన్ వరిల్ కూడిడు కూడలే! 7

అన్ను = అపుడు (పూర్వం), ఇన్నాతన శెయ్ శిశుపాలనుమ్ = గర్వించదగిన పనులను శిశుపాలుడు, నిన్ర నీళ్ మరుతమ్ = దారిలో మధ్యలో అడ్డంగా నిలచిఉండే పెద్ద జంట మద్దిచెట్లు, పుళ్ళుమ్ = బకాసురుడు, వెన్రి వేల్ విఱుల్ కణ్ణనుమ్ = జయాన్ని కల్గించగల వేలాయుధాన్ని, దానిని పట్టుకోగల బలాన్ని కల కంసుడు, వీళ= (చచ్చి) పడేటట్లుగా, మున్ = అందఱి కళ్ళముందు, కొన్రవన్ = చంపి పడవేసిన శ్రీకృష్ణుడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = ఓ కూడిక దైవమా! నీవు కూడాలి.

ఆవలన్బుడైయార్ తమ్మనత్తన్ని,
మేవలన్ విరైశూళ్ తువరాపతి
క్కావలన్, కన్ను మేయ్త్తు విళైయాడుమ్
కోవలన్ వరిల్ కూడిడు కూడలే! 8

ఆవల్ అన్బు ఉడైయార్తమ్ = ఆసక్తిని, భక్తిని కలవారియొక్క, మనత్తు అన్ని మేవలన్ = మనస్సును తప్ప ఇంకొక చోట పొందికగా ఉండలేనివాడు, విరై శూళ్ తువరావతి కావలన్ = చక్కని సువాసనతో వ్యాప్తమైన ద్వారకానగరికి ప్రభువు, కన్ను మేయ్త్తు విళైయాడుమ్ కో వలన్ = గోవులను మేపి, క్రీడించే గోపాలుడు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ = వస్తే, కూడలే నీ కూడిడు = కూడికదైవమా ! నీవు కూడాలి.

కొణ్ణ కోల క్కుఱుంగువాయ్ చ్చెన్ఱు,
పణ్ణు మావలితన్ పెరు వేల్వియిల్,
అణ్ణముమ్ నిలను మడి యొన్ఱినాల్,
కొణ్ణవన్ వరిల్ కూడిడు కూడలే! 9

పణ్ణు = పూర్వకాలంలో, కోలమ్ కొణ్ణ కుఱుళ్ ఉరువాయ్ = (యజ్ఞోపవీతం కృష్ణాజినం, పవిత్రదండం మొదలైన) అలంకారాలను ధరించిన వామనరూపియై, మా వలితన్ పెరు వేల్వియిల్ శెన్ఱు = మహాబలియొక్క గొప్ప యాగభూమికి వేంచేసి, అణ్ణముమ్ = పైలోకాలను, నిలనుమ్ =భూలోకాన్ని, అడి ఒన్ఱినాల్ = ఒక్కొక్క పాదంతో, కొణ్ణవన్ = కొలిచి, గ్రహించిన త్రివిక్రముడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = కూడిక దైవమా ! నీవు కూడాలి.

పళుకు నాన్మఱైయిన్ పొరుళాయ్, మత
మొళుకు వారణ ముయ్య వళిత్త, ఎమ్
అళుకనా రణియాయ్చ్చియర్ శిన్నైయుళ్,
కుళుకనార్ వరిల్ కూడిడు కూడలే! 10

పళుకు నాల్ మఱైయిన్ పొరుళాయ్ = అనాది అయిన నాల్గు వేదాల అంతరార్థమై ఉన్నవాడు, మతమ్ ఒళుకు వారణమ్ ఉయ్య అళిత్త =మదజలం స్రవించే గజేంద్రుని ఆర్తిని తీర్చి, అతడు ఉజ్జీవించేటట్లు అనుగ్రహించినవాడు, ఎమ్ అళుకనార్ = మనలను వశీకరించుకోగల అందాన్ని కలవాడు, అణి ఆయ్చ్చియర్ = అందమైన గోపికల, శిన్నై యుళ్ కుళుకనార్ = మనసులలో దూరి నిత్యవాసం చేసేవాడు అయిన శ్రీకృష్ణుడు, వరిల్ = వచ్చేటట్లయితే, కూడలే నీ కూడిడు = ఓ కూడిక దైవమా ! నీవు కూడాలి.

* ఊడల్ కూడ లుణర్తల్ పుణర్తలై,
నీడు నిన్ర నిలై పుకళుాయ్చ్చియర్,
కూడలై క్కుళుత్తైత్తై మున్ కూఱియ,
పాడల్ పత్తుమ్ వల్లార్క్కిలై పావమే. 11

అడివరవు - తెళ్ళి, కాట్టిల్, పూమకన్, ఆయ్చ్చి, మాడమ్,
అన్రవన్, అన్ను, ఆవల్, కొణ్ణ, పళుకు, ఊడల్, మన్ను

నాలాన్దిరుమొళి మున్రిన్రు.

ఊడల్ కూడల్ = ప్రణయరోషాన్ని కల్గి ఉండడం, ఉణర్ తల్ = లోపాలను తెలియజేయడం, పుణర్తల్ = సంశ్లేషించడం- అనే ఇటువంటి కార్యాలలో, మున్ = ఆనాది కాలంగా, నీడు నిత్త = నిలకడగా పొందికగా ఉండి, నిత్తై పుకழ్ ఆయ్చ్చియర్ కూడలై = పూర్ణమైన కీర్తిని కల గోపికలు గీచిన **"కూడల్"**ను గూర్చి, కుழల్ కోతై = అందమైన కేశపాశాన్ని కల గోదాదేవి, కూటియ = అనుగ్రహించిన, పాడల్ పత్తుమ్ = పది పాటలను, వల్లార్క్కు = అభ్యసించగల్గినవారికి, పావమ్ ఇల్లై = భగవానుని విశ్లేషించి దుఃఖించేటట్లుండే పాపం ఉండదు.

అఞ్ఞాన్దిరుమొழి - మన్ను పెరుమ్బుకழ్

(గడచిన దశకంలో **"నీ కూడిడు కూడలే! నీ కూడిడు కూడలే"** అని అంటూ పలు మార్లు పల్కినా, "కూడగలను" అని కాని, 'కూడను' అని కాని ఏవిధమైన బదులును ఆ కూడికదైవం పల్కలేదు. ఎందుకంటే అది అచేతనంకదా !, ఈ సంగతిని గమనించిన ఆణ్డాళ్ (గోపికలు) తరువాత, తన సమీపంలో ఉండే ఒక కోయిలను చూచింది, శ్రీకృష్ణుడు, తాను కలిసి ఉండే సమయంలో ఆ కోయిల తమ దగ్గరగా ఉండి, తీయని మాటలను చెప్పిన అలవాటువల్ల "ఓ కోకిలా! నన్ను, స్వామిని నీవు కలుపలేవా? ఏ విధంగా అయినా అతడు నా దగ్గరకు వచ్చేటట్లుగా నీవు కూయాలి సుమా!" అని పలు మార్లు అంటూ, ఆ కోకిల కాళ్ళపై పడి ప్రార్థించడం -ఇందులోని ప్రమేయం.)

అణిశీర్ క్కழినెడిల్ ఆశిరియ విరుత్తమ్ -ఆనందభైరవి రాగం- ఆదితాళం

*** మన్ను పెరుమ్బుకழ్ మాతవన్ మామణివణ్ణన్ మణిముడి మైన్దన్**
తన్నై, యుకన్దతు కారణమాక వెన్ శఙ్గిழక్కుమ్ వழక్కుణ్డే?,
పున్నై కురుక్కత్తి నాழల్ శెరున్ది ప్పొతుమ్బినిల్ వాழుమ్ కుయిలే!,
పన్ని యెప్పోతు మిరున్దు విరైన్దు ఎన్బవళవాయన్ వర క్కూవాయ్. 1

పున్నై = పొన్నచెట్లు, కురుక్కత్తి = కురుక్కత్తి వృక్షాలు, నాழల్ = కోఙ్గువృక్షాలు, శెరున్ది = శెరున్దివృక్షాలు (ఈ మొదలైన పలు వృక్షాలు నిండుగా ఉండే), పొతుమ్బినిల్= ఉద్యానవనాలలో, వాழుమ్ = నివసించే, కుయిలే = ఓ కోకిలా!, మన్ను పెరుమ్ పుకழ్= నిత్యమైన, అంతు లేని కీర్తిని కలవాడై, మాతవన్ = శ్రియఃపతియై, మా మణి వణ్ణన్= గొప్ప నీలమణివంటి వర్ణాన్ని కలవాడై, మణి ముడి = నవరత్నాలు

పొదిగి నిర్మించిన కిరీటాన్ని కలవాడై, మైన్దన్ తన్నై = బలిమిని కలవాడైన స్వామిని, ఉకన్దతు కారణమ్ ఆక = ఆశపడడమే కారణంగా, ఎన్ శఙ్గు ఇழక్కుమ్ వழక్కు = నా చేతి గాజులు జారిపోయే రీతి లోని న్యాయం, ఉణ్డో = (ఎక్కడైనా) ఉంటుందా!, (చెప్పండి. ఇది చాలా అన్యాయంగా కన్పడుతున్నదే!), ఎన్ పవళమ్ వాయన్ = పగడంవంటి ఎఱ్ఱని అధరాన్ని కలవాడైన నా నాథుడు, వర = నా దగ్గరకు వచ్చి చేరేటట్లు, ఎప్పోతుమ్ = ఎల్లప్పుడు, (రాత్రి,పగలు), పన్ని ఇరున్ద = (అతని తిరునామాలను) అభ్యసిస్తూ ఉండి, విరైన్ద కూవాయ్ = శీఘ్రంగా కూయాలి.

వెళ్ళైవిళి శెఙ్గిడఙ్గైయిల్కొణ్ట విమల నెనక్కురు క్కాట్టాన్,
ఉళ్ళముకున్ద ఎన్నై నైవిత్తు నాళు ముయిర్ పెయ్తు కూత్తాట్టు క్కాణుమ్,
కళ్ళవిழ్ శెణ్బకప్పూమలర్కోతి క్కళిత్తిశై పాడుఙ్గుయిలే!,
మెళ్ళ విరున్ద మిழన్ఱిది మిழన్ఱినాతు ఎన్ వేఙ్గడవన్ వర క్కూవాయ్. 2

కళ్ అవిழ్ = తేనె స్రవించే, శెణ్బకమ్ పూ = సంపెంగ పూవులో, మలర్ కోతి = అసారం అయిన అంశాన్ని తీసి వేసి, సారమైన అంశాన్ని అనుభవించి, కళిత్తు = అందువల్ల ఆనందాన్ని పొంది, ఇశై పాడుమ్ కుయిలే = ఆ ఆనందం యొక్క వ్యక్తీకరణ రూపంగా (పరీవాహరూపంగా) రాగాలను ఆలపిస్తున్న ఓ కోయిలా!, వెళ్ళై విళి శఙ్గు ఇడమ్ కైయిల్ కొణ్ట = శుద్ధ స్వభావాన్ని కల్గినదై, కైంకర్యరుచిని కలవారిని తన ధ్వనితో ఆహ్వానించేదైన శ్రీపాంచజన్యాన్ని ఎడమ చేతిలో గ్రహించిన, విమలన్ = పవిత్రుడైన పరమపురుషుడు, ఉరు = తన దివ్యమంగళవిగ్రహాన్ని, ఎనక్కు కాట్టాన్ = నాకు సాక్షాత్కరింపజేయకుండా ఉన్నాడు (అంతే కాదు), ఉళ్ళమ్ = నా హృదయంలోకి, వన్దు = వచ్చి ప్రవేశించి, ఎన్నై నైవిత్తు = నన్ను బాధపడేటట్లు చేసి, అపుడు నేను ముగిసిపోయే సమయంలో, ఇంకా నన్ను హింసించడం కోసంగా నన్ను చావనివ్వకుండా చేసి, నాళుమ్ ఉయిర్ పెయ్తు = నేను ప్రతిదినం ప్రాణాలను ధరించేటట్లు చేసి, కూత్తాట్టు కాణుమ్ = నన్ను తల్లడిల్లేటట్లు చేసి, దానిని వేడుకగా చూస్తున్నాడు (నీవు చేయవలసినది ఏమంటే), ఇరున్ద = నాదగ్గర ఉండి, మెళ్ళ మిழన్ఱిది మిழన్ఱినాతు= నీ తీయని మాటలను పల్కి, విలాసచేష్టితాలను చేయకుండా, ఎన్ వేఙ్గడవన్ వర = నా కోసం వేంకటాద్రిపైకి వచ్చి వేంచేసి ఉండే స్వామి ఇక్కడకు వచ్చేటట్లు, కూవాయ్ = కూయాలి.

మాతలితేర్ మున్బు కోల్ కొళ్ళ మాయనిరావణన్మేల్, శరమారి
తాయ్తలై అన్ఱినిన్ఱు వీழ త్తొడుత్త తలైవన్ వర ఎఙ్గుఙ్గానేన్,

పోతలర్ కావిఱ్ఱుతు మణమ్ నాఱు ప్పాటి వణ్డిన్ కామరఞ్జేట్టు, ఉన్
కాతలియోడుడన్ వాழ్ కుయిలే ! ఎన్ కరుమాణిక్కమ్ వర క్కూవాయ్ 3

పోతు అలర్ కావిల్ = చక్కని పూలు విరిసే తోటలలో, పుతు మణమ్ = నూతనమైన పరిమళం, నాఱు = వీచగా, పాటి వణ్డిన్ = అందమైన తుమ్మెద పాడే, కామరమ్ = కామరమ్ అనే రాగాన్ని, కేట్టు = వని, ఉన్ కాతలియోడు ఉడన్ = నీ పెంటి తుమ్మెదలతోపాటు, వాழ్ కుయిలే = నివసించే ఓ కోయిలా !, మాతలి = మాతలి అనేవాడు (ఇంద్రరథసారధి), తేర్ మున్బు = రావణుని రథంముందు, కోల్ కొళ్ళ = ముల్లుకర్ర తీసికొని తన రథాన్ని నడపగా, మాయన్ ఇరావణన్ మేల్ = మాయావి అయిన రావణునిపై, శరమ్ మారి = బాణవర్షాన్ని, తాయ్ నిలై అఱ్ఱు అఱ్ఱు వీழ తొడుత్త = ఆ రావణుని ప్రధానం అయిన శిరస్సులను పలు మార్లు ఖండించి, ఖండించి కింద పడేటట్లుగా ప్రయోగించిన, తలైవన్ = స్వామియొక్క, వరవు = రాకను, ఎఱ్ఱుమ్ = ఏ దిక్కులోను, కాణేన్ = దర్శించలేకున్నాను, (అందువల్ల), ఎన్ =నాయొక్క, అనుభవానికి తగినవాడై, కరు మాణిక్కమ్ = నీలరత్నంవంటి తిరుమేనిని కల ఆ స్వామి, వర = వచ్చేటట్లుగా, కూవాయ్ = నీవు కూయాలి.

ఎన్బరుకి ఇనవేల్ నెడుఙ్కణ్ ఇమైపొరున్దా పలనాళుమ్,
తున్బక్కడల్ పుక్కు వైకున్దనెన్బతోర్ తోణి పెఱూతు ఉழల్కిన్ఱేన్,
అన్బుడైయారై ప్పిరివుఱు నోయతు నీయు మఱితి కుయిలే!,
పొన్బురై మేని క్కరుళక్కొడియుడై పుణ్ణియనై వర క్కూవాయ్ 4

కుయిలే = ఓ కోయిలా !, ఎన్బు ఉరుకి = నా ఎముకలు కఱిగి పోవడమే కాకుండా, ఇనమ్ మేల్ నెడు కణ్‌గళ్ ఇమై పొరున్దా = గొప్ప వేలాయుధంవంటి విశాలం అయిన (నా) కన్నులు మూసికోవడం లేదు, పల నాళుమ్ = చాలా దినాలుగా, తున్బమ్ కడల్ పుక్కు = విశ్లేషదుఃఖం అనే సముద్రంలో మునిగి, వైకున్దన్ ఎన్బతు ఓర్ తోణి పెఱూతు = శ్రీవైకుంఠనాథుడనే తెప్పను పొందలేక, ఉழల్ కిన్ఱేన్ = ఆ సముద్రంలోపల చిక్కుకొని అలమటిస్తున్నాను, అమ్బు ఉడైయారై పిరివుఱుమ్ నోయ్ అతు = బాణాలను విడువడంవల్ల కలిగే ఆ బాధను, నీయుమ్ అఱితి = నీవు కూడా తెలిసినదానవేకదా !, పొన్ పురై మేని = బంగారంవంటి మేనిని కలవాడై, కరుళ కొడి ఉడై = గరుడుని ధ్వజ చిహ్నంగా కలవాడైన, పుణ్ణియనై = "ధర్మం మూర్తీభవించినవాడు" అని అనబడే శ్రీకృష్ణుని, వర కూవాయ్ = వచ్చేటట్లు కూయాలి.

మెన్నడై యన్నమ్ పరన్దు విళైయాడుమ్ విల్లిపుత్తూరుఱైవాట్టన్,
పొన్నడి కాణ్బతోరాశైయినా లెన్ పొరు కయఱ్కణ్ణినై తుఞ్జా,

ఇన్నడిశిలొడు పాలముతూట్టి ఎడుత్త ఎన్ కోలక్కిళియై,
ఉన్నొడు తోழమై కొళ్వన్ కుయిలే! ఉలకళన్దాన్ వర క్కూవాయ్ 5

మెల్ నడై అన్నమ్ = మందగమనాన్ని కల హంసలు, పరన్దు = అంతటా వ్యాపించి, విళైయాడుమ్ = క్రీడించడానికి తగిన చోటు అయిన, విల్లిపుత్తూర్ = శ్రీవిల్లిపుత్తూర్‌లో, ఉఱైవాన్ తన్ = వేంచేసి ఉండే భగవానుని, పొన్ అడి = బంగారువలె స్పృహణీయాలైన పాదాలను, కాణ్బతు ఓర్ ఆశైయినాల్ = దర్శించడంలో ఉండే ఆశచేత, పొరు కయల్ ఎన్ కణ్ ఇణై = పరస్పరం స్పర్ధించే రెండు కోర మీనులవంటి నా నేత్రాలు, తుఞ్జా = నిద్రించడం లేదు, కుయిలే = ఓ కోయిలా!, ఉలకు అళన్దాన్ = (త్రివిక్రముడై) లోకాలను కొలిచిన స్వామి, వర = వచ్చేటట్లుగా, కూవాయ్ = నీవు కూయాలి (ఆ విధంగా నీవు కూస్తే), ఇన్ అడిశిలొడు పాల్ అముతు ఊట్టి ఎడుత్త ఎన్ కోల క్కిళియై = బెల్లపు పాయసాన్ని, పాలపాయసాన్ని తాగించి పెంచిన నా అందమైన పెంపుడు చిలుకను, ఉన్నొడు = నీతో, తోழమై కొళ్వన్ = స్నేహం చేసేటట్లు చేస్తాను.

ఎత్తిశైయు మమరర్ పణిన్దేత్తు మిరుడీకేశన్ వలి శెయ్య,
ముత్తన్న వెణ్ముఱువల్ శెయ్య వాయు ముళైయుమ్ అழకழిన్దేన్ నాన్,
కొత్తలర్ కావిల్ మణిత్తడమ్ కణ్‌పడై కొళ్ళు మిళఙ్గుయిలే!, ఎన్
తత్తువనై వర క్కూకిన్ఱియాకిల్ తలైయల్లాల్ కైమ్మాఱిలేనే. 6

కొత్తు = పూల గుత్తులు, అలర్ = వికసించే చోటు అయిన, కావిల్ = తోటలో, మణి తడమ్ = అందమైన ఒకచోట, కణ్ పడై కొళ్ళుమ్ = నిద్రపోతున్న, ఇళమ్ కుయిలే = చిన్న కోయిలా!, ఎత్తిశైయుమ్ =అన్ని దిక్కులలోను, అమరర్ పణిన్దు ఏత్తుమ్= దేవతలు స్తుతించి, నమస్కరించేట్లుండే గొప్పతనాన్ని కల, ఇరుడీకేశన్ = చూచినవారి ఇంద్రియాలను అన్నిటినీ కొల్లగొట్టగల భగవానుడు, వలి శెయ్య = (తనను నాకు దర్శింపజేయకుండా) మాయలను చేయగా (అందువల్ల), నాన్ = నేను, ముత్తు అన్న వెణ్ ముఱువల్ = ముత్యాలవంటి తెల్లని చిఱునవ్వు, శెయ్య వాయుమ్ = ఎఱ్ఱని అధరం, ముళైయుమ్ =స్తనాలు (అనే వీని), అழకు అழిన్దేన్ = అందం అంతా పోయేటట్లుగా వికారాన్ని పొందాను, ఎన్ తత్తువనై = నా ఔన్నత్యాన్ని తిరిగి పొందడానికి మూల కారణం అయిన ఆ భగవానుని, వర కూకిన్ఱి ఆకిల్ = ఇక్కడకు వచ్చేటట్లు నీవు కూయగల్గినట్లయితే, తలై అల్లాల్ = నేను జీవించి ఉన్నంతకాలం, నా తలను నీకాలిపై పెట్టడం తప్ప, కైమ్మాఱు ఇలేన్ = ఇంకొక ప్రత్యుపకారం దేనినీ (నీకు) చేయలేను.

పొఱ్ఱియ పాఱ్కడఱ్పళ్ళికొళ్వాన్ పుణర్వతోరాశైయినాల్, ఎన్
కొఱ్ఱై కిళర్న్దు కుమైత్తు క్కుతుకలిత్తు ఆవియై యాకులమ్ శెయ్యుమ్
అఱ్ఱుయిలే!, ఉనక్కెన్న మఱైన్దుఱైవు ఆழியుమ్ శఙ్గు మొణ్ తణ్డుమ్
తఱ్ఱియ కైయవనై వర క్కూవిల్ నీ శాల త్తురుమమ్ పెఱుతి. 7

అమ్ కుయిలే = అందమైన కోయిలా!, పొఱ్ఱియ పాల్ కడల్ = అలల పొంగును కల పాలసముద్రంలో, పళ్ళికొళ్వాన్ = పరుండి ఉండే భగవానునితో, పుణర్వతు ఓర్ ఆశైయినాల్ = సంశ్లేషించాలి అనే ఆశతో, ఎన్ కొఱ్ఱై = నా స్తనాలు, కిళర్న్దు =వృద్ధిచెంది (పెరిగి), కుతుకలిత్తు = మిక్కిలి ఉత్సాహాన్ని పొంది, ఆవియై = నా ప్రాణాన్ని, కుమైత్తు ఆకులమ్ శెయ్యుమ్ = కరగించి, వ్యాకులపెడుతున్నాయి, కుయిలే = ఓ కోయిలా !, మఱైన్దు ఉఱైవు = నా కళ్ళకు కనబడకుండా నీవు మఱుగున ఉండడంవల్ల, ఉనక్కు ఎన్న = నీకు ఏం ప్రయోజనం? ఒణ్ ఆழியుమ్ శక్కరముమ్ తణ్డుమ్ తఱ్ఱియ కైయవనై వర = శ్రీసుదర్శనం, పాంచజన్యం, కౌమోదకి అనే గద ధరించి ఉండే శ్రీహస్తాలను కల భగవానుడు ఇక్కడకు వచ్చేటట్లు, నీ కూవిల్ = నీవు కూస్తే, శాల = చాలా, తరుమమ్ పెఱుతి = ధర్మాన్ని చేసినదానవు కాగలవు.

శార్ఙమ్ వళైయ వలిక్కుమ్ తడక్కైచ్చతురన్ పొరుత్తముడైయన్,
నాఙ్గళెమ్మిలిరున్దొట్టియ కచ్చఙ్గమ్ నాను మవను మఱితుమ్,
తేఙ్గని మామ్బొழில్ శెన్దళిర్ కోతుమ్ శిఱుకుయిలే!, తిరుమాలై
ఆఙ్గు విరైన్దొళై క్కూకిన్ఱియాకిల్ అవనై నాన్ శెయ్వన కాణే. 8

తేమ్ కని = తీయని పళ్ళను కల, మా పొழில్ =మామిడి తోటలలో, శెమ్ తళిర్ కోతుమ్ = ఎఱ్ఱని చిగుళ్ళను నోటిలో కొఱికే, శిఱు కుయిలే = చిన్న లేత కోయిలా!, శార్ఙమ్ = శార్ఙమనే తన వింటిని, వళైయ వలిక్కుమ్ = వంచి సంధించే బలాన్ని కల, తడ కై = పెద్ద శ్రీహస్తాన్ని కలవాడై, శతురన్ =సకలవిధ సామర్థ్యాన్ని కలవాడైన భగవానుడు, పొరుత్తమ్ ఉడైయవన్ = ప్రణయరీతులలోకూడా సామర్థ్యాన్ని కలవాడు, నాఙ్గళ్ = అతడు, నేను- అనే మేమిద్దరం, ఇరున్దు = కలసి ఉండి, ఎమ్మిల్ ఒట్టియ = మాలో రహస్యంగా చేసికొన్న, కచ్చఙ్గమ్ = సంకేతాన్ని, నానుమ్ అవనుమ్ అఱిన్దుమ్= నేను అతడు- మాకిద్దరకే తెలుసు తప్ప, ఇంకొకరు తెలియరు, అఙ్గు తిరుమాలై = దూరంలో ఉండే శ్రియఃపతిని, ఒళ్ళై విరైన్దు = చాలా శీఘ్రంగా, కూకిన్ఱి ఆకిల్ = (వచ్చేటట్లు) నీవు కూయగల్గినట్లయితే, అవనై = (తరువాత అతడు ఇక్కడకు వచ్చిన

తరువాత) అతని విషయంలో, నాన్ శెయ్వన = నేను చేయ(పెట్ట)బోయే శిక్షలను, కాణ్ = చూడు.

పైఙ్గిళి వణ్ణన్ శిరీతరనెన్బతు ఓర్ పాశత్తకప్పట్టిరున్దేన్,
పొఱ్ఱొళి వణ్డిశైక్కుమ్ పొழில్ వాழ్ కుయిలే! కుటిక్కూడ్డితు నీ కేళ్
శఱ్ఱొడు శక్కరత్తాన్ వర క్కూవుతల్ పొన్వళై కొణ్డు తరుతల్,
ఇఙ్గుళ్ళ కావినిల్ వాழక్కరుతిల్ ఇరణ్డత్తొన్ఱేల్ తిణ్ణమ్ వేణ్డుమ్ 9

పొఱ్ఱ ఒళి వణ్డు = మిక్కిలి మధురమైన శబ్దాన్ని కల తుమ్మెదలు, ఇశైక్కుమ్ పొழில్ = (మధుపానంవల్ల కల్గిన మైకం చేత) రాగాలను పాడే తోటలో, వాழ్ = ఆనందిస్తూ నిరసించే, కుయిలే = ఓ కోయిలా!, ఇదు = నేను చెప్పే దీనిని, నీ కుటి క్కూడ్డు కేళ్ = నీవు పరాకుపడకుండా సావధానంగా విను, నాన్ = నేను, పైఙ్కిళి వణ్ణన్ శిరీతరన్ ఎన్బతు ఓర్ పాశత్తు = పచ్చని చిలుకవంటి వర్ణాన్ని కలవాడైన శ్రియఃపతి అనే ఒక వలలో, అకప్పట్టు ఇరున్దేన్ = చిక్కుకొని పడి ఉన్నాను, ఇఙ్గు ఉళ్ళ కావినిల్ = ఈ తోటలో, వాழ కరుతి యేల్ = నీవు ఉండాలని అనుకుంటే, శఱ్ఱొడు శక్కరత్తాన్ వర క్కూవుతల్ = శ్రీసుదర్శనాన్ని, పాంచజన్యాన్ని కలవాడైన భగవానుడు ఇక్కడకు వచ్చేటట్లు కూయడం, పొన్ వళై కొణ్డు తరుతల్ = (నేను విరహంలో కోల్పోయిన) బంగారు రాజులను తీసికొని వచ్చి ఇవ్వడం (అనే), ఇరణ్డత్తు ఒన్ఱు = ఈ రెండిటిలో దేనినైనా ఒక పనిని, తిణ్ణమ్ వేణ్డుమ్ =నీవు తప్పక చేసి తీరాలి.

అన్ఱలకమళన్దాన్ యుకన్ద అడిమైక్కణ్ అవన్ వలి శెయ్య,
తెన్ఱలుమ్ తిఙ్గళు మూడఱుత్తెన్నై నలియు ముఱైమై యఱియేన్,
ఎన్ఱు మిక్కావిలిరున్దిరున్దు ఎన్నై త్తత్తర్త్తాతే నీయుఙ్గుయిలే!,
ఇన్ఱు నారాయణనై వర క్కూవాయేల్ ఇఙ్గుత్తై నిన్ఱుమ్ తురప్పన్ 10

అన్ఱు = మహాబలి బలవంతంగా స్వర్గాన్ని చేజిక్కించుకున్న ఆ కాలంలో, ఉలకమ్ అళన్దాన్ = ముల్లోకాలను కొలిచినవాడైన భగవానుని విషయంలో, ఉకన్ద = నేను కైంకర్యాన్ని ఆశపడగా, అవన్ = ఆ భగవానుడు, అడిమై క్కణ్ = ఆ కైంకర్యంలో, వలి శెయ్య = వంచనను చేయగా, (అపుడు నేను బాధపడిన సమయంలో), తెన్ఱలుమ్= మలయమారుతం, తిఙ్గళుమ్ = పూర్ణచంద్రుడు, ఎన్నై = నన్ను, ఊడు అఱుత్తు నలియుమ్ ముఱైమై = లోపల బద్దలుచేసి ప్రవేశించి హింసించే రీతిని, అఱియేన్ = ఇదమిత్థంగా తెలియలేని, కుయిలే = ఓ కోకిలా !, నీయుమ్ = (నా క్షేమాన్ని కోరేదానివి అయిన) నీవుకూడా, ఎన్ఱుమ్ = ఏ నాడుకూడా, ఇక్కావిల్ = ఈ ఉద్యానవనంలో,

ఇరున్ద = వదలి పెట్టకుండా ఉండి, ఎన్నై = (ఇంతకుముందే కృశించి ఉన్న) నన్ను, తతర్త్తాతే = హింసించకుండా ఉండు, ఇన్ఱు = ఇపుడు, నారాయణనై వర కూవాయేల్= శ్రీమన్నారాయణుడు ఇక్కడకు వచ్చేటట్లుగా అతనిని నీవు పిలువకపోతే, ఇఱ్ఱైత్తై నిన్ఱుమ్ = ఈ ఉద్యానవనంనుండి, తురప్పన్ = నిన్ను గెంటివేస్తాను. (జాగ్రత్త)

*** విణ్ణుఱ నీణ్డు తావియ మైన్దనై వేల్కణ్ మడన్తై విరుమ్బి,**
క్కణ్ణుఱ ఎన్కడల్వణ్ణనై క్కూవు కరుఙ్గుయిలే! ఎన్ఱ మా॒ఱ్ఱమ్,
పణ్ణురు నాన్మఱైయోర్ పుతువై మన్నన్ పట్టర్పిరాన్ కోతై శొన్న,
నణ్ణుఱు వాశకమాలై వల్లార్ నమో నారాయణాయ వెన్ఱారే. 11

అడివరవు - మన్ను, వెళ్ళై, మాతలి, ఎన్ఱ, మెన్నడై, ఎత్తిశై, పొఙ్గియ, శార్ఙ్గమ్, పైఙ్కిళి, అన్ఱు, విణ్, వారణమ్

అఞ్జామ్ తిరుమొழி ము॒ఱ్ఱిన్ఱు

వేల్ కణ్ = వేలాయుధంవంటి కన్నులను కల్గినది, మడన్తై = స్త్రీత్వానికి తగిన గుణాలను నిండుగా కల్గినది, పణ్ ఉఱు నాల్ మఱైయోర్ పుతువై మన్నన్ పట్టర్ పిరాన్ కోతై = స్వరప్రధానాలైన నాల్గు వేదాలను అధ్యయనం చేసే శ్రీవైష్ణవులు నిత్యవాసం చేసే శ్రీవిల్లిపుత్తూర్‌కు నాథులైన పెరియా॒ళ్వార్ల కుమార్తె అయిన ఆణ్డాళ్, అడి విణ్ ఉఱ నీణ్డు తావియ మైన్దనై = శ్రీచరణం పరమాకాశంవరకు పోయి వ్యాపించేటట్లు దీర్ఘంగా వృద్ధిచెంది లోకాలను వ్యాపించిన బలిమిని కలవాడైన భగవానుని, విరుమ్బి= ఆశపడి, కరుమ్ కుయిలే ఎన్ కడల్ వణ్ణనై కణ్ ఉఱ కూవు ఎన్ఱ మా॒ఱ్ఱమ్ = "ఓ నల్లని కోయిలా! సముద్రంవంటి నల్లని వర్ణాన్ని కలవాడైన నా ప్రియుని నేను సేవించేటట్లుగా నీవు కూయాలి" అని నియమించిన పాశురాలను, శొన్న= అనుగ్రహించిన, నణ్ణుఱు వాశకమ్ మాలై = భోగ్యమైన ఈ శ్రీసూక్తిమాలను, వల్లార్= అధ్యయనం చేయగలవారు, నమో నారాయణాయ ఎన్ఱార్ = భగవానునకు అంతరంగకైంకర్యాన్ని చేయగల్గినవారు అవుతారు.

ఆఱామ్ తిరుమొழி - వారణమాయిరమ్

(గడచిన దశంలో ఆణ్డాళ్ కోకిలను ఉద్దేశించి, "నా ప్రియుని నీవు పిలుచుకొని రావాలి" అని పలు రీతుల్లో వేడినా, ఆ కోకిల ఆ విధంగా చేయలేదు. ఆలస్యం చేయకుండా వెంటనే భగవానుని దర్శించాలనే ఆర్తి ఆణ్డాళ్‌కు బాగా అతిశయించింది.

అయితే, ఆ మనోరథానికి అనుగుణంగా అతనిని దర్శించడానికి ఆమెకు ఏ సౌకర్యం లేకుండా పోయింది. ఆమె ఆశను ఇంకా పెంచాలని భగవానుని ఉద్దేశ్యం అయినందు వల్ల, అందుకోసం అతడుకూడా వేగంగా వచ్చి ఆమెకు దర్శనాన్ని సాక్షాత్తు ప్రసాదించ లేదు. "ఈమెకు, నేను పూర్తిగా నా ముఖం చూపించకుండా ఉంటే ఈమె జీవించి ఉండడం దుర్లభం" అని భావించిన శ్రీకృష్ణుడు కలలో అయినా "ఇక ఈమెకు నా దర్శనాన్ని లభింపజేసి, ఏదో ఒక విధంగా ప్రాణధారణ చేసేటట్లు చేయడం మంచిది" అని నిశ్చయించుకొని, వివాహోత్సవంయొక్క సన్నాహసమయం ప్రారంభంనుండి పాణిగ్రహణ పర్యంతంగా ఉండే వైవాహిక సన్నివేశాలను స్వప్నంలో గోదాదేవికి అనుభవింపజేయగా, ఆమె తన ఈ అనుభవాన్ని తన ప్రాణసఖితో పలికే రీతిలో ఈ దశకం అనుగ్రహింప బడింది.)

కలివిరుత్తమ్ - కల్యాణిరాగం-రూపకతాళం

*** వారణ మాయిరమ్ శూ॒ழ వలమ్ శెయ్తు,**
నారణ నమ్బి నడక్కిన్ఱానెన్ఱెతిర్,
పూరణ పొఙ్కుడమ్ వైత్తు పుఱ మెఙ్గుమ్,
తోరణమ్ నాట్ట క్కనా క్కణ్డేన్ తో॒ழీ! నాన్ 1

తో॒ழీ = నా ప్రాణసఖీ!, నమ్బి = సకలకల్యాణగుణ పూర్ణుడైన, నారణన్ = శ్రీమన్నారాయణుడు, ఆయిరమ్ వారణమ్ శూ॒ழ = వేయి ఏనుగులు చుట్టి రాగా, వలమ్ శెయ్తు నడక్కిన్ఱాన్ ఎన్ఱు = ప్రదక్షిణంగా వేంచేస్తున్నాడు- అని మంగళవాద్య ఘోషలవల్ల నిశ్చయించుకొని, ఎతిర్ = ఎదురుగా, పొన్ పూరణ కుడమ్ వైత్తు = బంగారుతో చేయబడ్డ పూర్ణకుంభాలను పెట్టి, పురమ్ ఎఙ్గుమ్ = నగరంలో అంతటా, తోరణమ్ నాట్ట =తోరణ స్తంభాలు నాటగా (ఈ సన్నివేశాన్ని), నాన్ కనా కణ్డేన్ = నేను స్వప్నంలో దర్శించాను.

నాళై వతువై మణ మెన్ఱు నాళిట్టు,
ప్పాళై కముకు పరిశుడై ప్పన్దల్కీ॒ழ్,
కోళరి మాతవన్ కోవిన్ద నెన్ఱానోర్,
కాళై పుకుత క్కనా క్కణ్డేన్ తో॒ழీ! నాన్ 2

నాళై = రేపటికి, వతువై మణమ్ ఎన్ఱు నాళ్ ఇట్టు = వివాహమహోత్సవం అని ముహూర్తాన్ని నిశ్చయించి, వాళై కముకు పరిశు ఉడై పన్దల్ కీ॒ழ్ = గెలలతో కూడిన

పోకచెట్లు అనే అలంకారాలను కల మండపం కింద, కోళరి మాతవన్ = నరసింహుడని, మాధవుడని, కోవిన్దన్ ఎన్బాన్ ఓర్ కాళై = గోవిందుడని తిరునామాలను కల ఒక యువకుడు, పుకుత = ప్రవేశించగా, తోళీ నాన్ కనా కణ్డేన్ = సఖీ ! నేను స్వప్నంలో దర్శించాను.

ఇన్దిరనుళ్ళిట్ట తేవర్కుళా మెల్లామ్,
వన్దిరున్దు ఎన్నై మకట్పేశి మన్దిరిత్తు,
మన్దిరక్కోడి యుడుత్తి, మణమాలై,
అన్దరి శూట్ట క్కనా క్కణ్డేన్ తోళీ ! నాన్ **3**

ఇన్దిరన్ ఉళ్ళిట్ట తేవర్ కుళామ్ ఎల్లామ్ =ఇంద్రుడు మొదలైన దేవసమూహాలన్నీ, వన్దు ఇరున్దు = (ఈ ప్రదేశంలో) వచ్చి, ఎన్నై మకళ్ పేశి = నన్ను వివాహవధువుగా మాట్లాడి, మన్దిరిత్తు = ఆ తరువాత వియ్యంకులు ఒకరితో ఇంకొకరు చేసికొనవలసిన ఏర్పాట్ల విషయంగా ఆలోచించి, నిశ్చయించి (పిమ్మట), అన్దరి = దుర్గ అనే ఆడపడుచు, మన్దిర క్కోడి ఉడుత్తు = పెళ్ళిచీరను నాకు కట్టి, మణమ్ మాలై శూట్ట = పరిమళం మెండుగా ఉండే పరిణయ పూలమాలను నాకు అలంకరించగా, తోళీ నాన్ కనా కణ్డేన్ = సఖీ! నేను కలలో దర్శించాను.

నాన్*ఱ్*ఱిశై త్తీర్త్తమ్ కొణర్న్దు నని నల్కి,
ప్పార్ప్పన చ్చిట్టర్కళ్ పల్లారెడుత్తేత్తి,
ప్పూప్పుయై కణ్ణి పునితనోడెన్నైయ్,
క్కాప్పు నాణ్ కట్ట క్కనా క్కణ్డేన్ తోళీ! నాన్ **4**

తోళీ! = సఖీ!, పార్ప్పనర్ శిట్టర్కళ్ పల్లార్ = శిష్టులైన పలువురు బ్రాహ్మణులు, నాల్ తిశై = నాల్గు దిక్కులలోఉంటూ, తీర్త్తమ్ = పుణ్య తీర్థాలను, కొణర్న్దు = తీసికొనివచ్చి, నని నల్కి = ఎక్కువగా ఇచ్చి, ఎడుత్తు ఏత్తి = ఉచ్చైఃస్వరంతో మంగళాశాసనాన్ని చేసి, పూ పునై, కణ్ణి పునితనోడు = (పలు రీతుల్లోని) పుష్పాలను కూర్చిన మాలికలను ధరించేవాడై, పరమపావనుడైన శ్రీకృష్ణునితో, ఎన్నైన్నై = నన్ను కలిసి, కాప్పు నాణ్‌కట్ట = కంకణం కట్టగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

కతిరొళి తీపమ్ కలశ ముడనేన్ది,
చ్చతిరిళమజ్జైయర్ తామ్ వన్దెతిర్కొళ్ళ,
మతురైయార్ మన్న నడినిలై తోట్టు, ఎఱుమ్
అతిర పుకుత క్కనా క్కణ్డేన్ తోళీ! నాన్ **5**

తోళీ! = చెలీ!, శతిర్ ఇళ మజ్జైయర్ తామ్ = అందమైన, చిన్న వయస్సులోని కన్యలు, కతిర్ ఒళి తీపమ్ = సూర్యుని కాంతివంటి కాంతిని కల మంగళదీపాన్ని, కలశమ్ = బంగారు కలశాలను, ఉడన్ ఏన్ది = చేతిలో ఎత్తి ధరించి, వన్దు ఎతిర్ కొళ్ళ= ఎదురేగి రాగా, మతురైయార్ మన్నన్ = మధురలో ఉండేవారికి ప్రభువైన శ్రీకృష్ణుడు, అడి నిలై తొట్టు= పాదుకలను ధరించి, ఎఱుమ్ అతిర = భూమి అంతటా అదిరేటట్లు, పుకుత = వేంచేయగా, నేన్ కనా కణ్డేన్ = కలలో నేను దర్శించాను.

మత్తళ ఱ్ఱొట్ట వరి శఙ్కమ్ నిన్*ఱూ*త,
ముత్తుడై త్తామమ్ నిరైతా*ళ్*న్ద పన్దఱ్క్కీ*ళ్*,
మైత్తునన్ నమ్బి మతుశూతన్ వన్దు, ఎన్నై
క్కైత్తలమ్ ప*ఱ్*ఱ క్కనా క్కణ్డేన్ తోళీ! నాన్. **6**

తోళీ = చెలీ !, మత్తళమ్ కొట్ట = మద్దెలను వాయించగా, వరి శఙ్కమ్ నిన్*ఱూ*త= పురులను కల శంఖాలను ఊదగా, మైత్తునన్ నమ్బి = మేనత్తకొడుకు వరుసను కలవాడై, కల్యాణగుణపూర్ణుడైన శ్రీకృష్ణుడు, ముత్తు ఉడై తామమ్ నిరై తా*ళ్*న్ద పన్దల్ కీ*ళ్* వన్దు = ముత్యాలు కల మాలల సమూహాలు వేలాడదీసిన పందిరికింద ఉండి, ఎన్నై కై త్తలమ్ ప*ఱ్*ఱ = నా పాణిని పరిగ్రహించగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో దర్శించాను.

వాయ్ నల్లార్ నల్ల మఱైయోతి మన్దిరత్తాల్,
పాశిలై నాణఱ్ఱుత్తు ప్పరితి వైత్తు,
క్కాయ్శిన మాకళిఱన్నా నెన్ కై ప్ప*ఱ్*ఱి,
త్తీవలమ్ శెయ్య క్కనా క్కణ్డేన్ తోళీ! నాన్ **7**

తోళీ = చెలీ! వాయ్ నల్లార్ = చక్కగా అధ్యయనం చేసిన వైదికులు, నల్ల మఱై ఓతి = గొప్ప వేదవాక్యాలను ఉచ్చరించగా, మన్దిరత్తాల్ = ఆ యా క్రియలకు తగిన మంత్రాలను పురస్కరించుకొని, పాశు ఇలై నాణల్ పడుత్తు = పచ్చదనాన్ని కల ఆకులను కల్గిన పలాశదండాలను పరిస్తరణలుగా అమర్చి, పరితి వైత్తు = సమిత్తులు సమర్పించి, కాయ్ శినమ్ మా కళిఱు అన్నాన్ = మిక్కిలి కోపాన్ని కల మత్తగజంవలె గర్వాన్ని కల్గిన శ్రీకృష్ణుడు, ఎన్ కై ప*ఱ్*ఱి = నా చేతిని పరిగ్రహించి, తీ వలమ్ శెయ్య = అగ్నికి ప్రదక్షిణం చేయగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో దర్శించాను.

ఇమ్మైక్కు మేళేళ్ పిఱవిక్కుమ్ ప*ఱ్*ఱావాన్,
నమ్మై యుడైయవన్ నారాయణన్ నమ్బి,

శెమ్మైయుడైయ తిరుక్కైయాల్ తాళ్ పణ్ణి,
అమ్మి మితిక్క క్కనా క్కణ్డేన్ తోழీ ! నాన్ 8

తోழీ = సఖీ!, ఇమ్మైక్కుమ్ = ఈ జన్మలోను, ఏழ్ ఏழ్ పిఱవిక్కుమ్ = పైన రాబోయే జన్మలు అన్నింటిలోను (ఏడేడు జన్మలలోను), పణ్ణు ఆవాన్ = శరణ్యుడై ఉన్నవాడై, నమ్మై ఉడైయవన్ = మనకు శేషి అయినవాడై, నమ్బి = సకల కల్యాణగుణపూర్ణుడై, నారాయణన్ = నారాయణుడైన శ్రీకృష్ణుడు, శెమ్మై ఉడైయ తిరు కైయాల్ = ఎఱ్ఱని తన శ్రీహస్తంతో, తాళ్ పణ్ణి = (నా) కాలును పట్టుకొని, అమ్మి మితిక్క = అశ్మారోహణాన్ని చేయించగా (సన్నికల్లును తొక్కించగా), నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

వరిశిలై వాణ్ముక త్తెన్నమార్తామ్ వన్దిట్టు,
ఎరి ముకమ్ పారిత్తు ఎన్నై మున్నే నిఱుత్తి,
అరిముక నచ్చుతన్ కైమేల్ ఎన్కై వైత్తు,
పారి ముకన్దట్ట క్కనా క్కణ్డేన్ తోழీ ! నాన్ 9

తోழీ ! = చెలీ !, వరి శిలై వాళ్ ముకమ్ = అందమైన విల్లువంటి కనుబొమలను, కాంతి నిండిన ముఖాన్ని కలవారైన, ఎన్ ఐమార్ తామ్ = నా అన్నలు, వన్దిట్టు = వచ్చి, ఎరి ముకమ్ పారిత్తు = ఆ అగ్నిని చక్కగా ప్రజ్వలింపజేసి, మున్నే ఎన్నై నిఱుత్తి= ఆ అగ్నికి ముందుగా నన్ను నిలిపి, అరి ముకన్ = హిరణ్యుని వధించడంకోసం సింహముఖాన్ని కలవాడై, అవతరించిన, అచ్చుతన్ = శ్రీకృష్ణునియొక్క, కైమేల్ = శ్రీహస్తంపై, ఎన్ కై వైత్తు = నా చేతిని పెట్టి, పారి = లాజలను, ముకన్దు అట్ట = చేతులలో తీసికొని సమర్పించగా, నాన్ కనా కణ్డేన్ = నేను కలలో చూచాను.

కుఙ్కుమ మప్పి క్కుళిర్ శాన్దమ్ మట్టిత్తు,
మఙ్గల వీతి వలమ్ శెయ్తు మణనీర్,
అఙ్గవనోడు ముడన్ శెన్ఱఙ్గునై మేల్,
మఞ్జన మాట్ట క్కనా క్కణ్డేన్ తోழీ ! నాన్ 10

తోழీ ! = చెలీ !, కుఙ్కుమమ్ = కుంకుమపంకాన్ని, అప్పి = ఒంటిలో అంతటా పూసి, కుళిర్ శాన్దమ్ = చల్లని చందనాన్ని, మట్టిత్తు = బాగా ఘనంగా రాసి, ఆనైమేల్= మత్తగజంపై, అవనోడుమ్ ఉడన్ శెన్ఱు = ఆ శ్రీకృష్ణునితో కలసి బయలుదేరి పోయి, మఙ్గలమ్ వీతి = వివాహనిమిత్తం అయిన అలంకారాలు ప్రకాశించే వీథులలో, వలమ్ శెయ్తు = ఊరేగింపుగా వచ్చి, మణమ్ నీర్ = వసంతజలంతో, మఞ్జనమ్ ఆట్ట =

మా ఇద్దఱిని తిరుమంజనాన్ని చేయించినట్లుగా, నాన్ కనా కణ్డేన్ = నేను స్వప్నంలో దర్శించాను.

* ఆయనుక్కాక ఱ్ఱాన్ కణ్డ కనావినై,
వేయర్ పుకழ్ విల్లిపుత్తూర్క్కోన్ కోదై శొల్,
తూయ తమిழ్మాలై యీరైన్దుమ్ వల్లవర్,
వాయు నన్మక్కళై పెఱ్ఱు మకిழ్వరే. 11

అడివరపు - వారణమ్, నాళై, ఇన్దిరన్, నాణ్ణిశై, కతిర్, మత్తళమ్, వాయ్, ఇమ్మై, వరిశిలై, కుఙ్కుమమ్, అయన్, కరుప్పూరమ్

ఆణ్డాళ్ తిరుమొழி ముఱ్ఱిన్ఱు

వేయర్ పుకழ్ = వేయర్ కులంలో కీర్తిని గడించినవారై, విల్లి పుత్తూర్ కోన్ శ్రీవిల్లిపుత్తూర్‌కు నాయకులైన పెరియాழ్వార్ల పుత్రిక అయిన, కోదై = ఆణ్డాళ్, తాన్ ఆయనుక్కు ఆక కణ్డ కనావినై =తనను గోపాలకృష్ణునకు ఇచ్చి పరిణయం జరిపినట్లుగా కలను కన్న రీతినిగూర్చి, శొల్ = అనుగ్రహించిన, తూయ = పరిశుద్ధం అయిన, తమిழ్ మాలై ఈర్ ఐన్దుమ్ = ద్రావిడమాలిక అయిన, ఈ ప్రబంధంలోని పది పాశురాలను, వల్లవర్ = అభ్యసించగల్గినవారు, వాయుమ్ = చక్కని గుణాలను కల్గిన, నల్ మక్కళై పెఱ్ఱు = విలక్షణులు అయిన పుత్రులను పొంది, మకిழ్వర్ = ఆనందిస్తారు.

ఏழాన్దిరుమొழి - కరుప్పూరమ్

(గత దశకంలో వివాహానంతరం మంగళస్నానంవరకు జరిగిన వృత్తాంతాలను అన్నిటినీ కల కన్నట్లుగా చెప్పబడినట్లే, దానికి తర్వాత ఆణ్డాళ్‌కు జరిగిన భగవత్సంశ్లేషం కూడా స్వప్నానుభవంగానే కదా చెప్పాలి. ఆ స్వప్నానుభవంలో శ్రీకృష్ణుని అధరామృతాన్ని ఆస్వాదించగల్గిన గోదాదేవి కళ్ళు తెఱచి లేవగానే, "అయ్యో ! ఇంతటి దివ్యానుభవం కలగా అయిపోయిందే ! నిజంగానే నేను అనుభవించినట్లుగా భావించి ఆనందించానే ! దైవం ఈ విధంగానా నన్ను వంచించింది" అని క్లేశపడింది, నిద్రకూడా పోకుండా కాలక్షేపాన్ని చేసే ఉపాయం ఏమీ తోచక కొంచెం సేపు తల్లడిల్లింది. ఆ సమయంలో శ్రీకృష్ణుని అధరామృతాన్ని నావలెనే నిత్యానుభవంగా పొందగలవారు ఎవరైనా ఉన్నారా ? లేక, అతడు నన్ను వంచించినట్లే అందరినీ వంచిస్తున్నాడా? అని ఆలోచించడం ప్రారంభించింది. అంతలో స్వామి ఎడమ చేతిలో నిత్యవాసాన్ని చేసే శ్రీపాంచజన్యం ఆ అధరామృతాన్ని

నిరంతరం అనుభవించే భాగ్యాన్ని కల్గినది- అని గ్రహించింది. "ఆహా ! ఆ పాంచజన్యం భాగ్యమే భాగ్యం!" అని దానిని పొగడి, దాని పట్ల ఒక పక్క ప్రీతి ప్రకర్ష, ఇంకొక పక్క అసూయాతిశయం కలుగగా, ఆ పాంచజన్యాన్ని మనస్సులో నిరంతరం భావించింది. ఆ భావనాప్రకర్షవల్ల పాంచజన్యం తనకు ఎదురుగా మనసులో సాక్షాత్కరించగా, ఆణ్డాళ్ ఆ పాంచజన్యం తనకు సాక్షాత్తు ఎదురుగానే ఉన్నట్లు తలుస్తూ, సంబోధిస్తూ, "ఓ పాంచజన్యమా! శ్రీకృష్ణుని అధరామృతాన్ని నీవు నిరంతరం అనుభవిస్తున్నావు కదా ! ఆ అధరంయొక్క పరిమళం, ఆ అధరామృతం భోగ్యత ఏ విధంగా ఉంటాయి ? కొంచెం మాకు వివరించి చెప్పు. కనీసం చెవులతో విని అయినా ఆనందిస్తాము" అని గోదాదేవి ప్రశ్నించడం, ఆ శంఖంయొక్క అదృష్టవిశేషాన్ని నిస్సమాభ్యధికంగా కీర్తించి పల్కడం- ఈ దశకంలోని ప్రమేయం.

పెరుమాళ్ (శ్రీరాముని) కంటే ఆణ్డాళ్‌యొక్క భాగ్యం గొప్పది అని చెప్పాలి. ఎందుకు? అని అంటే, శ్రీరాముడు సీతాదేవిని విడచి క్లేశపడే సమయంలో ఆ సీతాదేవి లంకలో చూచి వచ్చిన ఒక వానరాన్ని (హనుమంతుని) చూచి **"కథ మూరూ కథం బాహూ"** అని అంటూ ఆమె ఊరు సౌందర్యాన్నిగూర్చి, బాహ్యసౌందర్యాన్నిగూర్చి ప్రశ్నించాడు. ఈ ఆణ్డాళ్ ఆ విధంగా ఒక వానరాన్ని చూచి అడుగవలసిన అక్కర లేకుండా, ఎల్లప్పుడు స్వామి శ్రీకరాన్ని ఒక్షణం అయినా విడువకుండా ఉంటూ నిత్యానుభవాన్ని పొందే భాగ్యాన్ని కల్గిన పాంచజన్యాన్ని చూచి ప్రశ్నించే భాగ్య వైలక్షణ్యాన్ని కల్గినది కదా ! సహాయంగా ఉండడానికి సంబంధం కలవారు దొరకడం కూడా విశేషమేకదా!)

కలివిరుత్తం - వరాళిరాగం- రూపకతాళం

*** కరుప్పూరమ్ నాఱుమో? కమలప్పూ నాఱుమో?,**
తిరుప్పవళచ్చెవ్వాయ్‌తాన్ తిత్తిత్తిరుక్కుమో,
మరుప్పొశిత్త మాతవన్తన్ వాయ్‌చ్చువైయుమ్ నా*ఱ్ఱ*ముమ్,
విరుప్పు*ఱ్ఱు* క్కేట్కిన్ఱేన్ శొల్లాழி వెణ్ శఙ్గే ! 1

ఆழி వెణ్ శఙ్గే = గంభీరమై, (లోతును కల్గినదై), తెల్లగా ఉండే ఓ పాంచజన్యమా!, మరుప్పు ఒశిత్త మాతవన్‌తన్ = కువలయాపీడం అనే ఏనుగుయొక్క దంతాలను విఱిచిన శ్రీకృష్ణుని, వాయ్ = అధరంయొక్క, శువై = భోగ్యతను (రసాన్ని), నా*ఱ్ఱ*ముమ్= పరిమళాన్నిగూర్చి, విరుప్పు*ఱ్ఱు*= ఆశతో, కేట్కిన్ఱేన్ = అడుగు తున్నాను, తిరు పవళమ్ శెమ్ వాయ్ తాన్ = ఆ భగవానుని అందమైన, పగడంవలె ఎఱ్ఱని అధరం, కరుప్పూరమ్ = పచ్చకర్పూరంవలె, నాఱుమో = పరిమళిస్తుందా? (లేక), కమలమ్ పూ = తామరపూవువలె, నాఱుమో = పరిమళిస్తుందా ?, తిత్తిత్తిరుక్కుమో= తీయని రసాన్ని కల్గి ఉంటుందా?, శొల్ = ఏవిధంగా ఉంటుందో నాకు చెప్పు.

కడలిల్ పిఱన్దు కరుతాతు, పఞ్జశనన్
ఉడలిల్ వళర్న్దు పోయ్ ఊழியాన్ కైత్తల-
త్తిడరిల్, కుడి యేఱి త్తీయ వశురర్
నడలై ప్పడ ముழఙ్గుమ్ తో*ఱ్ఱ*త్తాయ్ నల్ఱఙ్గే ! 2

నల్ శఙ్గే = అందమైన ఓ పాంచజన్యమా!, (నీవు) కడలిల్ = సముద్రంలో, పిఱన్దు = పుట్టి, (అక్కడనుండి), పఞ్జశనన్ ఉడలిల్ పోయ్ వళర్న్దు = పంచజనుడనే అసురుని శరీరంలోకిపోయి పెరిగి, కరుతాతు = (ఈవిధంగా జన్మించిన చోట, పెరిగిన చోటకూడా నిలువకుండా), ఊழியాన్ = భగవానునియొక్క, కై తలమ్ తిడరిల్ = కరతలం అనే ఉన్నతమైన స్థానంలో, కుడి ఏఱి = నివాసంగా ప్రవేశించి, తీయ అశురర్ = క్రూరులైన అసురులు, నడలై పడ = క్లేశపడేటట్లుగా, ముழఙ్గుమ్ తో*ఱ్ఱ*త్తాయ్= ధ్వనించేటట్లుగా ఉండే మహిమను కల్గిన దానవై ఉన్నావు. (నీ మహిమ సామాన్యమా!)

తడవరైయిన్మీతే శరఱ్కాల శన్దిరన్,
ఇడైయువావిల్ వన్దెழున్దాలే పోల్, నీయుమ్
వడమతురైయార్ మన్నన్ వాశుతేవన్ కైయిల్,
కుడి యేఱి వీ*ఱ్ఱి*రున్దాయ్ కోల ప్పెరుమ్ శఙ్గే! 3

కోలమ్ పెరు శఙ్గే = అందమైన ఓ శంఖమా!, శరఱ్కాలమ్ శన్దిరన్ = శరత్కాలంలోని చంద్రుడు, ఉవా ఇడైయిల్ = పౌర్ణమినాడు, తడ వరైయిన్ మీతు వన్దు ఎழున్దాలే పోల్ = గొప్ప ఉదయగిరి పైకి వచ్చి ఉదయించినట్లు, నీయుమ్ = నీవుకూడా, వడ మతురైయార్ మన్నన్ వాశుతేవన్ కై మేల్ = ఉత్తరదిక్కులోని మధురానగరానికి ప్రభువైన శ్రీకృష్ణుని శ్రీకరంలో, కుడి ఏఱి = నివాసంగా అధిరోహించి, వీ*ఱ్ఱి*రున్దాయ్= నీ గౌరవం అంతా తెలిసేటట్లుగా ఉన్నావు.

శన్దిరమణ్డలమ్పోల్ తామోతరన్ కైయిల్,
అన్దర మొట్టిన్ఱి యేఱి యవన్ శెవియిల్,
మన్దిరఙ్గొళ్వాయే పోలుమ్ వలమ్బురియే!,
ఇన్దిరను మున్నోడు శెల్వత్తు క్కేలానే 4

వలమ్ పురియే = ఓ దక్షిణావర్తశంఖమా!, తామోతరన్ కైయిల్ = శ్రీకృష్ణుని శ్రీహస్తంలో, శన్దిర మణ్డలమ్ పోల్ = చంద్రమండలం వలె, అన్దరమ్ ఒట్టు ఇన్ఱి ఏఱి =

ఎడతెగకుండా ఉంటూ, అవన్ శెవియిల్ = అతని చెవిలో, మన్దిరమ్ కొళ్వాయ్ పోలుమ్= ఏదో ఒక రహస్యాన్ని మాటలాడుతున్నట్లున్నావు, ఇన్దిరనుమ్ = (సంపదలో సాటి లేనివాడని పేరు పొందిన) ఇంద్రుడుకూడా, శెల్వత్తుక్కు = ఐశ్వర్యం విషయంలో, ఉన్నోడు ఏలాన్ = నీతో సరితూగడు.

ఉన్నోడుడనే ఒరు కడలిల్ వాళ్వారై,
ఇన్నా రినైయారెన్ఱు ఎణ్ణువారిల్లై కాణ్!,
మన్నాకి నిన్ఱ మతుశూతన్ వాయముతమ్,
పన్నాళు ముణ్గిన్ఱాయ్ పాఞ్ఞశన్నియమే! 5

పాఞ్ఞశన్నియమే = ఓ పాంచజన్యమా !, ఒరు కడలిల్ = ఒకే సముద్రంలో, ఉన్నోడు ఉడనే = నీతోపాటుగా, వాళ్వారై = పుట్టిన ఇంకా పలువురిని, ఇన్నార్ ఇనైయార్ ఎన్ఱు ఎణ్ణువార్ ఇల్లై కాణ్ = ఒక పదార్థంగాకూడా లెక్కించేవారు లేరుసుమా!, (నీవు ఒక్కడవుమాత్రం), మన్ ఆకి నిన్ఱ = సర్వస్వామి అయిన, మతుశూదన్ = శ్రీకృష్ణునియొక్క, వాయ్ అముదమ్ = అధరామృతాన్ని, పల్ నాళుమ్= పలు దినాలుగా, ఉణ్గిన్ఱాయ్ = ఆస్వాదిస్తున్నావు (అందువల్ల నీవే భాగ్యశాలివి).

పోయ్ తీర్త్తమాడాతే నిన్ఱ పుణర్మరుతమ్,
శాయ్త్తీర్త్తాన్ కైత్తలత్తే యేఱి క్కుడికొణ్డు,
శేయ్తీర్త్తమాయ్ నిన్ఱ శెఙ్గణ్మాల్ తన్నుడైయ,
వాయ్ తీర్త్తమ్ పాయ్న్దాడవల్లాయ్ వలమ్ పురియే ! 6

వలమ్ పురియే = ఓ దక్షిణావర్తశంఖమా !, పోయ్ = చాలా దూరం నడచిపోయి, తీర్త్తమ్ = గంగ మొదలైన పుణ్యతీర్థాలలో, ఆడాతే = స్నానం చేయడం అనే కష్టాలు పడవలసిన అవసరం లేకుండా, నిన్ఱ = నారదశాపంవల్ల చెట్టుగా నిలచి ఉండే, పుణర్ మరుతమ్ = జంట మద్దిచెట్లను, శాయ్న్దు ఈర్న్దాన్ = విఱిచి పడదోసిన శ్రీకృష్ణుని, కైత్తలత్తు ఏఱి = శ్రీహస్తాన్ని అధిరోహించి, కుడి కొణ్డు = అక్కడ నిత్యవాసం చేస్తూ, శేయ్ తీర్త్తమ్ ఆయ్ నిన్ఱ = లోకోత్తరమైన తీర్థం అయిన, శెమ్ కణ్ మాల్ తన్నుడైయ= పుండరీకాక్షుడైన శ్రీకృష్ణుని, వాయ్ తీర్త్తమ్ పాయ్న్దు = నోటిలో ఉండే తీర్థంలో, పాయ్న్దు = స్నానం చేసి, ఆడ వల్లాయ్ = నీరాడే భాగ్యాన్ని పొందావు.

శెఙ్గమల నాణ్మలర్మేల్ తేనుకరు మన్నమ్బోల్,
శెఙ్గట్కరుమేని వాశుతేవనుడైయ,

అఙ్గైత్తల మేఱి అన్నవశమ్ శెయ్యుమ్,
శఙ్గరైయా! ఉన్ శెల్వమ్ శాల అళగియతే. 7

నాళ్ = అపుడే వికసించిన, శెమ్ కమలమ్ మలర్ మేల్ = ఎఱ్ఱని తామరపూవుపై ఉంటూ, తేన్ = తేనెను, నుకరుమ్ = ఆస్వాదిస్తున్న, అన్నమ్ పోల్ = హంసవలె, శెమ్ కణ్ కరు మేని వాశుతేవనుడైయ = ఎఱ్ఱని కన్నులను, నల్లని తిరుమేనిని కల శ్రీకృష్ణుని, అమ్ కై త్తలమ్ ఏఱి = అందమైన శ్రీహస్తంపై, అధిరోహించి, అన్నవశమ్ శెయ్యుమ్ = నిద్రిస్తున్న, శఙ్గు అరైయా = శంఖాల్లో గొప్ప శంఖం అయిన ఓ పాంచజన్యమా !, ఉన్ శెల్వమ్ = నీ సంపద, శాల = చాలా, అళగియతు = గొప్పది.

ఉణ్బతు శొల్లిల్ ఉలకళన్దాన్ వాయముతమ్,
కణ్పడై కొళ్ళిల్ కడల్వణ్ణన్ కైత్తలత్తే,
పెణ్పడైయా రున్మేల్ పెరుమ్ పూశల్ శాఱ్ఱుకిన్ఱార్,
పణ్బల శెయ్కిన్ఱాయ్ పాఞ్ఞశన్నియమే! 8

పాఞ్ఞశన్నియమే = పాంచజన్యశంఖమా!, ఉణ్బతు శొల్లిల్ = నీవు భుజించేది ఏది అంటే, ఉలకు అళన్దాన్ వాయ్ అముతమ్ = లోకాలను కొలిచినవాడైన స్వామియొక్క నోటిలో ఉండే అమృతాన్ని, కణ్ పడై శొల్లి = నీవు ఎక్కడ ఉంటూ గ్రహిస్తున్నావు అని అంటే, కడల్ వణ్ణన్ కైత్తలత్తే = సముద్రంవంటి వర్ణాన్ని కల ఆ భగవానుని శ్రీహస్తంలోనే, (ఈవిధంగా నీకు అన్నం, నిద్రకూడా అక్కడే ఉన్నందువల్ల), పెణ్ పడైయార్ = ఆడపిల్లను కలవారు అందఱు, ఉన్ మేల్ = నీవిషయంగా, పెరుమ్ పూశల్ శాఱ్ఱు కిన్ఱార్ = గొప్ప గొడవను చేస్తున్నారు. (మా జీవనాన్ని, ఇతడే కొల్లగొడుతున్నాడని గగ్గోలు పెడుతున్నారు). పణ్బ అల శెయ్కిన్ఱాయ్ = (ఈవిధంగా వీరు దుఃఖపడేటట్లు) అన్యాయం అయిన కార్యాన్ని చేస్తున్నావు (నీకిది తగినది కాదు).

పతినాఱాయిరవర్ తేవిమార్ పార్త్తిరుప్ప,
మతు వాయిల్ కొణ్డాట్పోల్ మాతవన్ తన్ వాయముతమ్,
పాతువాక ఉణ్బతనై ప్పుక్కు నీ యుణ్డక్కాల్,
శితైయారో ? ఉన్నోడు శెల్వ పెరుమ్ శఙ్గే ! 9

పెరు శెల్వమ్ శఙ్గే = గొప్ప సంపదను కల ఓ శంఖమా !, పది నాఱుమ్ ఆయిరవర్ తేవిమార్ = పదహారువేల మంది భార్యలు, పార్త్తు ఇరుప్ప = (శ్రీకృష్ణుని అధరామృతాన్ని మేముపానం చేయాలని ఆశపడి) ఎదురు చూస్తూ ఉండగా, పొతు ఆక ఉణ్బతనై మాతవన్ తన్ వాయ్ అముతత్తై = భగత్సంబంధులందఱు సాధారణంగా భుజించదగిన

ఆ భగవానుని అధరామృతాన్ని, నీ పుక్కు = నీవు ఒక్కడవే ఆక్రమించి, మతు వాయిల్ కొణ్డాట్పోల్ ఉణ్డక్కాల్ = తేనెను భుజించినట్లుగా భుజిస్తే, ఉన్నోడు శితైయారో= మిగిలిన వారు నీతో విభేదించరా?

* పాఞ్జశన్నియత్తై ప్పల్పనాపనోడుమ్,
వాయ్న్ద పెరుమ్ శుత్తిర మాక్కియ వొణ్ పుతువై,
ఏయ్న్ద పుకళ్ పట్టర్పిరాన్ కోదై తమిళ్ ఈరైన్దుమ్,
ఆయ్న్దేత్తవల్లా రవరు మణుక్కరే. 10

అడివరవు - కరుప్పూరమ్, కడల్, తడవరై, శన్దిరనుమ్, ఉన్నోడు, పోయ్,
చ్చెఙ్గమలమ్, ఉణ్బతు, పదినాఱు, పాఞ్జ, విణ్
ఏళ్ తిరుమొళి ముత్తిత్తిరుప్

పాఞ్జశన్నియత్తై = పాంచజన్యశంఖాన్ని, పల్పనాపనోడుమ్ = భగవానునితో, వాయ్న్ద పెరు శుత్తిరమ్ అక్కియ = ప్రాప్తం అయిన గొప్ప సంబంధాన్ని కల్గినదిగా పల్కిన, వణ్ పుతువై = అందమైన శ్రీవిల్లిపుత్తూర్‌లో అవతరించిన, ఏయ్న్ద పుకళ్ = పూర్ణమైన కీర్తిని కల్గిన, పట్టర్ పిరాన్ కోదై = పెరియాళ్వార్ల కుమార్తె అయిన ఆణ్డాళ్ అనుగ్రహించిన, తమిళ్ ఈర్ ఐన్దుమ్ = ఈ ద్రావిడ పాశురాలు పదింటిని. ఆయ్న్దు= అనుసంధించి, ఏత్తవల్లార్ = (దీనిని పురస్కరించుకొని భగవానుని) స్తుతించగల్గినవారు, అణుక్కర్ = పాంచజన్యంవలె అంతరంగసేవకులై విలసిల్లుతారు.

ఎట్టామ్ తిరుమొళి - విణ్ణిలమేలాప్పు

(గత దశకంలో ఆణ్డాళ్ పాంచజన్యంతో సల్లాపిస్తూ ఒక విధంగా కాలక్షేపాన్ని చేశారు. ఈమె ఎంతగా మాటలాడినా పాంచజన్యంమాత్రం ఒక్కమాటకూడా మాటలాడలేదు. **"బోధయంతః పరస్పరమ్"** అనే రీతిలోని అనుభవాన్ని పాంచజన్యం వల్ల పొంద లేకపోయింది. ఆర్తి అతిశయించి, సహించలేని దశకు చేరుకొన్నది. అపుడు కాలాన్ని చూస్తే వర్షాకాలం. ఆకాశంలో మేఘంలో మెరుస్తూ, గర్జిస్తూ కన్పించాయి. పూర్వం భగవానుడు సంశ్లేషానంతరం విశ్లేషించినపుడు తిరిగి వచ్చే సమయాన్నిగూర్చి ప్రస్తావించేటపుడు, "వర్షాకాలంనాటికి తప్పకుండా తిరిగి వస్తాను"-అని అతడు అన్నమాట ఆమెకు స్మరణకు వచ్చింది. ఆ విధంగానే అతడుకూడా ఆ మేఘాలతో వచ్చి ఉండవచ్చునని తలచింది. ఓ మేఘమాలికలారా ! భగవానుడు కూడా మీతో వచ్చాడా! భగవానుడుకూడా మీతో వచ్చాడా?- అని వాటిని ప్రశ్నించింది. కాని అవి ఏ బదులు

పలుకలేదు. ఆ భగవానుడూ కనపడలేదు. అందువల్ల మేఘాలను ఉద్దేశించి - "మీరు నా దశను ఆ స్వామి సమీపానికి పోయి తెలియజేయాలి"- అని అంటూ వాటిని ప్రార్థించింది. ఈ విధంగా గోదాదేవి స్వామి సమీపానికి మేఘసందేశాన్ని పంపే రీతిలో ఈదశకం అనుగ్రహింపబడింది.)

కలివిరుత్తమ్ - ధ్వజావంతిరాగం- ఆదితాళం

* విణ్ణిలమేలాప్పు విరిత్తాట్పోల్ మేకఙ్గళ్,
తెణ్ణీర్ పాయ్ వేఙ్కడత్తిన్ తిరుమాలుమ్ పోన్దానే,
కణ్ణీర్కళ్ ములైక్కువట్టిల్ తుళి శోర చ్చోర్వేనై,
పెణ్ణీరైమై యిడఙ్కిక్కు మితు తమక్కోర్ పెరుమైయే 1

విణ్ = ఆకాశంలో అంతటా, నీలమ్ మేలాప్పు విరిత్తాట్పోల్ = నల్లని వర్ణంలోని మేలుకట్టును పఱిచినట్లుగా ఉండే, మేకఙ్గళ్ = మేఘాలలారా !, తెళ్ నీర్ పాయ్ = స్వచ్ఛమైన తీర్థం ప్రవహించే చోటు అయిన, వేఙ్కడత్తు = శ్రీవేంకటాద్రిలో వేంచేసి ఉండే, ఎన్ తిరుమాలుమ్ = శ్రియఃపతి అయిన నా స్వామి, పోన్దానే = మీతో పాటువచ్చాడా?, ములై కువట్టిల్ = స్తనాగ్రాలలో, కణ్ నీర్ కళ్ తుళి శోర = కన్నీళ్ళు ప్రవహించగా, శోర్వేనై = దుఃఖపడే నాయొక్క, పెణ్ నీర్మై ఈడు అఙ్గిక్కు మితు = స్త్రీత్వాన్ని రూపుమాపే ఇది, తమక్కు= వారికి (స్వామికి), ఓర్ పెరుమైయే = ఒక గొప్పతనమా ! (చెప్పండి).

మాముత్త నిది శొరియుమ్ మాముకిల్కాళ్! వేఙ్కడత్తు,
చ్చామత్తి నిఱఙ్గొణ్ణ తాళాళన్ వార్తై యెన్నే!,
కామత్తీ యుళ్ పుకున్దు కతువప్పట్టు, ఇడైక్కఙ్గుల్
ఏమత్తోర్ తెట్టలుక్కు ఇఙ్గు ఇలక్కాయ్ నా నిరుప్పేనే. 2

మా ముత్తమ్ నిది శొరియుమ్ = గొప్ప ముత్యాలను, బంగారాన్ని గ్రహించి వర్షించే, మా ముకిల్కాళ్ = కాలమేఘాలలారా!, వేఙ్కడత్తు = తిరుమలలో వేంచేసి ఉండే, శామత్తిన్ నిఱమ్ కొణ్ణ = నీల వర్ణాన్ని కల, తాళాళన్ = భగవానుని, వార్తై ఎన్నే = సంగతి ఏదైనా ఉన్నదా? (చెప్పండి), కామమ్ తీ = కామాగ్ని, ఉళ్ పుకున్దు = లోపల ప్రవేశించి, కతువ ప్పట్టు= దహించగా దానివల్ల బాధపడి, కఙ్గుల్ = రాత్రిలో, ఇడై ఏమత్తు = జాముమధ్యలో, ఓర్ తెట్టలుక్కు = ఒక అద్వితీయ మలయమారుతానికి, వాన్ ఇలక్కు ఆయ్ = నేను లక్ష్యభూతురాలనై, ఇఙ్గు ఇరుప్పేనే = ఇక్కడ ఉండనా!

ఒళి వణ్ణమ్ వళైశిలై ఉఱుక్కత్తోడివై యెల్లామ్,
ఎళిమైయా లిట్టెన్నై ఈడழிయ ప్పోయినవాల్,
కుళిరరువి వేఙ్గడత్తు ఎన్ కోవిన్దన్ కుణమ్బాడి,
అళియత్త మేకఙ్గాళ్ ! ఆవి కాత్తిరుప్పేనే. 3

అళియత్త మేకఙ్గాళ్ = దయ చూపతగిన ఓ మేఘములలారా !, ఒళి = దేహంలోని కాంతి, వణ్ణమ్ =రంగు, వళై = వలయాలు(గాజులు), శిలై = మనస్సు, ఉఱుక్కత్తోడు ఇవై ఎల్లామ్ = నిద్ర -అనే ఇవి అన్నీ, ఎళిమైయాల్ = నా దైన్యమే కారణంగా, ఎన్నై ఇట్టు = నన్ను ఉపేక్షించి, ఈడు అழிయ =నా సంపద అంతా పోయేటట్లు, పోయిన= తొలగిపోయాయి, ఆల్ =అయ్యో !, కుళిర్ అరువి = చల్లని కొండవాగులను కల, వేఙ్గడత్తు = తిరుమలలో వేంచేసి ఉండే, ఎన్ కోవిన్దన్ =నా శ్రీకృష్ణునియొక్క, కుణమ్= కల్యాణగుణాలను, పాడి =నోరార పాడి కీర్తిస్తూ, (ఆ పాటే ధారకంగా), ఆవి = ప్రాణాన్ని, కాత్తిరుప్పేనే = రక్షించుకోవడం నాకు సాధ్యమా !

మిన్నాక త్తెழுకిన్ఱ మేకఙ్గాళ్, వేఙ్గడత్తు
త్తన్నాక త్తిరుమఱ్ఱై తఙ్గియ శీర్ మార్వర్క్కు,
ఎన్నాకత్తిళఙ్గొఱ్ఱై విరుమ్బి త్తామ్ నాళ్తోఱుమ్,
ప్పొన్నాకమ్ పుల్కుతఱ్ఱుక్కు ఎన్ పురివుడైమై శెప్పుమినే. 4

ఆకత్తు మిన్ ఎழுకిన్ఱ = శరీరంలో మెఱుపులు మెఱిసే, మేకఙ్గాళ్ = ఓ మేఘాల లారా!, ఎన్ ఆకత్తు = నా వక్షఃస్థలంలో ఉండే, ఇళమ్ కొఱ్ఱై = లేలేత స్తనాలను, తామ్ విరుమ్బి = ఆ భగవానుడు ఆశపడి, పొన్ ఆకమ్ పుల్కుతఱ్ఱుక్కు = అందమైన తమ వక్షఃస్థలంలో ఆలింగనం చేసికోవాలనే విషయంలో, నాళ్ తోఱుమ్ = నిత్యం, ఎన్ పురి ఉడైమై = నాకు ఆశ కల్గి ఉండే రీతిని, వేఙ్గడత్తు =తిరుమలలో, తన్ ఆకమ్ = తన తిరుమేనిలో, తిరు మఱ్ఱై తఙ్గియ శీర్ మార్వర్క్కు = పిరాట్టి వేంచేసి ఉండే వక్షఃస్థలాన్ని కల్గిన భగవానునకు, శెప్పుమిన్ = చెప్పండి.

వాన్ కొణ్డు కిళర్న్దెழுన్ద మాముకిల్కాళ్, వేఙ్గడత్తు
త్తేన్ కొణ్డు మలర్ శితఱు త్తిరణ్డేఱి ప్పాழிవీర్కాళ్,
ఊన్కొణ్డ వళ్ళుకిరాల్ ఇరణియనై యుడలిడన్దాన్,
తాన్కొణ్డ శరివళైకళ్ తరుమాకిల్ శాన్ఱుమినే. 5

వేఙ్గడత్తు = తిరుమలలో, తేన్ కొణ్డ మలర్ శితఱు = తేనె నిండుగా ఉండే పుష్పాలు చింది పడేటట్లుగా, తిరణ్డు ఏఱి పాழிవీర్ కాళ్ = గుంపులు గుంపులుగా

ఆకాశంలోకి వచ్చి, వర్షాన్ని కురిసేవిగాను, వాన్ కొణ్డు కిళర్న్దు ఎழுన్ద = ఆకాశాన్ని కబళీకరించి, ఉన్నతంగా వృద్ధి చెందినవిగాను ఉండే, మా ముకిల్కాళ్ = కాలమేఘాల లారా!, ఊన్ కొణ్డ వళ్ ఉకిరాల్ = బలాన్ని కల్గినవై, పదునుగా ఉండే నఖాలతో, ఇరణియనై ఉడల్ ఇడన్దాన్ తాన్ =హిరణ్యకశిపుని శరీరాన్ని బ్రద్దలు చేసిన స్వామి, కొణ్డ = నా దగ్గరనుండి కొల్లగొట్టుకొనిపోయిన, శరి వళైకళ్ = చేతి గాజులను, తరుమ్ ఆకిల్ = తిరిగి ఇచ్చేటట్లయితే, శాన్ఱుమిన్ = నా అవస్థను స్వామికి తెలుపండి.

శలఙ్గొణ్డు కిళర్న్దెழுన్ద తణ్ముకిల్కాళ్!, మావలియై
నిలఙ్గొణ్డాన్ వేఙ్గడత్తే నిరన్దేఱి ప్పాழிవీర్కాళ్,
ఉలఙ్గుణ్డ విళఙ్గనిపోల్ ఉళ్ మెలియ ప్పుకున్ఱు, ఎన్నై
నలఙ్గొణ్డ నారణర్క్కు ఎన్ నడలైనోయ్ శెప్పుమినే 6

శలమ్ కొణ్డు = చల్లని గ్రహిస్తూ, కిళర్న్దు ఎழுన్ద = పైకి ఎగసి, వెలుగుతున్న, తణ్ ముకిల్కాళ్ = చల్లని మేఘాలలారా !, మా వలియై = మహాబలిదగ్గరనుండి, నిలమ్ కొణ్డాన్ వేఙ్గడత్తు= భూమిని (మూడడుగుల నేలను) స్వాధీనం చేసికొన్న మా స్వామి వేంచేసి ఉండే వేంకటాచలంలో, నిరన్దు = వ్యాపించి, ఏఱి = ఆకాశం పైకి ఎగిరి, పాழிవీర్కాళ్ = వర్షించే మేఘాలలారా ! (నేను), ఉలఙ్గు ఉణ్డ = పెద్ద పెద్ద దోమలు భుజించిన, విళఙ్గనిపోల్ ఉళ్ మెలియ = వెలపండువలె లోపలే కృశించేటట్లు, పుకున్ఱు = నాలోపల ప్రవేశించి, ఎన్నై = నాయొక్క, నలమ్ కొణ్డ = పూర్తిని (గుణపూర్తి, సౌందర్యపూర్తి, తేజఃపూర్తి మొదలైనవానిని) పరిగ్రహించిన, నారణర్క్కు = నారాయణునకు, ఎన్ నడలై నోయ్ = నానడకలోని బాధను (నిలచి, కూర్చుండి, పరుండి, తిరిగిపడే బాధను) శెప్పుమిన్ = చెప్పండి.

శఙ్గమాకడల్ కడైన్దాన్ తణ్ ముకిల్కాళ్!, వేఙ్గడత్తు
చ్చెఙ్గణ్మాల్ శేవడిక్కీழ் అడివీழ్చ్చి విణ్ణప్పమ్,
కొఞ్జిమేల్ కుఞ్చుమత్తిన్ కుழலుబ్బழிయ ప్పుకున్ఱు, ఒరునాళ్
తఞ్చుమేల్ ఎన్నావి తఞ్చు మెన్ఱురైయారే. 7

శఙ్గమ్ = శంఖాలను కల్గినది, మా = విస్తృతిని, గొప్పతనాన్ని కల్గినది అయిన, కడలై = సముద్రాన్ని, కడైన్దాన్ = చిలికిన స్వామి వేంచేసి ఉండే, వేఙ్గడత్తు = తిరుమలలో సంచరించే, తణ్ ముకిల్కాళ్ = చల్లని మేఘాలలారా !, శెమ్ కణ్ మాల్ = పుండరీకాక్షుడైన ఆ స్వామియొక్క, శే అడి కీழ్ = ఎఱ్ఱని శ్రీచరణాల మ్రోల, అడి వీழ్చ్చి = దాసురాలి యొక్క, విణ్ణప్పమ్ = విజ్ఞాపనం, (ఏదంటే), కొఞ్జిమేల్ = నా స్తనాలపై పూయబడ్డ,

కుఙ్కుమత్తిన్ కుழమ్బు = కుంకుమపంకం, అళియ =పూర్తిగా చెఱిగి పోయేటట్లుగా, ఒరు నాళ్ = ఒకనాడు, పుకున్ద తఙ్గుమ్ ఏల్ = అతడు వచ్చి సంశ్లేషించినట్లయితే, (అపుడు మాత్రమే), ఎన్ ఆవి తఙ్గుమ్ ఎన్ఱు = నా ప్రాణాలు నిలుస్తాయి- అని, ఉరైయీర్ = నా ఈ విజ్ఞాపనను ఆ స్వామివద్ద చెప్పండి.

కార్కాలత్తెழుకిన్ఱ కార్ ముకిల్కాళ్!, వేఙ్గడత్తు
ప్పోర్కాలత్తెழున్దరుళి ప్పొరుతవనార్ పేర్ శొల్లి,
నీర్కాలత్తెరుక్కిల్ అమ్ పழవిలైపోల్ వీழ్వేనై,
వార్కాలత్తొరునాళ్ తమ్ వాశకమ్ తన్దరుళారే. 8

కార్ కాలత్తు =వర్షాకాలంలో, వేఙ్గడత్తు ఎழుకిన్ఱ =తిరుమలలోకి వచ్చి కన్పించే, కార్ ముకిల్కాళ్ = కాలమేఘాలలారా!, పోర్ కాలత్తు = యుద్ధసమయంలో, ఎழున్దరుళి= యుద్ధరంగానికి వచ్చి, పొరుదవనార్ = యుద్ధం చేసి, విజయాన్ని పొందిన శ్రీరాముని, పేర్ = తిరునామాలను, శొల్లి =సంకీర్తనం చేసి, నీర్ కాలత్తు ఎరుక్కిల్ అమ్ పల ఇవై పోల్ వీழ్ వేనై = వర్షాకాలంలో జిల్లేడు ఆకులు పట్టువీడి రాలి కిందపడేటట్లుగా రాలిపడుతున్న నాకు, వార్ కాలత్తు ఒరు నాళ్ = సమీపంలో రాబోయే కాలంలో ఒకనాడైనా, తమ్ వాశకమ్ తన్దరుళారే = తమ సూక్తిని అనుగ్రహిస్తారా !

మతయానై పోలెழున్ద మాముకిల్కాళ్!, వేఙ్గడత్తై
ప్పతియాక వాழ్వీర్కాళ్! పామ్బణైయాన్ వార్త్తై యెన్నే!,
కతి యెన్ఱుమ్ తానావాన్ కరుతాతు, ఓర్ పెణ్కొడియై
వతై శెయ్తా నెన్ఱుమ్ శొల్ వైయకత్తార్ మతియారే. 9

వేఙ్గడత్తు = వేంకటాచలాన్ని, పతి ఆక = నివాసస్థానంగా చేసికొని వాழ్వీర్కాళ్= నివసించే, మతమ్ యానై పోల్ ఎழున్ద = మత్తగజంవలె గర్వించి పైకి వచ్చే వాటివలె ఉండే, మా ముకిల్కాళ్ = కాలమేఘాలలారా!, పామ్బు అణైయాన్ = శేషశాయి అయిన భగవానునియొక్క, వార్త్తై = వార్త (మాట), ఎన్నే = ఈ విధంగా అసత్యమైపోయిందే!, తాన్ = ఆ స్వామి, ఎన్ఱుమ్ = ఎల్లప్పుడు, కతి ఆవాన్ = ఆశ్రితులకు రక్షకుడై ఉంటూ, కరుతాతు = ఆ స్వభావాన్ని స్మరించకుండా, ఓర్ పెణ్ కొడియై = ఒక అబలను, వతై శెయ్దాన్ = హత్య చేశాడు, ఎన్నుమ్ శొల్ = అనే మాటను, వైయకత్తార్ మతియారే = ఈ భూమిలో ఉండేవారు ఎవరూ ఎంతమాత్రం గౌరవించరుకదా!

*** నాకత్తినణైయానై నన్నుతలాళ్ నయన్దురై శెయ్,**
మేకత్తై వేఙ్గడక్కోన్ విడు తూతిల్ విణ్ణప్పమ్,

పోకత్తిల్ వழువాత పుతువైయర్కోన్ కోత్తై తమిழ్,
ఆకత్తు వైత్తురైప్పా రవర్ అడియారాకువరే 10

అడివరవు - విణ్, మా, ఒళి, మిన్, వాన్, శలమ్,
శఙ్కమ్, కార్, మతమ్, నాకమ్, శిన్దురమ్
ఎట్టామ్ తిరుమొళి మున్నిన్ఱిన్ఱు

నల్ నుతలాళ్ = అందమైన, విలక్షణం అయిన ముఖాన్ని కల్గినది, పోకత్తిల్ వழువాత = భగవదనుభవంలో ఏ కొఱత లేనిది, పుతువైయర్ కోన్ కోత్తై = శ్రీవిల్లిపుత్తూర్‌కు స్వామి అయిన పెరియాழ్వార్ల పుత్రిక గోదాదేవి, నాకత్తిన్ అణైయాన్ వేఙ్గడక్కోన్ = ఆదిశేషుని పడుకగా కల్గిన శ్రీవేంకటేశ్వరుని, నయన్దు = ఆశపడి, ఉరై శెయ్ = అనుగ్రహించినది, మేకత్తై విడు తూతిల్ విణ్ణప్పమ్ = మేఘాలద్వారా పంపే సందేశంగా ప్రవృత్తమైన విజ్ఞాపనం రూపంలోని, తమిழ్ = ఈ ద్రావిడపాశురాలను, ఆకత్తు వైత్తు = హృదయంలో నిలుపుకొని, ఉరైప్పారవర్ = అభ్యసించగల్గినవారు, అడియార్ ఆకువరే = భగవానునకు నిత్యకైంకర్యాన్ని చేయగలరు.

ఒన్బతామ్ తిరుమొళి - శిన్దురచ్చెమ్బొడి

(తన కంటికి ఎదురుగా కన్పించిన వర్షాకాల మేఘాలను ఉద్దేశించి, 'మీరు భగవానునివద్దకు పోయి నా స్థితిని అతనికి తెలియజేసి, నన్ను అతనిని కలపాలి" అని పలు రీతులలో ఆణ్డాళ్ ప్రార్థించింది- గత దశకంలో. ఈమె ప్రార్థించిన రీతిలో కార్యాన్ని చేయగల శక్తి ఆ మేఘాలకు లేదుకదా! అవి తమ కార్యాన్ని మాత్రం పూర్తిచేశాయి. అంటే- చక్కగా వర్షించాయి. వెంటనే వర్షాకాలంలో పూచే పూలన్నీ పుష్పించడం ప్రారంభించాయి. కొన్ని బాగా పూచాయి. కొన్ని సగం పూచాయి. కొన్ని అపుడే వికసించడం ప్రారంభించాయి. వర్షాకాలంలో బాగా బలిసి తిరిగే కొన్ని ప్రాణులు కూడా అక్కడ సంచరించడం ప్రారంభించాయి. ఈ విధంగా అవి అన్ని ఈమెకు ఈ దశలో కన్పించగానే, ఈమె విరహం అతిశయించింది. ప్రాణాలను ధరించలేని స్థితి ఏర్పడింది. అందువల్ల చాలా ఆర్తితో పలికే పాశురాలుగా ఈ దశకంలోని సూక్తులు, తరువాతి దశకంలోని సూక్తులు దర్శనమిస్తాయి. తిరువాయ్‌మొళిలోని **"ఇన్నుయిర్ చ్చేవలి"** దశకార్థాన్ని ఈ దశకం, తరువాతి దశకం అనుసంధిస్తున్నవని పెరియ వాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యాన శ్రీసూక్తి.)

కలివిరుత్తమ్ - కల్యాణిరాగం- రూపకతాళం

* శిన్దర చ్చెమ్బొడిప్పోల్ తిరుమాలిరుఞ్జోలై యెఙ్గుమ్,
ఇన్దిరకోపఙ్గళే ఎழున్దుమ్ పరన్దిట్టనవాల్!,
మన్దమ్ నాట్టి యన్ఱు మతురక్కొழుఞ్జూఉ కొణ్డ,
శున్దర త్తోళుడైయాన్ శుழలైయిల్ నిన్ఱుయ్తుఙ్గొలో? 1

తిరు మాల్ ఇరుమ్ శోలై ఎఙ్గుమ్ = తిరుమాలిరుమ్ శోలైలో అంతటా కన్పించిన చోట అంతా, ఇన్దిరకోపఙ్గళ్ = ఆర్ద్ర పురుగులు, శెమ్ = ఎఱ్ఱని, శిన్దురమ్‌పొడి పోల్ = సిందూరచూర్ణంవలె, ఎழున్దు =పైకివచ్చి, పరన్దిట్టన = వ్యాపించాయి, ఆల్ = అయ్యో!, అన్ఱు =సముద్రాన్ని చిలికి, అమృతాన్ని ఇవ్వాలి అని దేవతలు శరణు వేడిన ఆ కాలంలో, మన్దరమ్ = మందరపర్వతాన్ని, నాట్టి = పాలకడలిలో కవ్వంగా నిలిపి, సముద్రాన్ని చిలికి, కొழు మతురమ్ శాఉ కొణ్డ = చాలా మధురం అయిన అమృతాన్ని ఎత్తి దేవతలకు ఇచ్చిన, శున్దర త్తోళుడైయాన్ = శ్రీసుందరబాహుస్వామియొక్క, శుழలైయిల్ నిన్ఱు = శ్రీచరణాలనే వలలో నిలిచి, ఉయ్తుమ్ కొల్ = ఉజ్జీవించగలమా?

పోర్ క్కళిఉ పొరుమ్ మాలిరుఞ్జోలై యమ్ఱుమ్పుఉవిల్,
తార్క్కొడి ముల్లైకళుమ్ తవళ నకై కాట్టుకిన్ఱ,
కార్క్కొళ్ పడాక్కళ్ నిన్ఱ కழుఱి చ్చిరిక్క త్తరియేన్,
ఆర్క్కిడుకో ! తోழీ ! యవన్ తార్ శెయ్త పూశలైయే 2

పోర్ కళిఉ = యుద్ధం చేయడమే స్వభావసిద్ధమైన వృత్తిగా కల్గిన ఏనుగులు, పొరుమ్ = యుద్ధంచేస్తూ సంచరించే ప్రదేశం అయిన, మాలిరుమ్ శోలై = తిరుమాలిరుమ్ శోలై పర్వతంయొక్క, అమ్ పూ పుఉవిల్ = చాలా అందమైన కొండచరియలలో, తార్ కొడి ముల్లైకళుమ్= మొగ్గలను కల మొల్లతీగలు, తవழుమ్ నకై = సుందరబాహుస్వామియొక్క, తెల్లని చిఉనవ్వును, కాట్టుకిన్ఱ = స్మరణకు తెస్తున్నవి. (అంతేకాక), కార్ కొళ్ = కోపాన్ని పొందిన, పడాక్కళ్ = 'పడా'' అనే తీగలు, నిన్ఱ = పూచి ఉండి, కழుఱి చ్చిఱిక్క = "నానుండి నీవు తప్పుకొని బతకలేవు'' అనే మాటను పల్కుతూ నవ్వుతున్నట్లుగా వికసించగా, తరియేన్ = దానిని చూచి (నేను) ధరించలేను, తోழీ != నా ప్రాణసఖీ !, అవన్ తార్ = మనం ఆశపడిన ఆ స్వామి తోమాల, శెయ్ద = చేసిన (కలుగ జేసిన), పూశలై = పరాభవాన్ని, ఆర్క్కు ఇడుకో = ఎవరి దగ్గర మొఱపెట్టుకోను?

కరువిళై యొణ్ మలర్‌కాళ్ ! కాయా మలర్‌కాళ్ !, తిరుమాల్
ఉరు వొళికాట్టుకిన్ఱీర్ ఎనక్కుయ్ వழక్కొన్ఱురైయీర్,
తిరువిళైయాడు తిణ్తోళ్ తిరుమాలిరుమ్ శోలైనమ్బి,
వరి వళైయిల్ పుకున్ద వన్ది పఱ్ఱుమ్ వழక్కుళతే. 3

ఒణ్ = అందమైన, కరు విళై మలర్‌కాళ్ = కాక్కణం పూవులారా!, కాయా మలర్‌కాళ్ = కాయామ్ పూవులారా!, (మీరు), తిరుమాల్ = శ్రియఃపతియొక్క, ఉరు ఒళి = తిరుమేనియొక్క వర్ణాన్ని, కాట్టుకిన్ఱీర్ = స్మరింపజేస్తున్నారు, ఎనక్కు = దానిని స్మరించి, బాధపడే నాకు, ఉయ్ వழక్కు ఒన్ఱు = బతికి బయట పడే ఒక దారిని, ఉరైయీర్ = చెప్పండి, తిరు విళైయాడు = లక్ష్మీదేవి క్రీడించే చోటు, తిణ్ తోళ్= దృఢమైన బాహువులను కలవాడైన, తిరు మాల్ ఇరుమ్ శోలై నమ్బి = సుందరబాహు స్వామి, ఇల్ పుకున్ద వరి వళై = నా ఇంటిలో ప్రవేశించి, నా అందమైన చేతి గాజులను, వన్ది పఱ్ఱుమ్ వழక్కు ఉళదే = బలాత్కారంగా గ్రహించి కొనిపోవడం న్యాయమేనా!, (చెప్పండి).

పైమ్బొழిల్ వాழ్ కుయిల్‌కాళ్ ! మయిల్ కాళ్ ! ఒణ్ కరువిళైకాళ్ !,
వమ్బక్కళఞ్జికాళ్ ! వణ్ణప్పూవై నఉ మలర్‌కాళ్ !,
ఐమ్బెరుమ్ పాతకర్‌కాళ్ ! అణిమాలిరుమ్‌శోలై నిన్ఱ,
ఎమ్బెరుమానుడైయ నిఉ ముఙ్గళుక్కెన్ శెయ్‌వతే? 4

పై పొழిల్ వాழ్ = విస్తరించిన తోటలలో నివసించే, కుయిల్ కాళ్ = కోయిలలారా!, మయిల్‌కాళ్ = నెమళ్ళలారా !, ఒణ్ కరు విళైకాళ్ = అందమైన కాక్కణమ్ పూవులారా!, వమ్ప క్కళఞ్జికాళ్ = కొత్తగా పండిన కళాపండ్లలారా!, పూవై మలర్‌కాళ్ = అందమైన వర్ణాన్ని, పరిమళాన్ని కల్గిన అతసీసుమాలలారా!, ఐ పెరు పాతకర్‌కాళ్ = (అనే) అయిదుగురు పంచమహాపాతకులారా!, ఉఙ్గళుక్కు = మీకు, అణి మాలిరుమ్ శోలై నిన్ఱ = తిరుమాలిరుమ్ శోలైలో ఉండే, ఎమ్బెరుమానుడైయ నిఉమ్ ఎన్ శెయ్‌వదు = సుందరబాహుస్వామియొక్క వర్ణం మీకు ఎందుకు ? (ఆ వర్ణాన్ని మీరు గ్రహించినది నన్ను హింసించడం కోసమేకదా!)

తుఙ్గ మలర్ ప్పొழిల్ శూழ్ తిరుమాలిరుమ్‌శోలై నిన్ఱ,
శెఙ్గట్కరుముకిలిన్ తిరువురుప్పోల్, మలర్మేల్
తొఙ్గియ వణ్డినఙ్గళ్ ! తొకు పూఞ్జువైకాళ్ !, శునైయిల్
తఙ్గు శెన్దామరైకాళ్ ! ఎనక్కోర్ శరణ్ శాఱ్ఱుమినే. 5

తుజ్గమ్ మలర్ పొళిల్ శూళ్ = సమృద్ధిగా పూలను కల తోటలచే చుట్టబడి ఉండే, తిరు మాలిరుమ్ శోలై = తిరు మాలిరుమ్ శోలైలో, నిన్ర = నిలుచున్న సన్నివేశంలో వేంచేసి ఉండే, శెమ్ కణ్ కరు ముకిలిన్ = ఎఱ్ఱ తామరలవంటి తిరునేత్రాలను, కాలమేఘంవంటి రూపాన్ని కల స్వామియొక్క, తిరు ఉరు పోల్ = అందమైన రూపంవలె, మలర్ మేల్ తొఙ్గియ వణ్డు ఇనజ్గళ్ = పూలపై వాలి ఉండే తుమ్మెదగుంపులలారా!, తొకు = దట్టంగా ఉండే, పూ శునైకాళ్ = అందమైన కొండవాగులారా!, శునైయిల్ తజ్గు = వాగులలో ఉండే, శెమ్ తామరైకాళ్ = ఎఱ్ఱ తామరపూవులారా!, ఎనక్కు = నాకు (మిమ్ములను యమదూతలుగా భావించే నాకు), ఓర్ శరణ్ శాన్ఱుమిన్ = ఒక శరణాన్ని తెలియచెప్పండి.

*** నాఱు నఱుమొళిల్ మాలిరుమ్శోలై నమ్బిక్కు, నాన్**
నూఱు తడావిల్ వెణ్ణెయ్ వాయ్ నేర్న్దు పరావి వైత్తేన్,
నూఱు తడా నిఱైన్ద అక్కారవడిశిల్ శొన్నేన్,
ఏఱు తిరువుడైయా నిన్ర వన్దివై కొళ్ళుజ్గొలో. 6

నాఱు పొళిల్ నాఱుమ్ = పరిమళం అతిశయించి ఉండే తోటలతో సుంగధాన్ని వెదజల్లే, మాలిరుమ్శోలై = తిరుమాలిరుమ్ శోలైలో వేంచేసి ఉండే, నమ్బిక్కు = స్వామికి, నాన్ = దాసురాలైన నేను, నూఱు తడావిల్ =నూఱు గంగాళాలు నిండుగా, వెణ్ణెయ్ = వెన్నను, వాయ్ నేర్న్దు = నోటితో పల్కి, పరావి వైత్తేన్ = సమర్పించాను, (అంతే కాదు), నూఱు తడా నిఱైన్ద = నూఱు గంగాళాల నిండుగా, అక్కార అడిశిల్ = అక్కారవడిశిల్‌ను (బెల్లపు పాయసాన్ని), శొన్నేన్ =నోటితో పల్కి, సమర్పించాను, ఇవై = ఈ వెన్నను, పాయసాన్ని, ఏఱు తిరు ఉడైయాన్ = ప్రతిదినం వృద్ధి చెందే సంపదను కల సుందరబాహుస్వామి, ఇన్ర వన్దు= ఇపుడు వేంచేసి, కొళ్ళుజ్కొల్ = స్వీకరిస్తాడా!

ఇన్ర వన్దిత్తైయు మముతు శెయ్తిడప్పెఱిల్, నాన్
ఒన్ర నూఱాయిరమాక క్కొడుత్తు ప్పిన్ను మాళుమ్ శెయ్వన్,
తెన్దల్ మణజ్గమళుమ్ తిరుమాలిరుమ్శోలై తన్నుళ్
నిన్ర పిరాన్, అడియేన్ మనత్తే వన్దు నేర్పడిలే. 7

తెన్దల్ = మలయమారుతం, మణమ్ కమళుమ్ = పరిమళాన్ని పరిగ్రహించి, వీచే, తిరుమాలిరుమ్ శోలై తన్నుళ్ = తిరుమాలిరుమ్ శోలైలో, నిన్ర = వేంచేసి ఉండే, పిరాన్ = స్వామి, అయిన సుందరబాహువు, ఇన్ర = ఈనాడు, వన్దు = ఇక్కడకు

వచ్చి, ఇత్తైయుమ్ = నూఱు గంగాళాల వెన్నను, నూఱు గంగాళాల పాయసాన్ని, అముతు శెయ్‌దిడప్పెఱిల్ = ఆరగించి అనుగ్రహిస్తే, (అంతమాత్రమే కాకుండా), అడియేన్ మనత్తే వన్దు నేర్‌పడిల్ = దాసుని హృదయంలోనే నిత్యవాసం చేస్తే, నాన్ = దాసురాలైన నేను, ఒన్ర = ఒకనాటికి, నూఱు ఆయిరమ్ ఆ కొడుత్తు = వందవేల గంగాళాలుగా సమర్పించి, పిన్నుమ్ = ఆ తరువాత అంతటితో ఆగకుండా, ఆళుమ్ శెయ్‌వన్ = సకలవిధ కైంకర్యాలను చేస్తాను.

కాలై ఎళున్దిరున్దు కరియ కురువి క్కణజ్గళ్,
మాలిన్ వరవు శొల్లి మరుళ్ పాడుతల్ మెయ్‌మ్మైకొలో!,
శోలైమలై పెరుమాన్ తువరాపతి యెమ్బెరుమాన్,
ఆలినిలై పెరుమానవన్ వార్తై యురైక్కిన్ఱవే. 8

కరియ కురువి కణజ్గళ్ = నల్లని పిచ్చుక గుంపులు, కాలై = ప్రాతఃకాలంలో, ఎళున్దిరున్దు = నిద్రలేచి, శోలైమలై పెరుమాన్ = తిరుమాలిరుమ్ శోలై పర్వతంపై వేంచేసి ఉండే స్వామి, తువరాపతి ఎమ్బెరుమాన్ = ద్వారకాపురికి స్వామి, ఆలిన్ ఇలై పెరుమాన్ = మట్టి ఆకుపై నిద్రించే స్వామి అయిన ఆ సర్వేశ్వరునియొక్క, వార్తై = వార్తలను, (సంగతులను) ఉరైక్కిన్ఱ = పల్కుతున్నవి, మాలిన్= ఆశ్రితవ్యామోహాన్ని కల స్వామియొక్క, వరవు = రాకను గూర్చి, శొల్లి = పల్కుతూ, మరుళ్ పాడుతల్ = మరుళ్ అనే రాగంలో పాడడం అనేది, మెయ్‌మ్మై కొల్ = నిజంగా పర్యవసిస్తుందా !

కోజ్గలరుమ్ పొళిల్ మాలిరుమ్శోలైయిల్ కొట్టైకళ్‌మేల్,
తూజ్గు పొన్మాలైకళోడుడనాయ్ నిన్ర తూజ్గుకిన్ఱేన్,
పూజ్గొళ్ తిరుముకత్తు మడుత్తాతియ శజ్గొలియుమ్,
శార్జ్గవిల్ నాణొలియుమ్ తలైప్పెయ్‌వతెఞ్ఞాన్ఱుకొలో! 9

కోజ్గు అలరుమ్ పొళిల్ = కోజ్గువృక్షాలు వికసించే తోటలను కల, మాలిరుమ్ శోలైయిల్ = తిరుమాలిరుమ్ శోలైలోని, కొట్టైకళ్ మేల్ = కొట్ట (గన్నేరు) వృక్షాలపైన, తూజ్గు = నిద్రించే, పొన్ మలైకళోడు ఉడనాయ్ నిన్ర = బంగారు రంగులో ఉండే పూమాలికలతో సమంగా, తూజ్గు కిన్ఱన = వ్యర్థంగా పడిఉన్నాను, పూ కొళ్ = అందం నిండుగా ఉండే, తిరు ముకత్తు = పెదవులపై, మడుత్తు = పెట్టుకొని, ఊతియ = ఊదబడిన, శజ్గు = శ్రీపాంచజన్యంయొక్క, ఒలియుమ్ =ధ్వని, శార్జ్గ విల్ నాణ్ ఒలియుమ్ = శార్జ్గ మనబడే వింటి దారం యొక్కధ్వని, తలైప్పెయ్‌దు = సమీపించడం, ఎఞ్ఞాన్ఱు కొల్ = ఎపుడో కదా!

* శన్దొడు కారకిలుమ్ శుమన్దు తడజ్గళ్ పొరుతు,
వన్దిళియుమ్ శిలమ్బాఱుడై మాలిరుమ్శోలై నిన్ట
శున్దరనై, చ్చురుమ్బార్కుళలోత్తై తొకుత్తురైత్త
శెన్దమిళ్ పత్తుమ్ వల్లార్ తిరుమాలడి శేర్వర్కళ్. 10

అడివరపు - శిన్దురమ్, పోర్, కరువిళై, పైమ్బొళిల్, తుజ్గ, నాఱు, ఇన్ట,
కాళై, కోజ్గు, శన్ద, కార్క్కోడల్

ఒన్బతామ్ తిరుమొళి మున్రిన్రు

శన్దొడు కార్ అకిలుమ్ = చందన కాష్ఠాలను, నల్లని అగరు కట్టెలను, శుమన్దు= మోసికొంటూ (కొట్టుకొని వస్తూ), తడజ్గళ్ పొరున్దు వన్ద = పలు పలు మడుగులను ముంచెత్తుతూ వచ్చి, ఇళియుమ్ = ప్రవహించే, శిలమ్బు ఆఱు ఉడై = నూపురగంగను కల్గినదైన, మాలిరుమ్ శోలై = తిరుమాలిరుమ్‌శోలైలో, నిన్ట =వేంచేసి ఉండే, సుందరబాహుస్వామినిగూర్చి, శురుమ్బు ఆర్ కుళల్ కోత్తై = తుమ్మెదలు చేరి ఉండే కొప్పును కల ఆణ్డాళ్, తొకుత్తు ఉరైత్త = అందంగా కూర్చి పల్కిన, శెమ్ తమిళ్ పత్తు వల్లార్ = అందమైన ద్రావిడంలో రచించిన ఈ పది పాశురాలను అభ్యసింపగల్గిన వారు, తిరు మాల్ అడి = శ్రియఃపతి శ్రీచరణాలను, శేర్వర్కళ్ = చేరగలరు. (ఉత్తమమైన మోక్షపురుషార్థాన్ని పొందగలరు.)

పత్తామ్ తిరుమొళి - కార్క్కోడల్

(ఈదశకంకూడా గడచిన దశకంతో పోలి ఉంటుంది. వర్షాకాలంలో భగవానుని రూపాన్ని గుర్తుకు తెస్తూ కంటికి కన్పించిన కొన్ని పుష్పవిశేషాలను చూచి, అతిశయించిన ఆర్తిని పొందిన గోదాదేవి ఈ దశకాన్ని అనుగ్రహిస్తున్నది. ఈ విధంగా పల్కుతూ "ఇక నేను ఏవిధంగా ప్రాణాలను ధరించగలను ! పూర్వం నాకు అనుకూలంగా ఉండే వస్తువులన్నీ ఇపుడు ప్రతికూలంగా భాసిస్తున్నాయే ! **"న త్యజేయం కథంచన"** అని అన్నట్లు ఏనాడూ భక్తుల చేయి విడువడం తెలియని స్వామికూడా నా చేయి విడిచివేశాడే! ఇక నేను బ్రతికే దారి ఏది ?" అని ఆలోచించగా, "నాకు పెరియాళ్వార్ల గర్భసంబంధం లభించింది. కనుక, దానిని పురస్కరించుకొని నేను ఉజ్జీవించే అవకాశం ఉండగా, ఈ విధంగా చింతించడం ఎందుకు ?"అని ఒకవిధంగా విచారాన్ని వీడి, ప్రాణధారణ చేసే ఉపాయాన్ని తెలిసికొని, దానిని గూర్చి పల్కుతూ, ఈ దశకాన్ని గోదాదేవి ముగిస్తున్నది)

కలివిరుత్తమ్ - కాంభోజిరాగం- త్రిపుటతాళం

* కార్క్కోడల్ పూక్కాళ్ ! కార్క్కుడల్‌వణ్ణ నెమ్మేల్, ఉమ్మై
ప్పోర్‌క్కోలమ్ శెయ్తు పోర విడుత్తవన్ ఎజ్గున్రాన్?,
ఆర్‌క్కో విని నామ్ పూశలిడువతు, అణితుళాయ్
త్తార్‌క్కోడుమ్ నెఞ్ఞన్నై పడైక్కవల్లే నన్దో ! 1

కార్ కోడల్ పూక్కాళ్ = నల్లని **"కాన్దళ్"** పూవులారా !, ఉమ్మై = మిమ్ములను, పోర్ కోలమ్ శెయ్తు = యుద్ధానికి తగినట్లు అలంకరించి, ఎమ్మేల్ = నాపై, (వచ్చేటట్లు), పోర విడుత్తవన్ = పంపించినవాడు అయిన, కార్ కడల్ వణ్ణన్ =నల్లని సముద్రం వంటి రూపాన్ని కలవాడైన శ్రీకృష్ణుడు, ఎజ్గున్రాన్ = ఎక్కడ ఉన్నాడు ?, నామ్ = (మీచే చాలా బాధింపబడ్డ) నేను, ఇని = ఇకపై, ఆర్‌క్కు = ఎవరిదగ్గరకు పోయి, పూశల్ ఇడువతు = మొఱపెట్టుకోవడం? (నాకు తెలియడం లేదు), అణి = అందమైన, తుళాయ్ తార్‌క్కు = తులసీమాలను ఆశపడి, ఓడుమ్ నెఞ్ఞమ్ తన్నై పడైక్క వల్లేన్ అన్దో! = పరుగెత్తే మనస్సును కల్గినదాననై ఉన్నానే! అయ్యో!

మేల్‌తోన్ని పూక్కాళ్ ! మేలులకజ్గళిన్ మీతు పోయ్,
మేల్ తోన్టుమ్ శోతి వేతముతల్వర్ వలజ్జైయిన్,
మేల్‌తోన్టు మాళియిన్ వెళ్ళుడర్‌పోల చ్చుడాతు, ఎమ్మై
మున్రోలై ప్పట్టవర్ కూట్టత్తు వైత్తుక్కొళ్‌కిన్రిరే 2

మేల్ తోన్ని పూక్కాళ్ = ఉన్నతంగా పూచిన **"కాన్దళ్"** పూవులారా !, మేల్ ఉలకజ్గళిన్ మీతు పోయ్ మేల్ తోన్టుమ్ శోతి = పైన ఉండే లోకాలను అన్నిటినీ దాటి, వాటికి పైన వెలిగే **"తన్నుడైచ్చోది"** అయిన పరమపదంలో వేంచేసి ఉండే, వేత ముతల్‌వర్= వేదప్రతిపాద్యుడైన పరమపురుషుని, వలమ్ కైయిన్ మేల్ తోన్టుమ్ = కుడిచేతిలో ప్రకాశించే, ఆళియిన్ = సుదర్శనంయొక్క, వెమ్ శుడర్ పోల్ = వేడి తేజస్సువలె, శుడాతు = దహించకుండా, ఎమ్మై = నన్ను, మున్రోలై ప్పట్టవర్ కూట్టత్తు = ఈ ప్రకృతి మండలాన్ని విడిచి వెళ్ళిన వారి (ముక్తుల) సమూహంలోకి, వైత్తు క్కొళ్‌కిన్రిరే= తీసికొని పోయి చేర్చగలరా!

కోవై మణాట్టి! నీ యున్ కొళుజ్గు కొణ్డు, ఎమ్మై
ఆవి తొలైవియేల్ వాయుళకర్ తమ్మై యళ్ళుతుమ్,
పావియేన్ తోన్ని ప్పామ్బణైయార్‌క్కుమ్ తమ్ పామ్బుపోల్,
నావు మిరణ్డుళవాయ్‌త్తు నాణిలియేనుక్కే. 3

కోవై మణాట్టి = అమ్మా! దొండతీగా!, నీ- నీవు, ఉన్ = నీయొక్క, కొళుమ్ కని కొణ్డు = అందమైన ఎట్టని పళ్ళతో, ఎమ్మై = మాయొక్క, ఆవి = ప్రాణాలను, తొలైవియేల్ = తీసివేయకు, వాయ్ అళగర్‌తమ్మై= అందమైన అధరాన్ని కల స్వామి విషయంలో, అఞ్ఞుతుమ్ = భయపడుతున్నాను, పావియేన్ = పాపిని అయిన నేను, తోన్ఱి = పుట్టిన తరువాత, నాణ్ ఇలియేనుక్కు = లజ్జావిహీనురాలైన నా విషయంలో, పామ్బు అణైయార్‌క్కుమ్ = శేషశాయి అయిన భగవానునకుకూడా, తమ్ పామ్బుపోల్= తను పడుక అయిన ఆదిశేషునకు ఉన్నట్టే, నావుమ్ ఇరణ్డు ఉళ ఆయిఱ్ఱు = నాలుకలు అయ్యాయి.

ముల్లై ప్పిరాట్టి! నీ ఉన్ ముఱువల్‌కళ్ కొణ్డు, ఎమ్మై
అల్లల్ విళైవియేల్ ఆళినఙ్గాయ్! ఉన్నడైక్కలమ్,
కొల్లై యరక్కియై మూక్కరిన్దిట్ట కుమరనార్ శొల్లుమ్
పొయ్యానాల్, నానుమ్ పిఱన్దమై పొయ్యన్ఱే. 4

ముల్లైప్పిరాట్టి = అమ్మా! ఓ మొల్లతీగా!, ఆళి నఙ్గాయ్ = గంభీరమైన స్వభావాన్ని కల్గినదానా!, నీ = నీవు, ఉన్ ముఱువల్‌కళ్ కొణ్డు = (భగవానుని చిఱునవ్వువంటి) నీ వికాసంతో, ఎమ్మై = మా విషయంలో, అల్లల్ విళైవియేల్ = బాధను కల్గించవద్దు, ఉన్ అడైక్కలమ్ = (ఇందుకోసం) నిన్ను శరణు వేడుతున్నాను, కొల్లై అరక్కియై = మర్యాదను అతిక్రమించిన శూర్పణఖను, మూక్కు అరిన్దిట్ట = ముక్కును కోసి పారవేసిన, కుమరనార్ = దశరథ చక్రవర్తి కుమారుడైన శ్రీరాముని, శొల్లుమ్ = వార్త (మాట)కూడా, పొయ్ ఆనాల్ = అసత్యమే అయిపోతే, నాన్ పిఱన్దమైయుమ్ పొయ్ అన్ఱో = నేను పెరియాళ్వార్ల పుత్రికగా పుట్టడం కూడా అసత్యం కావాలి కదా!.

పాడుమ్ కుయిల్‌కాళ్! ఈతెన్న పాడల్?, నల్ వేఙ్గడ
నాడర్ నమక్కొరు వాళ్వు తన్దాల్ వన్దు పాడుమిన్,
ఆడుమ్ కరుళక్కొడియుడైయార్ వన్దరుళ్ శెయ్తు,
కూడువరాయిడిల్ కువి నుమ్ పాట్టుక్కళ్ కేట్టుమే. 5

పాడుమ్ = పాడుతున్న, కుయిల్‌కాళ్ = కోయిలలారా!, ఈతు = కర్ణకఠోరం అయిన ఈ కూత, ఎన్న పాడల్ = ఏమి పాట?, నల్ వేఙ్గడమ్ నాడర్ = విలక్షణం అయిన వేంకటాచలాన్ని నివాసస్థానంగా కల స్వామి, నమక్కు = నా విషయంలో, ఒరు వాళ్వు తన్దాల్ = ఒక ఉజ్జీవనాన్ని అనుగ్రహించేటట్లయితే, (అపుడు), వన్దు పాడుమిన్ = మీరు ఇక్కడకు వచ్చి పాడండి, ఆడుమ్ = ఆనందంతో ఆడే, కరుళన్= గరుడుని, కొడి ఉడైయార్ = ధ్వజంగా కల్గిన ఆ స్వామి, అరుళ్ శెయ్తు = కృపజేసి,

వన్దు కూడువర్ ఆయిడిల్ = ఇక్కడకే వచ్చి చేరేవాడైతే, కూవి = (అపుడు మీకు) స్వాగతాన్ని పల్కి., నుమ్ పాట్టుక్కళ్ = మీ గీతాలను, కేట్టుమే = వింటాము.

కణమామయిల్‌కాళ్ ! కణ్ణపిరాన్ తిరుక్కోలమ్ పోన్ఱ,
అణిమానడమ్ పయిన్ఱాడుకిన్ఱీర్‌క్కడి వీళ్‌కిన్ఱేన్,
పణమాడరవణై ప్పళ్ళిల కాలముమ్ పళ్ళికొళ్,
మణవాళర్ నమ్మై వైత్త పరిశిత కాణ్మినే. 6

కణమ్ = గుంపులుగా ఉండే, మా మయిల్‌కాళ్ = గొప్ప నెమళ్ళలారా !, కణ్ణపిరాన్= శ్రీకృష్ణుని, తిరు కోలమ్ పోన్ఱ = అందమైన రూపంవంటి రూపాన్ని కలవారై, అణి మా నడమ్ పయిన్ఱ = అందమైన, గొప్ప నాట్యం అభ్యసించి అందులో పరిపూర్ణతను పొంది, ఆడుకిన్ఱీర్‌క్కు = ఆడే మీకు, అడి = శ్రీచరణాలలో, వీళ్‌కిన్ఱేన్ = సేవిస్తున్నాను, (మీ ఆటను నిలపండి), పణమ్ ఆడు అరవు అణై = పడగలను ఎత్తి ఆడే ఆదిశేషుడనే శయనంలో, పళ్ళిల కాలముమ్ = కాలం ఉన్నంత వరకు, పళ్ళికొళ్ = పరుండి ఉండే, మణవాళర్ = అళగియ మణవాళప్పెరుమాళ్, నమ్మై వైత్త పరిశు = నాకు అనుగ్రహించిన లక్షణం, ఇతు కాణ్మిన్ = ఈ విధంగా మీపాదాలలో పడేటట్లు పర్యవసించింది.

నడ మాడి త్తోకై విరిక్కిన్ఱ మామయిల్‌కాళ్ !, ఉమ్మై
నడమాట్టమ్ కాణ ప్పావియేన్ నానోర్ ముతలిలేన్,
కుడమాడు కూత్తన్ కోవిన్దన్ కోమిఱై శెయ్తు, ఎమ్మై
ఉడైమాడుకొణ్డా నుఙ్గట్కిని యొన్ఱ పోతుమే. 7

నడమ్ ఆడి = నాట్యాన్ని చేసి, తోకై విరిక్కిన్ఱ = పురిని విప్పే, మా మయిలార్‌కళ్= గొప్ప నెమళ్ళలారా!, ఉమ్మై = మీయొక్క, నడ మాట్టమ్ కాణ =నాట్యాన్ని చూడడంకోసం, పావియేన్ నాన్ = పాపిష్ఠిదానిని అయిన నేను, ఓర్ ముతల్ ఇలేన్ = ఏవిధమైన అదృష్టాన్ని కల్గినదాననుకాను, కుడమ్ ఆడు కూత్తన్ = కుంభనృత్యాన్ని చేసేవాడైన, కోవిన్దన్ =గోవిందుడు, కోమిఱై శెయ్తు = వినడానికి వీలు లేని చేష్టలను చేసి, ఎమ్మై= నన్ను, ఉడైమాడు కొణ్డాన్ = సర్వస్వాపహారాన్ని చేశాడు, ఇని = ఇకపై, ఒన్ఱు= (నాముందు నాట్యం చేసి, నన్ను హింసించడమనే) ఒక పని, ఉఙ్గళుక్కు = మీకు, పోతుమో = తగునా?

మఱైయే ! మఱైయే ! మణ్ పుఅమ్ పూశి యుళ్ళాయ్ నిన్ఱ,
మెఴుకూఱ్ఱినాల్పోల్ ఊఱ్ఱు నల్‌వేఙ్గడత్తుళ్ నిన్ఱ,

అళకప్పిరానార్తమ్మై ఎన్నెఞ్ఞత్తకప్పడ
త్తళువనిన్ను, ఎన్నై త్తతైత్తుక్కొణ్డూన్రువుమ్ వల్లైయే. 8

మళైయే మళైయే = ఓ మేఘమా !, పుఱమ్ =బయట, మణ్ పూశి = మన్నును పూసి, ఉళ్ళాయ్ నిన్ను మెళుకు ఊన్రినాల్ పోల్ = లోపల ఉండే మైనాన్ని కరగించి బయటకు తోసినట్లు, ఊన్రుమ్ = నన్ను ఆలింగనం చేసికొని, అంతఃసారం అయిన ఆత్మను కరగించి, నశింపజేసేవాడై, నల్ వేజ్గడత్తుళ్ నిన్న అళక ప్పిరానార్ తమ్మై = విలక్షణం అయిన తిరుమలలో వేంచేసి ఉండేవాడైన సుందరుడైన స్వామియే, ఎన్ నెఞ్ఞత్తు = నా మనస్సులో, అకప్పడ తళువ నిన్ను = దర్శనాన్ని అనుగ్రహించే రీతిలోనే, నేను ఆలింగనం చేసికొనేటట్లు చేసి, ఎన్నై =నన్ను, తతైత్తుమ్ కొణ్డు = వారితో సంఘటితను చేసి, ఊన్రువుమ్ వల్లెయో = వర్షించలేవా!

కడలే! కడలే! యున్నై క్కడైన్దు కలక్కుఱుత్తు,
ఉడలుళ్ పుకున్దు నిన్నుఱలఱుత్తవఱ్కు, ఎన్నైయుమ్
ఉడలుళ్ పుకున్దు నిన్నుఱలఱుక్కిన్ఱ మాయఱ్కు, ఎన్
నడలైకళెల్లామ్ నాకణైక్కే శెన్ఱురైత్తియే. 9

కడలే కడలే = ఓ సముద్రమా !, ఉన్నై = నిన్ను, (తనకు పడుకగా పరిగ్రహించిన నిన్ను) కడైన్దు = పర్వతంతో చిలికి, కలక్కుఱుత్తు = కలచివేసి, ఉడనుళ్ పుకున్దు నిన్ను = నీ శరీరంలో ప్రవేశించి, నిలచి ఉండి, ఊఱల్ అఱుత్తవఱ్కు = సారమైన అమృతాన్ని అపహరించేవారై, ఆ రీతిలోనే, ఎన్నైయుమ్ ఉడలుళ్ పుకున్దు నిన్ను = నా శరీరంలో ప్రవేశించి ఉండి, ఊఱల్ అఱుక్కిన్ఱ = నా ప్రాణాన్ని ఛేదించే వారైన, మాయఱ్కు = భగవానునకు (విన్నపించేటట్లు) ఎన్ నడలైకళ్ ఎల్లామ్ = నా దుఃఖాలను అన్నిటినీ, నాక అణైక్కే = స్వామి పడుక అయిన ఆదిశేషునివద్దకు, శెన్ఱు = నీవు పోయి, ఉరైత్తియే = చెప్పగలవా ! (చెప్పాలి అని భావం.)

* నల్లవెన్ తోళి! నాకణైమిశై నమ్బరర్,
శెల్వర్ పెరియర్ శిఱుమానిడవర్ నామ్ శెయ్యవతెన్?,
విల్లిపుతువై విట్టుశిత్తర్ తఙ్గళ్ తేవరై,
వల్ల పరిశు వరువిప్పరేల్ అతు కాణ్డుమే. 10

అడివరవు - కార్, మేల్, కోవై, ముల్లై, పాడుమ్, కణ, నడమాడి,
ముళి, కడలే, నల్ల, తామ్
పత్తుమ్ తిరుమొళి మున్రిన్ఱు

ఎన్ నల్ల తోళీ = నా ప్రాణసఖీ!, నాక అణై మిశై = ఆదిశేషుడనే పడుకపై శయనించి ఉండే, నమ్ పరర్ = నమ్మెరుమాళ్ళు, శెల్వర్ =గొప్ప సంపదను కలవారు, పెరియర్ = అందరికంటే గొప్పవారు, నామ్ = ఇక, మనం అయితే, శిఱు మానిడవర్ = క్షుద్రమానవులమై ఉన్నాము, (అటువంటి మన), ఎన్ శెయ్వతు ! = ఏమి చేయగలం ?, విల్లి పుతువై విట్టు శిత్తర్ = శ్రీవిల్లిపుత్తూర్‌కు నిర్వాహకుడైన పెరియాళ్వార్లు, తఙ్గళ్ తేవరై = తమకు విధేయులైన ఆ స్వామిని, వల్ల పరిశు = తమకు సాధ్యమైన రీతులలో, వరువిప్పరేల్ = పిలువగల్గితే, అతు కాణ్డుమ్ = అపుడు అతనిని మనం సేవించగలం.

పతినోరామ్ తిరుమొళి - తాముకక్కుమ్

("ఒట్టే యురైప్పాన్ ఒరు శొల్లే శొల్లువాన్" అని కీర్తిగడించిన స్వామి మాట ఒకసారి అసత్యం అయినా, ఆ అసత్యం మూలంగా అతనివల్ల మనం ఉపేక్షించబడినవారం అయినా, పెరియాళ్వార్ల సంబంధం మనకు ఉన్నందువల్ల, అది ఫలాన్ని తప్పక ఇస్తుంది కనుక, ఆ మార్గంలోనే, ఆ దారిలో మనం ఉజ్జీవించడంలో లోటు లేదు- అనే నిశ్చయాన్ని పొందిన గోదాదేవి భగవద్విశ్లేషంవల్ల చాలా బాధపడిన రీతిని చూచి తల్లి, చెలికత్తెలు, ఇంకా ఊరిలో ఉండే స్త్రీలు అందఱు "ఈమె స్థితినిగూర్చి మనం ఇదమిత్థంగా తెలిసికోవాలి" అని ఆమె సమీపానికి వచ్చి, గుంపులు గుంపులుగా చేరారు. వారిని చూచి గోదాదేవి, తన అవస్థ ఉన్న తీరును, భగవానుడు తనను ఉపేక్షించే తీరును వివరంగా పల్కి, నావంటిదే అయిన రుక్మిణీదేవి కొఱతను తీర్చిన భగవానుడు నా కొఱతను తీర్చకుండా ఉండడు- అని ఒక విధంగా ధైర్యాన్ని పొంది, ఊరటను పొందడం ఈ దశకంలో తెలుపబడుతున్నది.)

కలివిరుత్తమ్ - సావేరిరాగం - త్రిపుటతాళం

* తాముకక్కుమ్ తమ్ కైయిల్ శఙ్గమే పోలావో!,
యాముకక్కు మెన్కైయిల్ శఙ్గము మేన్దిళైయీర్!,
తీముకత్తు నాకణైమేల్ శేరుమ్ తిరువరఙ్గర్,
ఆముకత్తై నోక్కారా లమ్మనే! యమ్మనే! 1

ఏన్ద ఇళైయీర్ = ఆభరణాలను అలంకరించుకొన్న తల్లులారా !, యామ్ ఉకక్కుమ్ ఎన్ కైయిల్ శఙ్గమ్ = నేను సంతోషించి ధరించే నా చేతిలోని గాజులు, తామ్ ఉకక్కుమ్ తమ్ కైయిల్ శఙ్గమ్ పోలావో = తాను సంతోషించి ధరించే తన

శ్రీహస్తంలోని పాంచజన్యంలో సరి తూగదా ?, తీ ముకత్తు = క్రూరమైన ముఖాలను కల, నాక అణైమేల్ = ఆదిశేషుడనే పడుకపైన, శేరుమ్ = పరుండి ఉండే, తిరు అరఙ్గర్ = శ్రీరంగనాథుడు, ముకత్తై = నా ముఖాన్ని, నోక్కార్ = చూడడం లేదు, ఆల్= అయ్యో !, అమ్మనే అమ్మనే = హంత ! హంత!

ఎழிలుడైయ అమ్మనైమీర్! ఎన్నరఙ్గత్తిన్నముతర్,
కుழలழకర్ వాయழకర్ కణ్ణழకర్, కొప్పుழిల్
ఎழుకమలప్పూ వழకర్ ఎమ్మానార్, ఎన్నుడైయ
కழల్ వళైమై త్తాముమ్ కழల్వళైయే యాక్కినరే. 2

ఎழిల్ ఉడైయ = అందాన్ని కల్గిన, అమ్మనైమీర్ = తల్లులారా !, అరఙ్గత్తు = శ్రీరంగంలో వేంచేసి ఉండే, ఎన్ ఇన్ అముతర్ = నా తీయని అమృతంవంటివాడై, కుழల్ అழకర్ = అందమైన కేశపాశాన్ని కలవాడై, వాయ్ అழకర్ = అందమైన అధరాన్ని కలవాడై, కణ్ అழకర్ = అందమైన తిరునేత్రాలను కలవాడై, కొప్పుழిల్ ఎழు కమల ప్పూ అழకర్ = నాభిలో ఉండే పద్మంచేత అందాన్ని పొందినవాడై, ఎమ్మానార్ =నాకు స్వామి అయిన శ్రీరంగనాథుడు, ఎన్నుడైయ= నా, కழల్ వళైమై= **"కழల్ వళై"** అనే రూఢినామాన్ని కల చేతి గాజులను, తామమ్ = అతడుకూడా, కழల్ వళైయే ఆక్కినార్ = చిక్కిపోయినందువల్ల చేతినుండి జారిపోయే గాజులుగా అయినవి కనుక వాటిని **"కழల్ వళై"** అనేటట్లు యోగరూఢిగా చేసివేశాడు.

పొఙ్గోతమ్ శూழ్న్ద పువనియుమ్ విణ్ణులకుమ్,
అఙ్గాతుమ్ శోరామే ఆళ్కిన్ట ఎమ్బెరుమాన్,
శెఙ్గోలుడైయ తిరువరఙ్గచ్చెల్వనార్,
ఎఙ్గోల్ వళైయా లిడర్తీర్వరాకాతే. 3

పొఙ్గు = పొంగే (అలలుపొంగే), ఓడమ్ = సముద్రంచేత, శూழ్న్ద = చుట్టబడి ఉండే, పువనియుమ్ = ఈ భూమండలం, విణ్ ఉలకుమ్ = పరమపదం, ఆతుమ్ శోరామే = ఏదీ కొంచెంకూడా కొఱతపడకుండా ఉండేటట్లు, ఆళ్కిన్ట = నిర్వహిస్తున్న, ఎమ్ పెరుమాన్ = మా స్వామియై, శెఙ్గోల్ = అధికారదండాన్ని చెలాయించగలవాడై, తిరు అరఙ్గమ్ శెల్వనార్ = శ్రీరంగంలో పరుండి ఉండేవాడైన మహానుభావుడు, ఎన్ = నాయొక్క, కోల్ వళైయాల్ = చేతిగాజులతో, ఇడర్ తీర్వర్ ఆకాతే = తన కొఱతలను (ఆశలను) అన్నిటినీ తీర్చుకొని పూర్ణత్వాన్ని పొందేవాడు కదా (ఆవిధంగా నా చేతి గాజులను కొల్లగొట్టుకొని పోయి, అతడు నిండుతనాన్ని పొందనీ- అని భావం.)

మచ్చణి మాడ మతిళరఙ్గర్ వామననార్,
పచ్చై ప్పసుమ్ తేవర్ తామ్ పణ్డు నీరేற்ற,
పిచ్చై క్కుత్తైయాకి ఎన్నుడైయ పెయ్ వళైమేల్,
ఇచ్చై యుడైయరే లిత్తెరువే పోతారే. 4

మచ్చు = పై అరలతో (భవనంలో పైభాగంలో ఉండే గదులతో) అణి = అందంగా ఉండే, మాడమ్ = మేడలను, మతిళ్ =కోటలను కల, అరఙ్గర్ = శ్రీరంగంలో వేంచేసి ఉండేవాడై, వామననార్ = పూర్వం వామనావతారం ఎత్తినవాడై, పచ్చై ప్పసుమ్ తేవర్= పచ్చనితనాన్ని కల దేవుడైన శ్రీరంగనాథుడు, తామ్ = తాము, పణ్డు =పూర్వం, (మహాబలిదగ్గరనుండి), నీర్ ఏற்ற పిచ్చై కుత్తై ఆకి = దానజలధారాపూర్వకంగా పొందిన భిక్షలో కొఱత కలుగగా, (ఆ కొఱతను తీర్చడంకోసం), ఎన్నుడైయ = నాయొక్క,పెయ్ వళై మేల్ = చేతికి పెట్టబడ్డ గాజుపై, ఇచ్చై ఉడైయరేల్ = ఆశను కల్గినవారైతే, ఇత్తెరువే = ఈ దారిలోనే, పోతారే = వేంచేయరా ?

పొల్లా క్కుఱళురువాయ్ ప్పొత్తైయిల్ నీరేற்ற,
ఎల్లా వులకు మళన్దుకొణ్ డెమ్బెరుమాన్,
నల్లార్కళ్ వాழుమ్ నళిరరఙ్గ నాకణైయాన్,
ఇల్లాతోమ్ కైప్పొరుళుమ్ ఎయ్తువానొత్తుళనే. 5

పొల్లా కుఱళ్ ఉరు ఆయ్ = విలక్షణుడైన వామనమూర్తియై, పొన్ కైయిల్ = అందమైన శ్రీహస్తంతో, నీర్ ఏற்ற = భిక్షను పొంది, ఎల్లా ఉలకుమ్ = సకలలోకాలను, అళన్దు కొణ్ డ = తనవశం చేసికొన్న, ఎమ్బెరుమాన్ = స్వామియై, నల్లార్కళ్ వాழుమ్= మంచితనం నిండుగా ఉండే మహానీయులు ఉజ్జీవించే, నళిర్ అరఙ్గమ్ = సర్వతాపహరం అయిన శ్రీరంగంలో, నాక అణైయాన్ = ఆదిశేషుని పడుకగా కల్గిన శ్రీరంగనాథుడు, ఇల్లాతోమ్ = ఆకించనం అయిన వస్తువును (శరీరాన్ని), ఎయ్తువాన్ ఒత్తు ఉళన్ = కొల్లగొట్టేవానివలె ఉన్నాడు.

కైప్పొరుళ్కళ్ మున్నమే కైక్కొణ్డార్, కావిరినీర్
శెయ్ పురళ వోడుమ్ తిరువరఙ్గచ్చెల్వనార్,
ఎప్పొరుట్కు నిన్తార్క్కు మెయ్తాతు, నాన్మఱైయిన్
శొల్పొరుళాయ్ నిన్తారెన్ మెయ్ప్పొరుళుమ్ కొణ్డారే. 6

కావిరి నీర్ = కావేరీనదీతీర్థం, శెయ్ పురళ ఓడుమ్ = సస్యక్షేత్రాలను ముంచెత్తే టట్లుగా ప్రవహించే నీటి సమృద్ధిని కల, తిరు అరఙ్గమ్ = శ్రీరంగంలో వేంచేసి ఉండే, శెల్వనార్ = శ్రీమంతుడు, ఎప్పొరుట్కుమ్ నిన్ట = అన్ని పదార్థాలలోను అంతర్యామిగా ఉండి, ఆర్క్కుమ్ ఎయ్తాతు = ఎవరికి చేజిక్కకుండా, నాల్ మఱైయిన్ శొల్ పొరుళ్ ఆయ్ నిన్ఱార్ = నాల్గు వేదాలలో ఉండే శబ్దాలకు అర్థంగా ఉండే శ్రీరంగనాథుడు, మున్నమే = ఇంతకు ముందే, కై ప్పొరుళ్కళ్ =(నా) చేతిలో ఉండే వస్తువులను అన్నిటినీ, కైక్కొణ్డార్ = కొల్లగొట్టేవాడై ఉండి, (ఇపుడు), ఎన్ మెయ్ పొరుళుమ్ కొణ్డార్ = నా శరీరం అనే వస్తువునుకూడా కొల్లగొట్టాడు.

ఉణ్ణాతుఉఙ్గాతు ఒలికడలై యూడఉత్తు,
పెణ్ణాక్కై యాప్పుణ్డు తాముఱ్ఱ పేతెల్లామ్,
తిణ్ణార్ మతిళ్ శూழ్ తిరువరఙ్గచ్చెల్వనార్,
ఎణ్ణాతే తమ్ముడైయ నన్మైకళే ఎణ్ణువరే. 7

తిణ్ ఆర్ మతిళ్ శూழ్ = (మహా ప్రళయంలో కూడా నశించకుండా ఉండేటట్లు) దృఢత్వాన్ని చక్కగా కల కోటలచే, చుట్టబడి ఉండే), తిరు అరఙ్గమ్ = శ్రీరంగంలో వేంచేసి ఉండే, శెల్వనార్ = శ్రియఃపతి అయిన స్వామి శ్రీరాముడై అవతరించినపుడు, పెణ్ ఆక్కై ఆప్పుణ్డు = సీత అనే ఒక స్త్రీ శరీరంలోని ఆశకు కట్టుబడి, ఉణ్ణాతు = తిండి తినకుండా, ఉఉఙ్గాతు = నిద్రపోకుండా (బాధపడి), ఒలి కడలై = (అలల విజృంభణచేత) ఘోషించే సముద్రాన్ని, ఊడు అఱుత్తు = అడ్డు లేకుండా ఉండేటట్లు చేసి (ఆనకట్ట కట్టి), తామ్ ఉఱ్ఱ = ఈవిధంగా తాము పొందిన, పేతు ఎల్లామ్ = పిచ్చిన అంతటినీ, ఎణ్ణాతు = మఱచిపోయి (ఇపుడు), తమ్ముడైయ =తమయొక్క, నన్మైకళే = గొప్పతనాలనే, ఎణ్ణువర్ = లెక్కిస్తున్నారు.

పాశి తూర్త్తు క్కిడన్ద పార్మకట్కు, ప్పణ్డొరునాళ్
మాశుడమ్బిల్ నీర్వారా మానమిలా ప్పన్ట్టియామ్,
తేశుడైయ తేవర్ తిరువరఙ్గ చ్చెల్వనార్,
పేశి యిరుప్పనకళ్ పేర్క్కవుమ్ పేరావే. 8

పణ్డు ఒరు నాళ్ =పూర్వం ఒకానొకసమయంలో, పాశి తూర్త్తు కిడన్ద = (చిరకాలం నీటిలో మునిగి ఉన్నందున) పాచి పట్టి ఉండే, పార్ మకట్కు = భూదేవికోసం, మాశు ఉడమ్బిల్ మానమ్ ఇలా పన్ట్టి ఆమ్ = ముఱికి పట్టిన శరీరంలో నీరు కారుతూ ఉండే

మానం లేని (గొప్ప) ఒక వరాహరూపాన్ని ధరించిన, తేశు ఉడైయ తేవర్ = తేజస్సును కల దైవం అయిన, తిరు అరఙ్గ చ్చెల్వనార్ = శ్రీరంగనాథుడు, పేశి ఇరుప్పనకళ్= పూర్వం చెప్పిన పల్కులు, పేర్క్కవుమ్ పేరా = (మనస్సులో నుండి), లేకుండా చేయాలని ప్రయత్నించినా పోవడం లేదు.

కణ్ణలమ్ కోడిత్తు క్కన్నిలన్నై క్కైపిడిప్పాన్,
తిణ్ణార్న్దిరున్ద శిశుపాలన్ తేశழిన్ద,
అణ్ణన్దిరుక్కవే ఆఙ్గవళై క్కైప్పిడిత్త,
పెణ్ణాళన్ పేణు మూర్ పేరు మరఙ్గమే. 9

కణ్ణలమ్ కోడిత్తు = పెండ్లిసన్నాహాలను అన్నిటిని అందంగా చేసి ముగించి, కన్నిలన్నై = కల్యాణవధువు అయిన రుక్మిణీదేవిని, కై పిడిప్పాన్= పాణిగ్రహణాన్ని చేయబోతున్నట్లు, తిణ్ ఆర్న్దు ఇరున్ద = సంశయం లేకుండా నిశ్చయంగా తలచిన, శిశుపాలన్ = శిశుపాలుడు, తేశు అழిన్ద = అవమానపడి, అణ్ణన్దిరుక్క ఆఙ్గ = ఆకాశాన్ని చూస్తూ ఉండేటట్లుగా సంభవించిన ఆ సమయంలో, అవళై = ఆ రుక్మిణీ దేవిని, కై పిడిత్త = పాణిగ్రహణాన్ని చేసికొన్నవాడు, పెణ్ణాళన్ = ఆడపిల్లను కన్నవారికి అందఱికీ రక్షకుడు.- అని ప్రసిద్ధుడైన స్వామి, పేణుమ్ = ఆదరించి వేంచేసి ఉండే, ఊర్= దివ్యదేశాన్ని కల, పేరు = ఊరు కూడా,అరఙ్గమ్ = శ్రీరంగమే.

*** శెమ్మై యుడైయ తిరువరఙ్గర్ తామ్ పణిత్త,**
మెయ్మ్మై పెరువారై విట్టుశిత్తర్ కేట్టిరుప్పర్,
తమ్మై యుకప్పారై త్తా ముకప్పరెన్నుమ్ శొల్,
తమ్ముడైయే పొయ్యానాల్ శాతిప్పారారినియే? 10

అడివరవు - తామ్, ఎழిల్, పొఙ్గోతమ్, మచ్చు, ప్పాల్లా, క్కై, ఉణ్ణా,
ప్పాశు, కణ్ణలమ్, శెమ్మై, మున్ఱిరు
పతినోరామ్ తిరుమొழి మున్ఱిన్ఱిన్ఱు

శెమ్మై ఉడైయ = (మనోవాక్కాయలనే మూడు ఒకే విధంగా ఉండడం అనే) ఋజుత్వాన్ని కల, తిరు అరఙ్గర్ = శ్రీరంగనాథుడు, తామ్ పణిత్త = (పూర్వం), తమ నోటితో పల్కిన, మెయ్మ్మై = సత్యమైనది, పెరు = మహిమ నిండుగా ఉండే,

వార్‌త్తై = చరమశ్లోకరూపం అయిన వార్తను, విట్టుశిత్తర్ = (నాతండ్రిగారైన), పెరియాళ్వార్లు, కేట్ట =గురుముఖంగా విని, (అందులో చెప్పబడి ఉండే రీతిలో) **"మా శుచః"** అన్నట్లు నిర్భరులై ఉన్నారు, తమ్మై ఉకప్పారై తామ్ ఉకప్పర్ ఎన్నుమ్ శొల్ = స్వామి "తమను ఆదరించే వారిని తాము ఆదరిస్తారు" అనే సామెత, తమ్మిడైయే = తమ విషయంలోనే, పొయ్ ఆనాల్ = అసత్యం అయితే, ఇని = ఆపైన, శాతిప్పార్ ఆర్ = వారిని నియమించేవారెవరు ? (ఎవరూ లేరు)

పన్నిరణ్డామ్ తిరుమొழి-మన్‌నీర్‌నిరున్దీర్‌కళ్

(గత దశకంలో ఆణ్డాళ్ పడిన ఆర్తిని చూచి భగవానుడు వెంటనే వచ్చి దానిని పరిహరించలేదు. ఆ ఆర్తిని చూస్తే అది ఆమెకు భరించడం సాధ్యం కాకుండా ఉన్నది. "అతడు అనుకున్నపుడు వచ్చి మనలను అనుగ్రహిస్తాడులే" అని వేచి ఉండే స్వభావం కల్గినది కాదు ఆమె. అవిళంబితంగా (ఆలస్యం లేకుండా) భగవానునితో సంశ్లేషించి తీరేటట్లుగా ఆమె త్వర అతిశయించింది. తానే కాలితో నడచి అతడు ఉండే చోటికి పోవాలని చూచినా, అశక్తివల్ల కాలినడకతో పోవడం సాధ్యం ఆమెకు కాలేదు. అపుడు ఆమె తానున్న చోటిలోనే తన దగ్గర ఉండే తన విషయంలో ప్రేమను కలవారిని చూచి సంబోధిస్తూ "మీరు నన్ను ఇప్పటికి ఇప్పుడే ఆ శ్రీకృష్ణుడు వేంచేసి ఉండే చోటికి తీసికొనిపోయి విడువండి" అని అంటున్నది. ఇందులోని ఒక్కొక్క పాశురంలో ఆమె తన తన ఒక్కొక్క అభినివేశవిశేషాన్ని తెలియజేస్తున్నది.)

నాదనామక్రియారాగం- ఆదితాళం

*** మన్‌నీర్‌నిరున్దీర్‌కట్కు ఇరియలాకా మాతవనెన్బతో రన్బుతన్నై,**
ఉన్‌నీర్‌నిరున్దేనుక్కు ఉరైప్పతెల్లా మూమైయరోడు శెవిడర్ వార్‌త్తై,
పెన్‌నీర్‌నిరున్దాళై యొழியవే పోయ్ ప్పేర్‌త్తారు తాయిల్ వళర్‌న్ద నమ్బి,
మఱ్పొరున్దామఱ్కళమడైన్ద మతురైప్పురత్తెన్నై యుయ్‌త్తిడుమిన్ 1

మన్‌నీర్ ఇరున్దీర్ కట్కు = నా నిశ్చయానికి వ్యతిరేకంగా ఉండే మీకు, అఱియల్ ఆకా = తెలియడానికి సాధ్యం కానిదై, మాతవన్ ఎన్బదు ఓర్ అన్బుతన్నై = మాధవుని విషయంలోని అభినివేశాన్ని, ఉన్‌నీర్‌నిరున్దేనుక్కు = పొందిన నాకు, ఉరైప్పతు ఎల్లామ్ = మీరు చెప్పేది అంతా, ఊమైయరోడు శెవిడర్ వార్‌త్తై = మూగవాడు, చెవిటివాడు కలసి మాటలాడుకొన్నట్లుగా వ్యర్థమైనది (ఇక, ఇపుడు నా విషయంలో మీరు చేయతగినది ఏమి ? అని అంటే), పెన్‌నీర్‌నిరున్దాళై ఒழிయ పోయ్ = శరీరం క్లేశపడి ప్రసవించిన తల్లి అయిన దేవకిని విడచి పెట్టి, పేర్‌త్తు ఒరు తాయ్ ఇల్ = వేఱొక తల్లి అయిన యశోదయొక్క గృహంలో, వళర్‌త్త = పెరిగినవాడు, మల్ పొరున్దామల్ కళమ్ అడైన్ద = మల్లయుద్ధభూమిలో మల్లులు వచ్చి చేరడానికి ముందుగానే తాను ముందడుగు వేసి చేరేవాడైన, నమ్బి = శ్రీకృష్ణుని నగరం అయిన, మతురై = మధురానగరానికి, ఎన్నై =నన్ను, ఉయ్‌త్తిడుమిన్ = తీసికొనిపోయి విడువండి.

నాణి యినియోర్ కరుమ మిల్లై నాలయలారు మఱిన్దొழిన్దార్,
పాణియాతెన్నై మరున్దు శెయ్‌తు పణ్డుపణ్డాక్క వుఱుతిరాకిల్,
మాణియురువా యులకళన్ద మాయనై క్కాణిల్ తలై మఱియుమ్,
ఆణైయాల్ నీరెన్నై క్కాక్కవేణ్డిల్ ఆయ్‌ప్పాడిక్కే యెన్నై యుయ్‌త్తిడుమిన్. 2

ఇని = ఇకపై, నాణి = సిగ్గుపడి, ఓర్ కరుమమ్ ఇల్లై = ఏ ఫలం లేదు, నాల్ అయలారుమ్ = ఊరిలో నాల్గు ప్రక్కల ఉండేవారంతా, అఱిన్దొழిన్దార్ = (నామాటను) తెలిసికొన్నారు. (అందువల్ల ఇక సిగ్గుపడి ప్రయోజనం లేదు). పాణియాతు = ఆలస్యం చేయకుండా, మరున్దు శెయ్‌తు = ఆవశ్యకం అయిన పరిహారాలను చేసి, ఎన్నై =నన్ను, పణ్డు పణ్డు అక్క ఉఱుతిర్ ఆకిల్ = ఇప్పడి విరహదశకు ముందున్న సంశ్లేషదశకు ముందు గల, భగవద్విషయవాసన ఏమాత్రం తెలియని దశలో ఉన్న శోభను తిరిగి పొందినదానినిగా నన్ను మీరు చేయాలని అనుకొంటే, నీర్ = మీరు, ఎన్నై = నన్ను, ఆణైయాల్ = సత్యంగా, కాక్కవేణ్డిల్ = రక్షించాలని అనుకొంటే, ఎన్నై = నన్ను, ఆయ్‌ప్పాడిక్కే = రేపల్లెకే, ఉయ్‌త్తిడుమిన్ = తీసికొనిపోయి చేర్చండి, (అక్కడ), మాణి ఉరు ఆయ్ ఉలకు అళన్ద మాయనై కాణిల్ = మహాబలి దగ్గరకు వామనరూపియై వెడలి, త్రివిక్రమరూపాన్ని దాల్చి, లోకాలను అన్నిటినీ కొలిచిన స్వామిని సేవించగల్గితే, తలై మటియుమ్ = ఈ బాధ తీరుతుంది.

తన్దైయుమ్ తాయు మున్‌నీరుమ్ నిఱ్క త్తనివழி పోయినాళెన్నుమ్ శొల్లు,
వన్ద పిన్నై ప్పழிకాప్పరితు మాయవన్ వన్దురు క్కాట్టుకిన్ఱాన్,
కొన్దళమాక్కి ప్పరక్కழித్తు క్కుఱుమ్బు శెయ్‌వానోర్ మకనై పెన్‌నీర,
నన్ద కోపాలకన్ కడైత్తలైక్కే నళ్ళిరుట్కణెన్నై యుయ్‌త్తిడుమిన్. 3

తన్తైయుమ్ = తండ్రి, తాయుమ్ = తల్లి, ఉற்றారుమ్ = మిగిలిన బంధువులు, నిఱ్క = ఉండగా, తని వழி పోయినాళ్ ఎన్నుమ్ శొల్ల = ఈమె ఒంటరిగా దారిలో బయలుదేరింది అనే మాట, వన్ద పిన్నై = వచ్చిన తరువాత, (లోకంలో వ్యాపించిన తరువాత), పழி కాప్పు అరితు = ఆ నిందను అడ్డుకోవడానికి వీలు కాదు; (నేను ఒంటరిగా దారిలో పోకుండా ఉండడం వీలు కాలేదు. ఎందుకంటే), మాయవన్ = ఆశ్చర్యచేష్టితాలను కల శ్రీకృష్ణుడు, వన్ద = ఎదురువచ్చి, ఉరు కాట్టుకిన్ఱాన్ =తన రూపాన్ని చూపి ఆకర్షిస్తున్నాడు, (ఇపుడు మీరు చేయవలసినది ఏది అంటే), కొన్దళమ్ ఆక్కి పేర క్కழిత్తు కుఱుమ్బు శెయ్వాన్ ఓర్ మకనై పెఱ్ఱ = కన్యలను పాడుచేసే తుంటరి పనులను చేసే కొడుకును కన్న, నన్దగోపాలనై = నందగోపాలుని, కడైత్తలైక్కే= ఇంటివాకిలిలో, నల్లిరుట్కణ్ = నడునిశీథిలో, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసి కొనిపోయి చేర్చండి.

అజ్జైత్తలత్తిడై యాழிకొణ్డానవన్ ముకత్తన్ని విழிయేనెన్ఱు,
శెజ్గచ్చుక్కొణ్డు కణ్ణాడై యూర్త్తు చ్చిఱుమానిడవరై క్కాణిల్ నాణుమ్,
కొజ్జైత్తల మివై నోక్కి క్కాణీర్ కోవిన్దనుక్కల్లాల్ వాయిల్ పోకా,
ఇజ్ఞైత్తై వాழ్వై యొழிయవే పోయ్ యమునైక్కరైక్కన్నై యుయ్త్తిడుమిన్ 4

ఆమ్ కైత్తలత్తిడై = అందమైన కరతలంలో, ఆழி కొణ్డానవన్ = శ్రీసుదర్శనాన్ని ధరించిన శ్రీకృష్ణనియొక్క, ముకత్తు అన్ని విழியేన్ ఎన్ఱు = ముఖంలో తప్ప, మిగిలినవారియొక్క ముఖంలో చూడను -అని, శెమ్ కచ్చు ఆడై కొణ్డు = చక్కని కంచుకమనే వస్త్రంతో, కణ్ ఆర్త్తు శిఱు మానిడవరై కాణిల్ నాణమ్ = కన్నులను మూసికొని, క్షుద్రమనుష్యులను చూస్తే సిగ్గుపడుతున్న, కొజ్జై త్తలమ్ ఇవై = ఈ స్తనాలను, నోక్కి కాణీర్ = (తల్లులారా !) మీరు బాగా నిశితంగా చూడండి, (ఈ స్తనాలు), కోవిన్దనుక్కు అల్లాల్ = శ్రీకృష్ణని తప్ప, వాయిల్ పోకా = మిగిలిన వారి ఇంటి వాకిలిని చూడవు, (అందువల్ల), ఇజ్ఞైత్తై వాழ్వై ఒழிయ పోయ్ = నేను ఈ చోట నివసించడం లేకుండా, ఎన్నై యమునై కరైక్కు ఉయ్త్తిడుమిన్ = నన్ను యమునా నదీతీరంలోకి తీసికొనిపోయి విడచిపెట్టండి.

ఆర్క్కు మెన్నోయితు అఱియలాకాతు అమ్మనైమీర్ ! తుழிతిప్పడాతే,
కార్క్కడల్ వణ్ణనెన్బా, నొరువన్ కైకణ్డయోకమ్ తడవ త్తీరుమ్
నీర్క్కరై నిన్ఱ కడమ్బై యేఱి క్కాళియనుచ్చియిల్ నట్టమ్ పాయ్న్దు,
పోర్క్కళమాక నిరుత్తమ్ శెయ్త పాయ్కైక్కరైక్కన్నై యుయ్త్తిడుమిన్. 5

అమ్మనైమీర్ = తల్లులారా !, ఎన్ =నాయొక్క, ఇతు నోయ్ = ఈ వ్యాధి, ఆర్క్కుమ్ =ఎటువంటి జ్ఞానులకు అయినా, అఱియల్ ఆకాతు = తెలియరానిది, (అయితే) తుழிతిప్పడాతే = (ఇది అటువంటిదా ! అని) మీరు దుఃఖించకుండా, నీర్ కరై నిన్ఱ = కాళింగమడుగు తీరంలో ఉండే, కడమ్బై ఏఱి = కదంబవృక్షంపైకి ఎక్కి, (అక్కడినుండి), కాళియన్ ఉచ్చియిల్ = కాళియుని పడగల పైకి, నట్టమ్ పాయ్న్దు = ఒక అద్వితీయమైన నర్తనప్రకారంలో దూకి, పోర్ కళమ్ ఆక = ఆ సరస్సు యుద్ధభూమి అయే రీతిలో, నిరుత్తమ్ శెయ్త = నర్తనాన్ని చేసిన, పాయ్కై కరైక్కు = మడుగు తీరానికి, ఎన్నై =నన్ను, ఉయ్త్తిడుమిన్ = తీసికొనిపోయి విడువండి, కార్ కడల్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్ = నల్లని సముద్రంవంటి వర్ణాన్ని కలవాడైన శ్రీకృష్ణుడు, తడవ = (తన శ్రీహస్తాలతో) నన్ను తడవినట్లయితే, తీరుమ్ = ఈ బాధ తీరుతుంది, కైకణ్డ యోకమ్ = (ఇదే) ప్రత్యక్షంగా ఫలించే ఉపాయం.

కార్త్తణ్ముకిలుమ్ కరువిళైయుమ్ కాయామలరుమ్ కమలప్పూవుమ్,
ఈర్త్తిడుకిన్ఱన ఎన్నై వన్దిట్టిరుడీకేశన్పక్కల్ పోకే యెన్ఱు,
వేర్త్తు ప్పశిత్తు వయిఱశైన్దు వేణ్డడిశిలుణ్ణుమ్మోతు, ఈతెన్ఱు
పార్త్తిరున్దు నెడునోక్కు క్కొళ్ళుమ్ పత్తవిలోశనత్తుయ్త్తిడుమిన్. 6

కార్ = వర్షాకాలంలో పుట్టే, తణ్ = చల్లని, ముకిలుమ్ = మేఘం, కరు విళైయుమ్= కరువిళై పూవు, కాయా మలరుమ్ = అగిసె పూవు, కమలమ్ పూవుమ్ = తామరపూవు అనే ఇవి, వన్దిట్టు = ఎదురుగా వచ్చి నిలచి, ఇరుడీకేశన్ పక్కల్ పోకు ఎన్ఱు ఎన్నై శాత్తిడుకిన్ఱన = "శ్రీకృష్ణుని దగ్గరకు నీవుకూడా పో" అని నన్ను బలవంతం చేస్తున్నాయి. (అందువల్ల) వేర్త్తు =పశువులను మేపే క్రమంలోని శ్రమవల్ల స్వేదాన్ని పొంది, పశిత్తు= ఆకలి వల్ల బాధపడి, వయిఱు అశైన్దు = కడుపు తల్లడిల్లి, వేణ్డు అడిశిల్ ఉణ్ణుమ్ పోతు ఈతు ఎన్ఱు = కోరిన ప్రసాదం భుజించవలసిన సమయం ఇది అని, పార్ త్తిరున్దు= ఋషిపత్నుల రాకను ఎదురు చూచి, నెడు నోక్కు క్కొళ్ళుమ్ = చిరకాలం రక్షిస్తూ ఉండే చోటు అయిన, పత్త విలోశనత్తు = బద్ధవిలోచనమనే స్థానానికి, ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొనిపోయి, చేర్చండి.

వణ్ణమ్ తిరివు మనజ్గుழైవుమ్ మానమిలామైయుమ్ వాయ్ వెళుప్పుమ్,
ఉణ్ణులూమైయు ముళ్ మెలివు మోతనీర్వణ్ణ నెన్బానొరువన్,
తణ్ణన్దుழా యెన్నుమ్ మాలై కొణ్డు శూట్టత్తణియుమ్, పిలమ్బుట్టన్ని
ప్పణ్ణுழிయ ప్పలతేవన్ వెట్ట పాణ్డివడత్తైన్నై యుయ్త్తిడుమిన్. 7

వణ్ణమ్ తిరివుమ్ = నా శరీరవర్ణంలోని మార్పు, మనమ్ కుழైవుమ్ = మనస్సులోని అలసట, మానమ్ ఇలామైయుమ్ = మానం నశించిపోయిన రీతిని, వాయ్ వెళుప్పుమ్= పెదవులు తెల్లబడిన రీతిని, ఉణ్ణిల్ ఉఱామైయుమ్ = అన్నం సహించకపోవడం, ఎన్ మెలివుమ్ = నాకు జ్ఞానసంకోచం కల్గడం -ఇవి అన్నీ, (ఎపుడు తగ్గుతాయి- అని అంటే), ఓతమ్ నీర్ వణ్ణన్ ఎన్బాన్ ఒరువన్ = సముద్రవర్ణుడని ప్రసిద్ధుడై, విలక్షణుడైన శ్రీకృష్ణుని, తణ్ అమ్ తుழాయ్ ఎన్నుమ్ మాలై కొణ్డు శూట్ట = చల్లని, అందమైన తులసీమాలను తీసికొని వచ్చి చుట్టగానే, తణియుమ్= తగ్గుతాయి. (ఆ తులసీమాలను ఇక్కడకు తీసికొని వచ్చి ఇవ్వడం మీకు సాధ్యం అయితే) పలదేవన్ = బలరాముడు, పిలమ్బన్ తనై = ప్రలంబాసురుని, పణ్ అழియ = సంధిబంధాలన్నీ రూపుమాసి పోయేటట్లు, వెన్ట = చంపిన చోటు అయిన, పాణ్డి వడత్తు = పాండీర మనే మట్టిచెట్టు దగ్గరకు, ఎన్నై = నన్ను ఉయ్త్తిడుమిన్ = తీసికొనిపోయి చేర్చండి.

కన్ఱినమ్ మేయ్క్కవుమ్ మేయ్క్క పెన్ఱాన్ కాడువాழ్ శాతియు మాకప్పెన్ఱాన్,
పన్ఱియురలిడైయాప్పు ముణ్డాన్ పావికాళ్ ! ఉఙ్గళుక్కేచ్చుక్కోలో !,
కన్ఱిన పేశి వశవుణాతే కాలికళుయ్య మழైతడుత్తు,
క్కొన్ఱై క్కుడైయాక వేన్దినిన్ట కోవర్త్తనత్తెన్నై యుయ్ త్తిడుమిన్. 8

(శ్రీకృష్ణుడు), కన్టు ఇనమ్ = లేగదూడల గుంపులను, మేయ్క్కలుమ్ మేయ్క్కప్పెన్ఱాన్ =మేపడమే వృత్తిగా కలవాడయ్యాడు, కాడు వాழ్ శాతియుమ్ ఆకప్పెన్ఱాన్ = ఇంటిని విడచిపెట్టి అరణ్యంలోనే నివసించే జాతిలో జన్మించాడు, పన్ఱిపి =నవనీతచౌర్యంలో, పట్టుబడి, ఉరలిడై = రోటికి, అప్పు ముణ్డాన్ = కట్టుబడ్డాడు (సౌలభ్యకాష్ఠ అయిన ఈ లీలలు), పావికాళ్ = గుణాన్ని కూడా దోషంగా భావించే పాపుల్లారా !, ఉఙ్గళుక్కు =మీకు, ఏచ్చుక్కోలో =దూషణానికే పనికివచ్చాయా ! (ఇంత వరకు మీరు నీచకార్యాలుగా చెప్పినవి అటు ఉండనివ్వండి. కన్ఱిన పేశి వశవు ఉణాతే= ఇకపై నేర్చిన విద్యలనుగూర్చి పల్కి, నా దగ్గర తిట్లు తినకుండా), కాలికళ్ ఉయ్య మழై తడిత్తు = పశువులు బితికేటట్లు గొప్ప శిలావర్షాన్ని అడ్డుకొని, కొన్ఱై క్కుడై ఆక = జయచ్ఛత్రంగా, (ఏ లోపం లేని ఛత్రంగా), ఏన్ది నిన్ట = శ్రీకృష్ణునిచే ధరింపబడ్డ, కోవర్త్తనత్తు = గోవర్ధనపర్వతం దగ్గరకు, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొని పోయి చేర్చండి.

కూట్టిలిరున్దు కిళి ఎప్పోతుమ్ కోవిన్దా ! కోవిన్దా ! ఎన్ట్రైక్కుమ్,
ఊట్టక్కొడాతు శెఱుప్పునాకిల్ ఉలకళన్దాన్ ! ఎన్ట ఉయరక్కూవుమ్,

నాట్టిల్ తలై ప్పழి యెయ్తి ఉఙ్గళ్ నన్మై యిழైన్దు తలైయిడాతే,
శూట్టుయర్ మాడఙ్గళ్ శూழ్న్దు తోన్ట్రుమ్ తువరాపతిక్కెన్నై యుయ్త్తిడుమిన్. 9

కిళి = (నేను పెంచిన) చిలుక, కూట్టిల్ ఇరున్దు = గూటిలో ఉంటూ, ఎప్పోతుమ్= ఎల్లప్పుడూ, కోవిన్దా కోవిన్దా ఎన్ట అழైక్కుమ్ = గోవిందా ! గోవిందా ! అని కూస్తున్నది, ఊట్టు క్కొడాతు = అన్నం పెట్టకుండా (ఉపవాసంతో ఉండేటట్లు), శెఱుప్పన్ ఆకిల్ = దుఃఖపెట్టినదాన్ని అయితే, ఉలకు అళన్దాన్ ఎన్ట = లోకాలను కొలిచిన స్వామీ ! అని, ఉయర కూవుమ్ = ఉచ్చైఃస్వరంతో కూస్తున్నది, (ఈ తిరునామాలు నా చెవిలో పడినపుడే నా శరీరంకూడా బయలుదేరుతున్నది. అందువల్ల), నాట్టిల్ =ఈలోకంలో, తలై ప్పழి ఎయ్త = బలీయమైన అపవాదును సంపాదించి, ఉఙ్గళ్ నన్మై ఇழన్దు = మీయొక్క, చల్లని పేరును చెడగొట్టుకుంటూ, తలను విరగబోసికొని నిలువవద్దు, ఆ రీతిలో, శూడు ఉయిర్ మాడఙ్గళ్ శూழ్న్దు తోన్ట్రుమ్ = చాలా ఉన్నతాలైన హర్మ్యాలతో చుట్టబడి వెలుగొందే, తువరాపతిక్కు = ద్వారకలో, ఎన్నై ఉయ్త్తిడుమిన్ = నన్ను తీసికొనిపోయి చేర్చండి.

*** మన్ను మతురై తొడక్కమాక వణ్తువరావతి తన్నళవుమ్,**
తన్నై త్తమరుయ్త్తు ప్పెయ్యవేణ్డి త్తాழ్క్కుழలాళ్ తుణిన్ద తుణివై,
పొన్నియల్ మాడమ్ పొలిన్దు తోన్ట్రుమ్ పుతువైయర్కోన్ విట్టుశిత్తన్ కోదై,
ఇన్నిశైయాల్శొన్న శెఞ్శొల్ మాలై ఏత్తవల్లార్క్కిడమ్ వైకున్దమే. 10

అడివరవు - మన్ఱు, నాణి, త్తన్దై, అఞ్జై, ఆర్క్కుమ్, కార్త్తణ్,
వణ్ణమ్, కన్ఱు, క్కూట్టిల్, మన్ను, కణ్ణన్
పన్నిరణ్డామ్ తిరుమొழి మున్ఱిన్ఱు

తాழ్ కుழలాళ్ = వేలాడే శిరోజాలను కల, పొన్ ఇయల్ మాడమ్ పొలిన్దు తోన్ట్రుమ్ = బంగారుమయం అయిన, మిద్దెలతో విలసిల్లే, పుతువైయర్ కోన్ విట్టు శిత్తన్ =శ్రీవిల్లిపుత్తూర్‌లో ఉండేవారికి స్వామి అయిన పెరియాழ్వార్ల యొక్క కుమార్తె అయిన ఆణ్డాళ్, మన్ను మతురై తొడక్కమ్ ఆక వణ్ తువరాపతి తన్ అళవుమ్ = శ్రీమధురానగరినుండి శ్రీద్వారకవరకు చెప్పబడ్డ కొన్ని దివ్యదేశాలలో, తన్నై = ఆణ్డాళ్ అయిన తనను, తమర్ = తమ బంధువులు, ఉయ్త్తు పెయ్య వేణ్డి= తీసికొనిపోయి చేర్చవలసివచ్చి, ఈ తుణిన్ద తుణివై = చేసికొన్న నిశ్చయం విషయంగా, ఇన్ ఇశైయాల్ శొన్న = తీయని రాగంతో అనుగ్రహించిన, శెమ్ శొల్ వార్తై = మాలై అనే, అందమైన

వాఙ్మాలను, ఏత్త వల్లార్క్కు = అభ్యసించగల్గినవారికి, ఇడమ్ = నివసించే చోటు, వైకున్దమ్ = పరమపదమే.

పతిన్ మూన్ఱాన్దిరుమొழి- కణ్ణనెన్నుమ్

(ఆణ్డాళ్ గడచిన దశకంలో "నన్ను ఇపుడే శ్రీకృష్ణుడు ఉండే చోటికి తీసికొని పోయి నన్ను విడువండి" అని బంధువులను ప్రార్థించింది. ఈమె పడే అవస్థను కళ్ళార చూచినవారు తల్లి, చెలికత్తెలు మొదలైనవారు స్వామి దగ్గరకు నడచి పోదగిన శక్తిని కలవారుకారుకదా! వారు స్వయంగా పోలేని రీతిలో మనఃక్లేశాన్ని పొందారు. అంతేకాక, "అమ్మా! నీవు ఇంత తొందరపడి పలుకకూడదు. ఆడపిల్లగా పుట్టినవారికి ఇంత తొందరకూడదు" అనే రీతిలో సాంప్రదాయికాలైన కట్టడులనుగూర్చి వారు ఆమెకు చెప్పడం ప్రారంభించారు. అపుడు వారిని చూచి గోదాదేవి "మీరు నా దశకు తగనట్లుగా ప్రయోజనం లేని మాటను చెప్పకండి. నన్ను స్వామి దగ్గరకు తీసికొని పోకపోతే అతని దగ్గరనుండి దేనినైనా ఒక ప్రసాదాన్ని తీసికొని వచ్చి నాకు ఇచ్చి, ఆ రీతిలో నన్ను బతికేటట్లుగా చేయండి" అని ఈదశకంలో ప్రార్థిస్తున్నది.)

కలివిరుత్తమ్ - భైరవి రాగం- ఆదితాళం

*** కణ్ణ నెన్నుమ్ కరుమ్ తెయ్వమ్ కాట్చిప్పழுకి క్కిడప్పైనై,**
పుణ్ణిఱుప్పిళి పెయ్తాఙ్పోల పుఱనిన్ఱழுకు పేశాతే,
పెణ్ణిన్ వరుత్త మఱియాత పెరుమానరైయిల్ పీతక,
వణ్ణవాడై కొణ్డు, ఎన్నై వాట్టమ్ తణియ వీశిరే. 1

కణ్ణన్ ఎన్నుమ్ కరుమ్ తెయ్వమ్ = శ్రీకృష్ణుడనే నల్లని ఒక పరదేవతయొక్క, కాట్చి = దర్శనంలో, పழுకి క్కిడప్పైనై = అభినివేశాన్ని పొందిన నన్నుగూర్చి, (ఓతల్లులారా! మీరు), పుఱమ్ నిన్ఱు = బయటివారుగా ఉంటూ, పుణ్ణిల్ పుళి పెయ్తాల్ పోల = పుండులో చింతపండు రసాన్ని పోసినట్లుగా, అழுకు పేశాతే = కర్తవ్యాన్ని గూర్చి చక్కగా మాట్లాడకుండా, పెణ్ణిన్ వరుత్తమ్ అఱియాత పెరుమాన్ అరైయిల్ = ఆడపిల్లను కన్నవారి బాధను తెలియని వాడైన శ్రీకృష్ణుని నడుములో అలంకరించిన, పీతక వణ్ణ ఆడై కొణ్డు = పీతాంబరాన్ని తీసికొని వచ్చి, వాట్టమ్ తణియ = నా విరహతాపం తీరేటట్లుగా, ఎన్నై వీశిరే = నాపై వీచండి.

పాలాలిలైయిల్ తుయిల్ కొణ్ట పరమన్ వలైప్పట్టిరున్దేనై,
వేలాల్ తున్నమ్ పెయ్తాఙ్పోల వేణ్డినిన్ఱెల్లామ్ పేశాతే,
కోలాల్ నిరైమేయ్త్తాయనాయ్ క్కుడన్దైక్కిడన్ద కుడమాడి,
నీలార్ తణ్ణన్దుழாయ్ కొణ్డెన్ నెఱిమెన్ కుழల్మేల్ శూట్టీరే. 2

పాల్ ఆలిలైయిల్ = పాలు కారే వయస్సును కల మట్టి ఆకుపై (చిగురుపై), తుయిల్ కొణ్ట = తూగే, పరమన్ = భగవానుని యొక్క, వలై = వలలో, పట్టిరున్దేనై = చిక్కుకొని ఉండే నన్నుగూర్చి, వేలాల్ తున్నమ్ పెయ్తాల్ పోల్ = వేలాయుధాన్ని ప్రయోగించి తొలిచినట్లుగా (క్రూరంగా), వేణ్డినిన్ఱు ఎల్లామ్ పేశాతే = మీకు తోచిన దానిని అంతటినీ చెప్పడం మానివేసి, ఆయన్ ఆయ్ = గొల్లపిల్లవాడై, కోలాల్ = (గొల్లజాతికి ఉచితమైన) ముల్లుకఱను తీసికొని, నిరై మేయ్త్తు = పశువుల సమూహాలను మేపేవాడై, కుడన్దై కిడన్ద = తిరుకుడన్దైలో నిద్రించేవాడై, కుడమ్ ఆడి = కుంభనృత్యాన్ని చేసిన శ్రీకృష్ణుని యొక్క, నీల్ ఆర్ తణ్ అమ్ తుழாయ్ కొణ్డ = పచ్చదనాన్ని కల్గిన చల్లని అందమైన తులసీమాలను తీసికొనివచ్చి, నెఱిమెన్ = నిబిడంగాను, మృదువుగాను ఉండే, ఎన్ కుழల్ మేల్ = నా కేశాలలో, శూట్టీరే =చుట్టండి.

కఞ్జై క్కాయ్న్ద కరువిళ్ళి కడైక్కణెన్నుమ్ శిఱైక్కోలాల్,
నెఞ్జుడురువ వేవుణ్డు నిలైయుమ్ తళర్న్దు నైవేనై,
అఞ్జేలెన్నానవనొరువన్ అవన్ మార్వణిన్ద వనమాలై,
వఞ్జియాతే తరుమాకిల్ మార్విల్ కొణర్న్దు పురట్టీరే. 3

కఞ్జై = కంసుని, కాయ్న్ద = సంహరించినవాడు, కరు విల్లి = గొప్ప విల్లువంటి కనుబొమలను కలవాడు అయిన శ్రీకృష్ణుని, కడై క్కణ్ ఎన్నుమ్ = కడగంటిచూపులు అనే, శిఱై కోలాల్ = ఱెక్కలను కల బాణంతో, నెఞ్జు ఊడురువ = మనస్సు అంతా, వేవుణ్డు = వేగిపోయేటట్లుగా పొంది (తప్తమైపోయేటట్లుగా పొంది), నిలైయుమ్ తళర్న్దు= స్థితిని చెడి, నైవేనై = దుఃఖపడే నన్ను చూచి, అఞ్జేల్ ఎన్నానవన్ ఒరువన్ = "భయపడకు" అనే ఒక మాటను చెప్పనివాడై, విజాతీయుడైన (అన్యుడైన), అవన్ = ఆ స్వామి, మార్వు అణిన్ద = తన వక్షఃస్థలంలో, వనమాలై = వనమాలను, వఞ్జియాతే= మోసం చేయకుండా, తరుమ్ ఆకిల్ = అనుగ్రహించేవాడైతే, కొణర్న్దు = ఆ పూలను తీసికొనివచ్చి, మార్విల్ = నా వక్షస్సులో, పురట్టీర్ = (నామనస్సులోని తాపం తీరేటట్లుగా) దొర్లించండి.

ఆరే యులకత్తాన్రువార్ ఆయర్ పాడి కవర్న్దుణ్ణుమ్,
కారేఱుழక్క ఉழక్కుణ్డు తళర్న్దుమ్ ముడిన్దుమ్ కిడప్పేనై,
ఆరావముత మనైయాట్టన్ అముతవాయి లూఱియ,
నీర్తాన్ కొణర్న్దు పులరామే పరుక్కి యిళైప్పై నీక్కిరే. 4

ఆయర్ పాడి = రేపల్లెను పూర్తిగా, కవర్న్దు ఉణ్ణుమ్ = కొల్లగొట్టి అనుభవించే, కార్ ఏఱు = ఒక నల్లని కోడెవంటి శ్రీకృష్ణుని, ఉழక్క = హింసించగా, ఉழక్కుణ్డు = దానివల్ల బాధపడి, తళర్న్దుమ్ ముడిన్దుమ్ కిడప్పేనై = (దానివల్ల) బాధపడి పలు రీతుల్లో శైథిల్యాలను పొంది, కృశించి ఉండే నన్ను, ఉలకత్తు = ఈలోకంలో, ఆన్రువార్ = ఓదార్పును పల్కి ఊరడించేవారు, ఆరే = ఎవరున్నారు? (ఎవరూ లేరు), (మేమున్నాముకదా! తల్లీ ! నీకు మేము ఏంచేయాలో చెప్పు, అని తల్లి అడుగగా), ఆరా అముదమ్ అనైయాన్తన్ = ఎంతగా అనుభవించినా తృప్తి తీరని అమృతంవంటి శ్రీకృష్ణుని, అముదమ్ వాయిల్ = అమృతాన్ని స్రవించే అధరంలో, ఊటియ = ఊటిన, నీర్తాన్ = రసాన్ని అయినా, కొణర్న్దు = కొత్తదనంతో తీసికొని వచ్చి, పులరామే పరుక్కి= నా ఒడలు ఎండిపోకుండా ఉండేటట్లు దానిని నేను తాగేటట్లు చేసి, ఇళైప్పై నీక్కిర్ = నా ఆయాసాన్ని పరిహరించాలని ప్రయత్నించండి.

అழిలుమ్ తొழిలు మురుక్కాట్టాన్ అఞ్జే లెన్నానవ నొరువన్,
తழువి ముழుశి పుకున్దెన్నై చ్చున్రిరి చ్చుழన్ట పోకానాల్,
తழైయిన్ పొழిల్వాయ్ నిరైప్పిన్నే నెడుమాలూతి వరుకిన్ట,
కుழలిన్ తుళైవాయ్ నీర్ కొణ్డు కుళిర ముకత్తు త్తడవీరే. 5

అழిలుమ్ = రోదించినా, తొழిలుమ్ = నమస్కరించినా, ఉరు కాట్టాన్ = తన రూపాన్ని చూపనివాడై, అఞ్జేల్ ఎన్నానవన్ = (రూపాన్ని దర్శింపజేయకపోయినా), "భయపడవద్దు" అనే మాటనైనా పలుకని వాడైఉండే, ఒరువన్ = ఒక మహానుభావుడు (శ్రీకృష్ణుడు), ఎన్నై తழువి ముழుశి = నన్ను తడవి దగ్గరగా చేర్చి కౌగలించుకొని, శున్రిరి చ్చుழన్ట = ముందు వెనుక చుట్టుకొని ఉండే, పోకాన్ = పోకుండా ఉన్నాడు, ఆల్ = అయ్యో ! (ఇది నిజమైన అనుభవం కాకుండా, మానసానుభవమాత్రం అయిన దర్శనం కనుక దుఃఖం), తழైయిన్ పొழిల్ వాయ్ నిరై పిన్నే = పశుబృందాల వెనుక భాగంలో, నెడు మాల్ = ఆశ్రితవ్యాముగ్ధుడైన శ్రీకృష్ణుడు, ఊతి వరుకిన్ట = ఊదుతూ వచ్చే, కుழలిన్ తుళైవాయ్ = పిల్లనగ్రోవి రంధ్రాలలో ఉండే, నీర్ కొణ్డు = నీటిని కొనివచ్చి, ముకత్తు = నా ముఖంలో, కుళిర తడవీర్ = చల్లగా పూయండి.

నడైయొన్టిల్లా ఉలకత్తు నన్దకోపన్మకనెన్నుమ్,
కొడియ కడియ తిరుమాలాల్ కుళప్పుక్కూఉ కొళప్పట్టు,
పుడైయుమ్ పెయరకిల్లేన్ నాన్ పోట్కున్ మితిత్త వడిప్పాట్టిల్,
పొడిత్తాన్ కొణర్న్దు పూశిర్కళ్ పోకా పుయిరెన్నుడమ్మైయే. 6

నడై ఒన్టు ఇల్లా ఉలకత్తు = పూర్తిగా మర్యాద అంతా నశించిన ఈలోకంలో, నన్దకోపన్ మకన్ ఎన్నుమ్ = శ్రీనందగోపాలుని కుమారుడు అనే ప్రసిద్ధిని పొందినవాడై, కొడియ = ఏమాత్రం దయలేనివాడై, కడియ = స్వార్థపరుడైన, తిరు మాలాల్ = శ్రియఃపతిచేత (శ్రీకృష్ణునిచేత), నాన్ = అబలను అయిన నేను, కుళప్పు కూఉ కొళప్పట్టు = చాలా బాధింపబడి, పుడై పెయరపుమ్ కిల్లేన్ = అటు,ఇటు కదలడాదనికి కూడా శక్తి లేనిదానినై ఉన్నాను. (అందువల్ల), పోట్కున్ = సిగ్గు లేనివాడైన ఆ శ్రీకృష్ణుడు, మితిత్త అడిప్పాట్టిల్ = శ్రీచరణాలను మోపిన ప్రదేశంలో ఉండే, పొడితాన్ = శ్రీపాదధూళిని, కొణర్న్దు = తీసికొని వచ్చి, పోకా ఉయిర్ ఎన్ ఉడమ్మై = విడిచిపోని నా ప్రాణాన్ని కల నా దేహంపై పూయండి.

వెన్రిక్కరుళ క్కొడియాన్ తన్ మీమీతాడా పులకత్తు,
వెన్ఱి వెటితే పెన్ఱితాయ్ వేమ్బేయాక వళర్త్తాళే,
కున్ఱి మున్ఱి ముయైతన్నై క్కుమరన్ కోలప్పణైత్తోళోడు,
అన్ఱి కున్ఱి మవైతిర పణైయ అముక్కి క్కట్టీరే. 7

కరుళన్ వెన్రిరి కొడియాన్ తన్ మీమీతు ఆడా ఉలకత్తు = గరుడుని విజయధ్వజ చిహ్నంగా కల భగవానుని ఆజ్ఞను దాటి ప్రవర్తించలేని ఈ లోకంలో, (భగవానుని ఆజ్ఞకు లోబడి ఉండే ఈలోకంలో), పెన్ఱి తాయ్ = అతనిని కన్నతల్లి అయిన యశోద తన పుత్రుని, వెన్ఱి వెటితే = ఎవరికీ ఉపయోగం లేకుండా (ప్రయోజనం లేకుండా ఉండడం మాత్రమేనా!), వేమ్బు ఆకవే = వేపకాయవలె చేదుగా ఉండేటట్లే, వళర్త్తాళ్ = పెంచినది, కున్ఱిమ్ అన్ఱి = (అతనిని కాక ఇంకొకనిని ఆశపడడం అనే) దోషాన్ని లేని, ముయైతన్నై = నా స్తనాలను, కుమరన్ = యౌవనంతో సరిసమానం అయిన ఆ భగవానునియొక్క, కోలమ్ పణై తోళోడు = అందమైనవి, కల్పకశాఖల వంటివి అయిన ఆ బాహువులతో, అన్ఱి కున్ఱిమ్ అవై తీర = నా చేయి విడచి (నా స్వాధీనంలో లేకుండా) అతనికే స్వాధీనం అయిన దోషం తీరేటట్లు, అణైయ అముక్కి కట్టీర్ = అదిమి పట్టి బంధించండి.

ఉళ్ళే యురుకి నైవేనై యుళళో విలళో ఎన్నాత,
కొళ్ళి కొళ్ళి క్కుఱుమ్బునై క్కోవర్త్తననై క్కుణ్డక్కాల్,

కొళ్ళుమ్బయనొన్తిల్లాత కొజ్జైతన్నై క్కిళ్ళజ్గోడుమ్,
అళ్ళిప్పటిత్తిట్టవన్మార్విల్ ఎటిన్దు ఎన్నళ్ళలై త్తీర్వేనే. 8

ఉళ్ళే ఉరుకి నైవేనై = లోలోపల కఱగిపోయి బాధపడే నన్నుగూర్చి, ఉళళో ఇలళో ఎన్నాత = ఉన్నదో! లేదో!- అని అడగనివాడై, కొళ్ళె కొళ్ళి = నా సర్వస్వాన్ని అపహరించిన వాడై, కుఱుమ్బనై = స్త్రీల విషయంలో దుర్మార్గాన్ని చేసేవాడైన, కోవర్త్తనినై= శ్రీకృష్ణుని, కణ్డక్కాల్ = ఒక పర్యాయం నేను దర్శించగల్గితే, కొళ్ళుమ్ పయన్ ఒన్ఱు ఇల్లాత = (మేకమెడలోని స్తనాలవలె) నిరపయోగం అయిన, కొజ్జై తన్నై = నా ఈ స్తనాలను, కిళ్ళజ్గోడుమ్ అళ్ళి పటిత్తిట్టు = సమూలంగా నాశనం చేసి, అవన్ మార్విల్ ఎటిన్దు = ఆ శ్రీకృష్ణుని వక్షఃస్థలాన్ని అధిరోహించి, ఎన్ అళ్ళలై = నా దుఃఖాన్ని, తీర్వేన్ = పోగొట్టుకోగలను.

కొమ్మైముళైకళిడర్ తీర క్కోవిన్దట్కోర్ కుఱ్ఱేవల్,
ఇమ్మైప్పిఱవి శెయ్యాతే యిని ప్పోయ్ చ్చెయ్యుమ్ తవన్దానెన్?,
శెమ్మైయుడైయ తిరుమార్విల్ శేర్త్తానేలుమ్, ఒరునాళ్ళు
మెయ్మ్మై శొల్లి ముకమ్ నోక్కి విడైతాన్ తరుమేల్ మికనన్టే. 9

కొమ్మై ముళైకళ్ =(నా) పెరిగి పెద్దవైన స్తనాలయొక్క, ఇడర్ తీర = ఆర్తి తీరేటట్లు, కోవిన్దట్కు = గోవిందునకు, ఓర్ కుఱ్ఱేవల్ = అంతరంగం అయిన కైంకర్యాన్ని, ఇమ్మై ప్పిఱవి = ఈ జన్మలోనే, శెయ్యాతే = చేయకుండా, ఇని = ఈ జన్మకు తరువాత, పోయి = వేఱొక దేశంలోకి పోయి, శెయ్యుమ్ = చేయబోయే, తవన్దాన్ ఎన్= తపస్సు ఎందుకు?, శెమ్మై ఉడైయ తిరు మార్విల్ = (భక్తులు ఆలింగనం చేసికోవడంకోసమే ఏర్పడి ఉండడం అనే) ఋజుత్వాన్ని కల తన వక్షఃస్థలంలోకి, శేర్న్దానేలుమ్ = నన్ను అతడు దగ్గరకు తీసికొంటే (నన్ఱు = మంచిది), ఒరు నాళ్ళు = ఒకనాడు, ముకమ్ నోక్కి = నా ముఖాన్ని చూచి, మెయ్మ్మై శొల్లి = నిజాన్ని పల్కి, విడైతాన్ తరుమ్ ఏల్ = "నీవు నాకు అక్కరలేదు, పో!" అని గెంటివేయడాన్ని స్ఫురింపజేసే ఒక సమాధానాన్ని ఇచ్చినా, మిక నన్ఱు = అది ఉత్తమమే.

* అల్లల్ విళైత్త పెరుమానై ఆయర్పాడిక్కణివిళక్కై,
విల్లిపుతువై నకర్ నమ్బి విట్టుశిత్తన్ వియన్ కోత్తై,
విల్లై తొల్లైత్త పురువత్తాళ్ వేట్కై యుఱ్ఱు మిక విరుమ్బుమ్,
శొల్లై త్తుతిక్కవల్లార్కళ్ తున్బక్కడలుళ్ తువళారే 10

అడివరవు-కణ్ణన్, పాల్, కజ్జై, ఆరే, అళ్ళిల్, నడై, వెఱ్ఱి, ఉళ్ళే, కొమ్మై, అల్లల్, పట్టి
పతిన్ మూన్ఱామ్ తిరుమొళి ముఱ్ఱిఱ్ఱు

విళై తులైత్త = వింటిని జయించిన, పురువత్తాళ్ = కనుబొమలను కల్గినది, విల్లి పుతువై నకర్ నమ్బి విట్టుశిత్తన్ వియన్ కోత్తై = శ్రీవిల్లిపుత్తూర్‌కు నాయకులైన పెరియాళ్వార్ల కుమార్తె, ఆశ్చర్యగుణశాలిని అయిన ఆణ్డాళ్, అల్లల్ విళైత్త పెరుమానై= తిరువాయ్‌ప్పాడి అంతా తుంటరితనాన్ని చేసి, దానివల్ల గొప్పతనాన్ని పొందినవాడు, ఆయర్ పాడిక్కు అణి విళక్కై = రేపల్లెకు మంగళదీపంవలె ప్రకాశకుడు అయిన శ్రీకృష్ణుని, వేట్కై ఉఱ్ఱు = ఆశపడి, మిక విరుమ్బుమ్ శొల్లై = అత్యంతాభినివేశం స్ఫురించేటట్లుగా పల్కిన ఈ పాశురాలను, తుతిక్క వల్లార్ = కీర్తించి, పఠించగల్గిన వారు, తున్బమ్ కడలుళ్ తువళార్ = సంసారసముద్రంలో చిక్కుకొని క్లేశపడరు.

పతినాలాన్దిరుమొళి - పట్టిమేయ్న్దోర్

("తై యిరు తిఙ్గళుమ్" అని ప్రారంభించి, గత దశకంవరకు గోదాదేవి పడిన పాట్లు అన్నీ తీరేటట్లుగా శ్రీకృష్ణుడు వచ్చి సేవను అనుగ్రహించిన రీతిని ఈ దశకం తెలియజేస్తున్నది. తిరువాయ్‌మొళిలో నమ్మాళ్వార్లు **"ఎన్ అవా అఱ చ్చూళ్వాయే!"** అని పల్కిన రీతిలో పొందిన ఫలాన్ని గోదాదేవి కూడా పొంది, ఆ ఫలాన్నిగూర్చి నేరుగా పలుకకుండా "శ్రీకృష్ణుని దర్శించినవారున్నారా!' అని అడిగేవారు, "అవును, ఉన్నారు, చక్కగా చూచినవారున్నారు" అని ప్రతివచనాన్ని పలికేవారుగా- ఈ రీతిలో అన్యాపదేశప్రక్రియలో ఈ దశకం అనుగ్రహింపబడింది.

ఈ దశకంలో చివరి పాశురం తప్ప మిగిలిన తొమ్మిది పాశురాలలోని ముందు పాదాలు **"కణ్డీరే!"** అని ప్రశ్నించే రీతిలోను, చివరి పాదాలు **"విరున్దావనత్తే కణ్డోమే!"** అని సమాధాన క్రియారూపంగా ఉన్నాయి. ఒకే వ్యక్తి అయిన ఆణ్డాళ్ తానే అనేక వ్యక్తుల దశలను ఒకే కాలంలో పొందినట్లు పల్కడం తగినదేనా? అని అంటే, భగవానుని అనుగ్రహవిశేషంవల్ల ఆమె పొందిన జ్ఞానంలో ఏ లోపం లేనందువల్ల ఇక్కడ పొసగని విషయం ఏదీ లేదు. ఈమె తండ్రిగారైన పెరియాళ్వార్లు తమ దివ్యప్రబంధంలో **"ఎణ్ణాతన్ తేవిక్కు"** అనే దశకంలో ఇద్దరు గోపికల అవస్థను పొంది, ఒకతె శ్రీకృష్ణావతార వృత్తాంతాన్ని పాడుతూ, ఇంకొకతె శ్రీరామావతారవృత్తాంతాన్ని గానం చేస్తూ, ఈవిధంగా వీరిరువురు ఒకరికొకరు ఎదురుగా నిలచి పల్కుతూ భగవానుని ఆ రెండు అవతారాల గుణచేష్టితాలనుగూర్చి అనుభవించినట్లే, తిరుమఙ్గై ఆళ్వార్లు పెరియతిరుమొళిలో **"మాన మరు మెన్నోక్కి"** అనే తిరుమొళిలో ఇద్దరు దేవేరుల దశను ఒకే కాలంలో పొంది పల్కినట్లే, ఈమెకూడా ఈ విధంగా పల్కుతున్నది. పరమపదంలో నిత్యముక్తులు ఏకకాలంలో పలు శరీరాలను పరిగ్రహిస్తారని ఉపనిషత్తులు

పల్కుతున్నాయి. అది భగవానుని అనుగ్రహంవల్ల సంభవించినట్లే, ఇది కూడా సంభవిస్తుందని పరాశరభట్టర్ శ్రీసూక్తి.)

కలివిరుత్తమ్ - అపరూపరాగం- రూపకతాళం

* పట్టి మేయ్న్దోర్ కారేఱు పలతేవఱ్కోర్కీழ్ క్కన్టాయ్,
ఇట్టీఱిట్టు విళైయాడి ఇఙ్గే పోత క్కణ్డీరే?,
ఇట్టమాన పశుక్కళై యినితు మఱిత్తు నీరూట్టి,
విట్టుక్కొణ్డు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 1

ఓర్ కార్ ఏఱు = (శ్రీకృష్ణుడు అనే) నల్లని కోడె ఒకటి, పట్టి మేయ్న్దు = కావలిలో లేకుండా, యథేచ్ఛగా తిరుగుతూ, బలతేవఱ్కు = బలరామునకు, ఓర్ కీழ్ కన్టు ఆయ్ = సాటి లేని తమ్ముడై, ఇట్టీఱిట్టు = సంతోషానికి వ్యక్తీకరణ రూపంగా పలు రీతుల్లోని కోలాహలాలను చేసి, విళైయాడి = క్రీడిస్తూ, ఇఙ్గే పోద = ఇక్కడికి రావడం, కణ్డీరే = చూచారా? ఇట్టమ్ ఆన = తనకు ఇష్టం అయిన, పశుక్కళై = పశువులను, ఇనితు = తృప్తిగా, మఱిత్తు = మచ్చిక చేసి, మేపి, నీర్ ఊట్టి = చన్నీటిని తాగించి, విట్టు క్కొణ్డు = (ఈవిధంగా వాటిని)మేపి, విళైయాడ = (ఆస్వామి) క్రీడించగా, విరున్దావనత్తే = బృందావనంలో, కణ్డోమ్ = దర్శించాము.

అనుజ్గ ఎన్నై పిరివుశెయ్తు ఆయర్ పాడి కవర్న్దుణ్ణుమ్,
కుణజ్గునాఱి క్కుట్టేన్ఱై క్కోవర్త్తనై క్కణ్డీరే?,
కణజ్గళోడు మిన్ మేకజ్గలన్దాఱ్పోల వనమాలై,
మినుజ్గ నిన్ఱ విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 2

అనుజ్గ = నేను బాధపడేటట్లుగా, ఎన్నై పిరివు శెయ్తు = నన్ను విశ్లేషించి పోయి, ఆయర్ పాడి =రేపల్లెను, కవర్న్దు = ఆక్రమించి, ఉణ్ణుమ్ = అనుభవించేవాడై, కుణుజ్గు నాఱి = వెన్న పాతబడిన వాసనను కలవాడై, కుట్టు ఏన్ఱై = లేతవయస్సులోని ఎద్దువలె (గిత్తవలె) ఉన్నవాడైన, కోవర్త్తనై = శ్రీకృష్ణుని, కణ్డీరే = చూచారా?, మిన్ మేకమ్ = మెఱుపు, మేఘం, కలన్దాఱ్పోల = ఒకదానితో ఇంకొకటి చేరినట్లు, వనమాలై మినుజ్గ నిన్ఱ =నల్లని తిరుమేనిలో మెఱుపువంటి వనమాల ప్రకాశించగా, కణజ్గళోడు= (స్నేహితుల) సమూహాలతో కలసి, విళైయాడ = ఆడుతూ ఉండగా, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

మాలాయ్ పిఱన్ద నమ్బియై మాలే శెయ్యుమ్ మణాళనై,
ఏలా ప్పాయ్కళురైప్పానై ఇఙ్గే పోత క్కణ్డీరే?,
మేలాల్ ప్పరన్ద వెయిల్ కాప్పాన్ వినతై శిఱువన్ శిఱకెన్నుమ్,
మేలాప్పిన్ కీழ్ వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 3

మాల్ ఆయ్ పిఱన్ద నమ్బియై = (స్త్రీల విషయంలో ఉండే) వ్యామోహమే మూర్తీభవించి జన్మించిందా ! అనే టట్లుండే స్వామియై, మాలే శెయ్యుమ్ మణాళనై = వ్యామోహాన్నే కల్గి ఉండే వరుడై, ఏలా పొయ్కళ్ ఉరైప్పాన్ = పొసగని అసత్యాలను పలికే శ్రీకృష్ణుని, ఇఙ్గే పోత కణ్డీరే = ఇక్కడకు రావడం చూచారా ?, మేలాల్ = పైన, పరన్ద = వ్యాపించిన, వెయిల్ = ఎండను, కాప్పాన్ = (తిరుమేనిపై పడకుండా), అడ్డుకోవడం కోసం, వినతై శిఱువన్ శిఱకు ఎన్నుమ్ మేలా ప్పిన్ కీழ్ వరువానై = వినతాసుతుడైన గరుడుని టెక్కలు అనే వితానం కింద వేంచేసి వచ్చే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్= బృందావనంలో దర్శించాము.

కార్త్తణ్ కమలక్కణ్ణెన్నుమ్ నెడుజ్గయిఱు పడుత్తి, ఎన్నై
ఈర్త్తుక్కొణ్డు విళైయాడు మీశన్ఱన్నై క్కణ్డీరే?,
పోర్త్త ముకత్తిన్ కుప్పాయ పుకర్మాల్ యానైక్కన్ఱేపోల్,
వేర్త్తు నిన్ఱు విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 4

కార్ = కాలమేఘంలో, తణ్ = చల్లని, కమలమ్ = తామరపూవు పూచినట్లుండే, కణ్ ఎన్నుమ్ = తిరునేత్రాలనే, నెడు కయిఱు = పొడవైన దారంలో, ఎన్నై పడుత్తు = నన్ను బంధించి, ఈర్త్తు క్కొణ్డు = తాను పోయేచోట అంతా నా మనస్సును ఆకర్షించుకొని పోయి, విళైయాడుమ్ ఈశన్ తన్నై క్కణ్డీరే = క్రీడించే స్వామిని దర్శించారా?, పోర్త్త ముత్తిన్ కుప్పాయమ్ = అంతటా ముత్యాలు పొదిగిన చొక్కావలె చిఱు చెమట బిందువులను కల్గినది, పుకర్ = తేజస్సును కల్గినదై, మాల్ =గొప్పదైన, యానై కన్టుపోల్ = గున్న ఏనుగువలె, వేర్త్తు నిన్ఱు = చెమటను కల్గి ఆడుతూ ఉండగా, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో చూచాము.

* మాతవ నెన్మణియినై వలైయిల్ పిழైత్త పన్రిపోల్,
ఏతు మొన్ఱుమ్ కొళత్తారా ఈశన్ఱన్నై క్కణ్డీరే?,
పీతకవాడై యుడైతాழ్ప్ పెరుజ్గార్ మేకక్కన్ఱేపోల్,
వీతియార వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 5

మాతవన్ = శ్రియఃపతియై, ఎన్ మణియినై = నాకు నీలరత్నంవలె పరమభోగ్యుడై, వలైయిల్ పిழైత్త పట్టిపోల్ = వలలోనుండి తప్పించుకొని బతికిబయటపడ్డ ఒక పందివలె, (గర్వించి), ఏతుమ్ ఒన్ఱుమ్ = తనదగ్గర ఉండే దేనినీ, కొళ తారా = ఇతరులు పరిగ్రహించేటట్లు ఇవ్వనివాడైన, (ఎవరిచేతికి అందనివాడైన), ఈశన్ తన్నై= స్వామిని, కణ్డీర్ = దర్శించారా !, పీతక ఆడై = పీతాంబరం అనే, ఉడై = పరి పట్టం (వస్త్రం), తాழ = వేలాడుతూ ఉండగా, పెరు కార్ మేకమ్ కన్ఱు పోల్ = బలిసి, నల్లగా ఉండే ఒక పిల్లమేఘంవలె, వీతి ఆర వరువానై = తిరువీథిలో నిండుగా వేంచేసే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

తరుమ మటియా క్కుఱుమ్బనై త్తన్ కైచ్చార్ఙ్గమతువేపోల్,
పురువవట్ట మழకియ పొరుత్తమిలియై క్కణ్డీరే?,
ఉరువు కరితాయ్ ముకమ్ శెయ్తాయ్ ఉతయ, ప్పరుప్పతత్తిన్మేల్
విరియుమ్ కతిరే పోల్వానై విరున్దావనత్తే కణ్డోమే 6

తరుమమ్ అటియా = దయ అనే దానిని ఏమాత్రం తెలియనివాడు, కుఱుమ్బనై= చిలిపి (అల్లరి) పనులను చేసేవాడు, తన్ కై శార్ఙ్గమ్ అతువే పోల్ = తన శ్రీహస్తంలో ఉండే శార్ఙ్గమనే ధనువువంటి, పురువ వట్టమ్ = కనుబొమల వలయాలతో, అழకియ= అందమైనవాడు, పొరుత్తమ్ ఇలియై = (ఆ సౌందర్యాన్ని భక్తులకు అనుభవించేటట్లుగా అనుగ్రహించి), పొందికగా వేంచేసి ఉండని స్వామి అయినవానిని, కణ్డీరే = చూచారా?, ఉరువు కరితు ఆయ్ = తిరుమేనిలో నల్లని రంగును కల్గి, (ఉండడంవల్ల), ఉతయ పరుప్పతత్తిన్ మేల్ విరియుమ్ కతిర్పోల్ వానై = ఉదయపర్వతంపై ఉదయిస్తున్న సూర్యునివలె ప్రకాశించే ఆ స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో సేవించాము.

పొరుత్త ముడైయ నమ్బియై ప్పుఅమ్బొలుళ్ళుమ్ కరియానై,
క్కురుత్తై పిழైత్తు నిన్ఱ అక్కురుమాముకిలై క్కణ్డీరే?,
అరుత్తి త్తారాకణఙ్గళా లార పెరుకు వానమ్బోల్,
విరుత్తమ్ పెరితాయ్ వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 7

పొరుత్తమ్ ఉడైయ నమ్బియై = పొందికను కల్గిన స్వామియై, పుఅమ్ పోల్ ఉళ్ళుమ్ కరియానై = బయటవలె (తిరుమేనిలో వలె) లోపలకూడా (మనస్సులోకూడా) నల్లనివాడు, కరుత్తై పిழైత్తు నిన్ఱ = నేను తలచే తలపుకు మించినవాడై,

అక్కురుమాముకిలై = నల్లని గొప్ప మేఘంవంటివాడైన ఆ శ్రీకృష్ణుని, కణ్డీరే = చూచారా?, అరుత్తి = (కామ్యఫలాలను ఆశించినవారిచేత) ప్రార్థింపబడే, తారా కణఙ్గళాల్ = నక్షత్రసమూహాలచేత, ఆర పెరుక = చాలా నిండుగా ఉండే, వానమ్ పోల్ = ఆకాశంవలె, విరుత్తమ్ పెరితు ఆయ్ = గొప్ప బృందంగా, వరువానై = వేంచేసే స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

వెళియ శఙ్గొన్ఱుడైయానై ప్పీతకవాడై యుడైయానై,
అళిననఙ్గుడైయ తిరుమాలై ఆழియానై క్కణ్డీరే?,
కళివణ్డెఙ్గుమ్ కలన్దాఙ్పోల్ కమழ్ పూఙ్కుழల్కళ్ తడన్దోళ్ మేల్,
మిళిర నిన్ఱ విళైయాడ విరున్దావనత్తే కణ్డోమే. 8

వెళియ శఙ్గు ఒన్ఱు ఉడైయానై = తెల్లని ఒక శంఖాన్ని (పాంచజన్యాన్ని) కలవాడు, పీతక ఆడై ఉడైయానై = పీతాంబరాన్ని వస్త్రంగా కలవాడు, నన్గు అழి ఉడైయ = చక్కగా కృపను కలవాడై, అழియానై= శ్రీసుదర్శనాన్ని కలవాడై, తిరుమాలై = శ్రియఃపతి అయిన శ్రీకృష్ణుని, కణ్డీరే =దర్శించారా?, కళి వణ్డు = మధుపానంవల్ల మత్తెక్కిన తుమ్మెదలు, ఎఙ్గుమ్ = అన్ని దిక్కులలోను, కలన్దాఙ్పోల్ = విస్తరించినట్లుగా, కమழ్ పూ కుழల్కళ్ = పరిమళించే అందమైన కేశపాశం, తడమ్ తోళ్ మేల్ = పెద్ద విశాలమైన బాహువులపై, మిళిర నిన్ఱ విళైయాడ = వేలాడుతూ వెలుగుతూ క్రీడిస్తుండగా, విరున్దావనత్తే కణ్డోమ్= బృందావనంలో దర్శించాము.

*** నాట్టై ప్పడై యెన్ఱు అయన్ ముతలా త్తన్ద నళిర్మామలరున్ది,**
వీట్టై ప్పణ్ణి విళైయాడుమ్ విమలన్తన్నై క్కణ్డీరే?,
కాట్టై నాడి త్తేనుకనుమ్ కళిఱుమ్ పుళ్ళు ముడన్ మడియ,
వేట్టై యాడి వరువానై విరున్దావనత్తే కణ్డోమే. 9

నాట్టై పడై = "నీవు లోకాలను సృష్టించు" అని, అయన్ ముతలార్ = బ్రహ్మ మొదలైన ప్రజాపతులను, తన్ద = సృష్టించిన, నళిర్ మా మలర్ ఉన్ది వీట్టై పణ్ణి= చల్లని పెద్ద తామరపూవులను కల తిరునాభి అనే ఇంటిని సృష్టించి, విళైయాడుమ్= ఈ విధంగా విలాసాన్ని అనుభవించే, విమలన్తన్నై క్కణ్డీరే = పరమపావనుడైన స్వామిని దర్శించారా?, తేనుకనుమ్ =ధేనుకాసురుడు, కళిఱుమ్ = కువలయాపీడం అనే ఏనుగు, పుళ్ళుమ్ = బకాసురుడు, ఉడన్ మడియ = వెంటనే మరణించేటట్లుగా, వేట్టై ఆడి వరువానై = అరణ్యంలోకి పోయి వేటాడి వచ్చే ఆ స్వామిని, విరున్దావనత్తే కణ్డోమ్ = బృందావనంలో దర్శించాము.

* పరున్దాళ్‌కళి నీఱ్ఱుక్కరుళ్ శెయ్‌త పరమన్‌తన్నై, ప్పారిన్‌మేల్
విరున్దావనత్తే కణ్ణమై విట్టుశిత్తన్ కోదై శొల్,
మరున్దా మెన్ను తమ్మనత్తే వైత్తుక్కొణ్డు వాழ్‌వార్‌కళ్,
పెరున్దాళుడైయ పిరానడిక్కీழ్ ప్పిరియా తెన్ను మిరుప్పారే. 10

అడివరపు - పట్టి, అనుజ్ఞ, మాల్, కార్‌త్తణ్, మాతవన్, తరుమమ్,
పొరుత్తమ్, వెళియ, నాట్టై, ప్పరున్దాళ్, ఇరుళ్

నాచ్చియార్ తిరుమొழி ము నీఱ్ఱు నీఱ్ఱు

ఆణ్డాళ్ తిరువడికళే శరణమ్

పరు తాళ్ కళి నీఱ్ఱుక్కు = బలిసిన కాళ్ళను కల గజేంద్రునకు, అరుళ్ శెయ్‌త= అనుగ్రహించిన, పరమన్ తన్నై = శ్రియఃపతిని, పారిన్ మేల్ = ఈభూమిలో, విరున్దావనత్తే కణ్ణమై = శ్రీబృందావనంలో దర్శించిన వృత్తాంతాన్నిగూర్చి, విట్టు శిత్తన్ కోదై శొల్ = పెరియా వాழ్‌వార్ల పుత్రిక అయిన ఆణ్డాళ్ అనుగ్రహించిన ఈ పాశురాలను, మరున్ద ఆమ్ ఎన్ను = జన్మ అనే వ్యాధికి మందు కాగలదని, తమ్ మనత్తే = తమ మనస్సులో, వైత్తుక్కొణ్డు = అనుసంధిస్తూ, వాழ్‌వార్‌కళ్ = జీవించేవారు, పెరు తాళ్ ఉడైయ పిరాన్ అడి కీழ్ =గొప్పతనాన్ని పొందికగా కల శ్రీచరణాలను కల్గిన స్వామియొక్క శ్రీపాదాల కింద, ఎన్నుమ్ = నిత్యం, పిరియాతు ఇరుప్పార్ = విశ్లేషించ కుండా ఉండి, నిత్యానుభవాన్ని పొందుతారు.

నాచ్చియార్‌తిరుమొழி - ఆంధ్రటీక సంపూర్ణం

जयतु जयतु गोदा विष्णुचित्तात्मजेयं
जयतु जयतु देवी रंगनाथस्य पत्नी ।
जयतु जयतु तस्याः भव्यदिव्यार्थसूक्तिः
जयतु जयतु नित्यं भक्तगोष्ठी तदीया ॥

నాచ్చియార్‌తిరుమొழి పాశురాల అకారాది సూచిక

	తి	పా		తి	పా
అజ్జైత్తలైత్తిడై	12	4	కరుప్పు విల్	1	10
అల్లల్ విళైత్త	13	10	కరుప్పూరమ్	7	10
అழிలుమ్	13	5	కరువిళై	9	3
అన్ఱవన్	4	6	కన్ఱినమ్	12	8
అనుజ్ఞ	14	2	కన్నియరోడు	3	10
అన్నిన్నాతన	4	7	కాట్టిల్	4	2
అన్దలకమ్	5	10	కాయుడై	1	7
ఆయనుక్కాక	6	11	కార్‌కాలత్తు	8	8
ఆయ్‌చ్చిమార్‌కళుమ్	4	4	కార్‌క్కోడల్	10	1
ఆరే యులకత్తు	13	4	కార్‌త్తణ్ కమలమ్	14	4
ఆర్‌క్కు మెన్నోయ్	12	5	కార్‌త్తణ్ముకిలుమ్	12	6
ఆవలన్బుడైయార్	4	8	కాలై క్కతువిడుకిన్ఱ	3	5
ఇతు వెన్	3	2	కాలై యెழున్దిరున్దు	9	8
ఇన్దిరనుళ్ళిట్ట	6	3	కుజ్జుమ మప్పి	6	10
ఇమ్మైక్కుమ్	6	8	కుణ్డునీరుమై	2	3
ఇన్ఱు మున్ఱమ్	2	2	కూట్టిలిరున్దు	12	9
ఇన్ఱు వన్దు	9	7	కైప్పారుళ్‌కళ్	11	6
ఉణ్ణాతు	11	7	కొణ్డ కోల	4	9
ఉణ్బతు	7	8	కొమ్మై ములైకళ్	13	9
ఉరువుడైయార్	1	6	కోజ్గలరుమ్	9	9
ఉళ్ళే యురుకి	13	8	కోమైమణాట్టి	10	3
ఉన్నోడుడనే	7	5	కోழి యழైప్పతన్	3	1
ఊడల్ కూడల్	4	11	తడత్తవిழ్	3	6
ఎత్తిశైయుమ్	5	6	తడవరై	7	3
ఎల్లే యీతెన్న	3	3	తనైయుమ్	12	3
ఎழిలుడైయ	11	2	తరుమ మటియా	14	6
ఎన్బురుకి	5	4	తాముక్కుమ్	11	1
ఒళివణ్ణమ్	8	3	తుజ్గమలర్	9	5
కజ్జున్ వలై	3	9	తెళ్ళియార్	4	1
కజ్జై క్కాయ్న్ద	13	3	తైయిరు	1	1
కడలిల్	7	2	తొழుతు ముప్పోతుమ్	1	9
కడలే కడలే	10	6	నడమాడి	10	7
కణమామయిల్	13	1	నడైయొన్నిల్లా	13	6
కణ్ణలమ్	11	9	నల్ల వెన్‌తోழి	10	10
కతిరొళి తీపమ్	6	5	నాకత్తినణై	8	10

	తి	హ
నాట్టై ప్పడై	14	9
నాణియిని	12	2
నామమాయిరుమ్	2	1
నాల్త్తిశై త్తిర్త్తమ్	6	4
నాళై వతువై	6	2
నాఱు నఱుమ్బుశ్లిల్	9	6
నీరిలే నిన్ట్ట	3	7
పట్టి మేయ్న్ద	14	1
పతినాఱామాయిరవర్	7	9
పరక్కవిశ్త్తు	1	4
పరున్దాళ్ కళిన్ఱుక్కు	14	10
పశ్తకు నాన్మఱై	4	10
పాఞ్ఞశన్నియత్తై	7	10
పాడుమ్ కుయిల్ కాళ్	10	5
పాలాలిలైయిల్	13	2
పాశి తూర్త్తు	11	9
పూమకన్	4	3
పెయ్యు మాముకిల్	2	4
పేతమ్ నన్గఱివార్కళోడు	2	7
పైఙ్గిళి వణ్ణన్	5	9
పైమ్బుశ్లిల్ వాశ్గ్	9	4
పొఙ్గియ	5	7
పొఙ్గోతమ్	11	3
పొరుత్తముడైయ	14	7
పొల్లా క్కుఱళురు	11	5
పోయ్ తీర్తమ్	7	6
పోర్ క్కళిఱు	9	2
మచ్చణిమాడమ్	11	4
మతయానై	8	9
మత్త నన్నఱుమలర్	1	3
మత్తళఙ్గొట్ట	6	6
మళ్లైయే	10	9
మన్ఱిరున్దీర్కట్కు	12	1
మన్ను పెరుమ్బుకశ్గ్	5	1
మన్ను మతురై	12	10
మాడమాళికై	4	5
మాతలి తేర్	5	3
మాతవన్	14	5
మామిమార్	3	8
మాముత్త నితి	8	2
మాలాయ్ ప్పిఱన్ద	14	3
మాశుడై	1	9
మిన్నాకత్తెళుకిన్ట	8	4
ముల్లప్పిరాట్టి	10	4
మున్ఱత్తూడు	2	9
మున్ఱిలాత	2	6
మెన్నడై యన్నమ్	5	5
మేల్తోట్టి ప్పూక్కాళ్	10	2
వట్టవాయ్	2	9
వణ్ణమ్ తిరివుమ్	12	7
వరిశిలై	6	9
వాయ్ నల్లార్	6	7
వారణమాయిరమ్	6	1
వానిడై వాళుమ్	1	5
వాన్గొణ్డు	9	5
విణ్ణిల మేలాప్పు	8	1
విణ్ణఱు నీణ్డిడి	5	11
వెళియ శఙ్గు	14	9
వెళ్ళై నుణ్మణల్	1	2
వెళ్ళై నుణ్మణల్	2	5
వెళ్ళై విళిశఙ్గు	5	2
వెన్ఱిక్కురుళక్కొడి	13	7
శఙ్గమా కడల్	8	7
శన్దిరమణ్డలమ్	7	4
శన్దొడు	9	10
శలఞ్గొణ్డు	8	6
శార్ఙ్గమ్ వళైయ	5	8
శిన్దురచ్చెమ్బొడి	9	1
శీతై వాయ్	2	10
శువరిల్ పురాణ	1	4
శెఙ్గమలమ్	7	7
శెమ్మై యుడైయ	11	10